SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

స్థానిక సంస్థలపై
మార్చి 2022 తో ముగిసిన కాలానికి
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2024 లో 4 వ నివేదిక

(స్థానిక ప్రభుత్వం)

స్థానిక సంస్థలపై
మార్చి 2022 తో ముగిసిన కాలానికి
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
2024లో 4వ నివేదిక
(స్థానిక ప్రభుత్వం)

విషయసూచిక

	సంబంధించిన	
	పేరా	పేజీ
ముందుమాట		iii
అవలోకనం		v
అధ్యాయం I – సాధారణ అంశాలు		
విభాగం– ఎ పంచాయితీరాజ్ సంస్థలు		
పంచాయతీరాజ్ సంస్థల పనితీరుపై అవలోకనం	1.1	1
జవాబుదారీ వ్యవస్థ ఏర్పాటు మరియు ఆర్థిక అంశాల నివేదన	1.2	8
విభాగం – బి పట్టణ స్థానిక సంస్థలు		
పట్టణ స్థానిక సంస్థల పనితీరు అవలోకనం	1.3	13
జవాబుదారీ వ్యవస్థ ఏర్పాటు మరియు ఆర్థిక అంశాల నివేదన	1.4	19
అధ్యాయం II – ఘన వ్యర్థాల నిర్వహణపై పనితీరు తనిఖీ		
పరిచయం	2.1	23
ఆడిట్ కార్యాచరణ	2.2	27
వ్యూహం మరియు ప్రణాళిక	2.3	30
వ్యర్థాల విభజన, సేకరణ, రవాణా మరియు నిర్వహణ ప్రక్రియ	2.4	36
పర్యవేక్షణ మరియు మూల్యాంకనం	2.5	60
అధ్యాయం III – నియమ పాలన తనిఖీ పరిశీలనలు		
భవన నిర్మాణ అనుమతి రుసుము తక్కువగా విధించడం/వసూలు చేయడం	3.1	67
'శూన్య' రేటు వర్తించే సేవలకు వస్తువులు మరియు సేవల పన్ను చెల్లింపుల వలన అయిన నివారించదగిన వ్యయం	3.2	69

అనుబంధాలు

అనుబంధం సంఖ్య	విషయం	సంబంధించిన పేరా	సంబంధించిన పేజీ
2.1	ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల జాబితా	2.2.2	73
2.2	ఘన వ్యర్థాల నిర్వహణలో వివిధ సంస్థల పాత్రలు మరియు బాధ్యతలు	2.3.1	73
2.3	మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో గృహాలకు పంపిణీ చేయబడిన డబ్బాల సరఫరా వివరాలు	2.4.2.2	74
2.4	మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో 2021-22 మధ్యకాలంలో శ్రామికులకు అందించబడిన పీపీఈ వివరాలు	2.4.6	75
2.5	మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఉపయోగించే వివిధ కమ్యూనికేషన్ పద్ధతుల స్థితి	2.5.5	76
2.6	పట్టణ స్థానిక సంస్థలలో మచ్చుకు తనిఖీ చేయబడిన ఐఈసీ కార్యకలాపాలలో కవర్ చేయబడిన భాగాలు	2.5.5	76
2.7	మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వసూలైన వినియోగదారు రుసుము వివరాలు	2.5.6.1	77
3.1	'శూన్య రేటు' కల సేవలకు పౌరుగు సేవల సంస్థకు చెల్లించిన జీఎస్టీ మొత్తం	3.2	78
	పదకోశం		79

ముందుమాట

2022 మార్చితో ముగిసిన కాలానికి స్థానిక ప్రభుత్వ సంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక సీ & ఏజీ (విధులు, అధికారాలు మరియు సేవా నిబంధనలు) చట్టం, 1971లోని నిబంధనల ప్రకారం రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడం కోసం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించడానికి రూపొందించబడింది.

సంబంధిత శాఖలతో సహా రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థల ముఖ్యమైన ఆడిట్ ఫలితాలను ఈ నివేదిక కలిగి ఉంది.

2021–22 మధ్య కాలంలో మచ్చుకు నిర్వహించిన తనిఖీలో గమనించిన అంశాలు, అదే విధంగా మునుపటి సంవత్సరాల్లో ఆడిట్ దృష్టికి వచ్చి, గత నివేదికలలో పొందుపరచని అంశాలు కూడా అవసరమైన చోట చేర్చబడ్డాయి.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన తనిఖీ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ నిర్వహించబడింది.

ఈ తెలుగు నివేదిక, మూల ఆంగ్ల నివేదికకు యదార్థ అనువాదం మాత్రమే. దీనిలో ఏవైనా సందేహాలు ఉంటే మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

అవలోకనం

అవలోకనం

పంచాయతీరాజ్ సంస్థలు (పీఆర్ఐలు) మరియు పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు) వరుసగా పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి (పీఆర్&ఆర్‌డీ) మరియు పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (ఎమ్ఏ&యూడీ) శాఖల పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వ స్థానిక సంస్థలపై ఆడిట్ నివేదికలు 2008 మార్చి నుండి రాష్ట్ర శాసనసభకు అందించడం జరిగింది. 2005-06 నుండి 2016-17 వరకు (2010-11 మరియు 2011-12 సంవత్సరాలను మినహాయించి) మొత్తం పది ఆడిట్ నివేదికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు సమర్పించడమైంది. ఐతే, రాష్ట్ర శాసనసభలో స్థానిక ప్రభుత్వ సంస్థలకు ప్రత్యేక స్థాయీ సంఘం లేకపోవడం వల్ల ఈ నివేదికలపై చర్చ జరగలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్థానిక సంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీ&ఏజీ) వెలువరించిన ఈ నివేదిక మూడు అధ్యాయాలను కలిగి ఉంది. అధ్యాయం-I పంచాయతీరాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థల పనితీరు మరియు జవాబుదారీ వ్యవస్థ ఏర్పాటుపై అవలోకనాన్ని ఇస్తుంది. అధ్యాయం-II 'ఘన వ్యర్థాల నిర్వహణ'పై చేపట్టిన పనితీరు తనిఖీలో గమనించిన ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలను కలిగి ఉంది. నియమపాలన తనిఖీకి సంబంధించి అధ్యాయం-III లో పట్టణ స్థానిక సంస్థలపై రెండు ఆడిట్ పేరాలను పొందుపరచడమైంది.

ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలు క్రింద క్లుప్తంగా వివరించడమైనది.

అధ్యాయం I – సాధారణ అంశాలు

₹ 232.99 కోట్లతో ముడిపడి ఉన్న ఆర్థిక పరమైన దుర్వినియోగం, అతిక్రమణలు, విధానపరమైన ఉల్లంఘనలు మరియు ఫిర్యాదులకు సంబంధించి సామాజిక తనిఖీ పరిశీలనలపై జిల్లా నిఘా విభాగం తదుపరి చర్యలను చేపట్టలేదు. ఇందులో ₹ 89.35 కోట్లు (38.35 శాతం) ఆర్థిక దుర్వినియోగానికి సంబంధించిన అతిక్రమణలను, ఆయా పనులకు నేతృత్వం వహించే అధికారులు అంగీకరించారు. ఐతే, 2023 ఆగష్టు నాటికి, అంగీకరించిన మొత్తానికిగానూ, ఎలాంటి మొత్తం తిరిగి వసూలు కాలేదు.

(పేరా 1.2.2)

2022 మార్చి ముగిసే నాటికి రాష్ట్ర ఆడిట్ సంచాలకులు గమనించిన ₹ 29.86 కోట్ల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు (2,206) అపరిష్కృతంగా ఉన్నాయి.

(పేరా 1.2.7 మరియు 1.4.6)

అధ్యాయం II – ఘన వ్యర్థాల నిర్వహణపై పనితీరు తనిఖీ

పర్యావరణాన్ని పరిరక్షించడం వ్యర్థాల నిర్వహణ యొక్క అత్యంత ముఖ్యమైన అంశం. ఘన వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వలన భూమి మరియు నీటి కాలుష్యంతో పాటు సూక్ష్మ క్రిముల ఉత్పత్తి, నీటి ద్వారా సంక్రమించే కలరా, విరేచనాలు, కామెర్లు, టైఫాయిడ్ మరియు డయేరియా వంటి వ్యాధులు కూడా వ్యాప్తి చెందుతాయి. అందువల్ల, ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎమ్) అనేది పర్యావరణానికి సంబంధించి కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన ప్రధాన అంశాలలో ఒకటి.

పట్టణ ప్రాంతాలలో వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని 2017-22 మధ్య కాలంలో ఘన వ్యర్థాల నిర్వహణపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఈ పనితీరు తనిఖీని చేపట్టారు. ఈ తనిఖీ ఉద్దేశ్యం (i) పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణకు 'వ్యూహం మరియు ప్రణాళిక' ఉత్పత్తి చేయబడిన వ్యర్థాలకు అనుగుణంగా ఉన్నదా; ప్రస్తుత చట్టపరమైన నిర్దేశనలకు అనుగుణంగా ఉన్నదా; (ii) వ్యర్థాలను వేరు చేయడం, నిల్వ

చేయడం, రవాణా చేయడం, నిర్మూలించడం మరియు అనధికారిక వ్యర్థాల కార్మికుల సామాజిక చేర్పు వంటి ఘన వ్యర్థాల నిర్వహణతో అనుసంధించబడిన పురపాలక పనులు కట్టుదిట్టంగా, సమర్థవంతంగా మరియు పొదుపైన రీతిలో జరిగాయా; (iii) పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ పథకాల ప్రణాళిక, నిర్మాణం, ప్రారంభించడం, పనిచేయించడం మరియు నిర్వహణ ప్రభావశీలంగా, ఉపయుక్తంగా మరియు ఆర్థికంగా భరించ తగినవిగా ఉన్నాయా; (iv) ప్రజలకు అవగాహనను కల్పించడం, ప్రవర్తనలో మార్పును తెచ్చేందుకు పౌరులు పాల్గొనేలా చేయడం, పౌరుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పర్యావరణ పరమైన ప్రభావాల అంచనా, 'అంతర్గత నియంత్రణ మరియు పర్యవేక్షణ యంత్రాంగం' అమలు అంశాలను కలుపుకొని ఘన వ్యర్థాల నిర్వహణపై పర్యవేక్షణ మరియు మూల్యాంకనం చాలినంత, సమర్థవంతంగా ఉన్నదా;

పనితీరు తనిఖీ ప్రధాన పరిశీలనలు క్రింద ఇవ్వబడ్డాయి

మచ్చుకు తనిఖీ చేసిన 17 పట్టణ స్థానిక సంస్థలు, తలసరి వ్యర్థాల ఉత్పత్తిని సాధారణ ధోరణిలో అంచనా వేశాయి. ఈ అంచనాలు పురపాలక ఘన వ్యర్థాల కరదీపికకు అనుగుణంగా లేవు. వ్యర్థ నిర్వహణ ప్రణాళికను పట్టణ ప్రాంతాల్లో ఉత్పత్తయ్యే వ్యర్థాల పరిమాణం మరియు మిశ్రితములు నిర్ణయిస్తాయి. కనుక, తలసరి అంచనాల ఆధారంగా వేసిన వ్యర్థాల ఉత్పత్తి అంచనా ఆధారపడదగినది కాకపోవడం వలన, వాస్తవికంగా ఉత్పన్నమయ్యే వ్యర్థాల పరిమాణాన్ని మరియు వ్యర్థాల మిశ్రితము అంచనా వేయడానికి, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికలను పట్టణ స్థానిక సంస్థలలో ప్రణాళిక చేయడానికి మరియు రూపొందించడానికి శాఖకు ప్రభుత్వం దిశానిర్దేశం చేయాలని సిఫార్సు చేయడమైనది.

స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బిఎమ్) కింద ఏర్పడిన (2015 మే) రాష్ట్ర స్థాయి ఉన్నతాధికార సంఘం, పట్టణ స్థానిక సంస్థల భాగస్వామ్యం లేకుండా ఘన వ్యర్థాల నిర్వహణ పథకాల అమలుకు ₹ 1,907 కోట్ల అంచనా వ్యయంతో 2016లో 110 పట్టణ స్థానిక సంస్థల కోసం రూపొందించిన వివరణాత్మక పథక నివేదికలను (డీపీఆర్‌లు) నిర్దేశిత విధానాన్ని పాటించకుండా ఆమోదించింది. రూపొందించిన డీపీఆర్‌లను పట్టణ స్థానిక సంస్థలకు పంపలేదు. వ్యర్థాల నిర్వహణ సమగ్ర ప్రణాళిక కోసం అన్ని పట్టణ స్థానిక సంస్థలు డీపీఆర్‌లను సిద్ధం చేసేలా/వాటిని అందించేలా ప్రభుత్వం నిర్ధారించుకోవాలని సిఫార్సు చేయడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం 2018 ఆగష్టులో రాష్ట్ర ఘన వ్యర్థాల నిర్వహణ విధానాన్ని రూపొందించింది. ఈ విధానం ప్రకారం, ప్రాంతీయ కేంద్రం నుండి 50 కి.మీ (లేదా అంతకంటే ఎక్కువ) దూరంలో ఉన్న పట్టణ స్థానిక సంస్థలకు వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన ప్రాంతీయ ఉమ్మడి పారిశుద్ధ్య భూస్థాపన ప్రాంత (ల్యాండ్ ఫిల్) ఏర్పాటు కోసం పురపాలక పరిపాలన కమిషనర్ మరియు సంచాలకులు (సిడీఎమ్ఏ)/స్వచ్ఛాంధ్ర సంస్థ ఆయా స్థానిక సంస్థల అవసరాల ప్రాతిపదికన అంచనా అధ్యయనాన్ని పూర్తి చేసి, అటువంటి పారిశుద్ధ్య భూస్థాపన ప్రాంతాలను నైపుణ్యంతో నిర్వహించేలా చూడాలి. విధాన ప్రకటన తేదీ నుండి నాలుగేళ్ల గడువు ముగిసినా స్వచ్ఛాంధ్ర సంస్థ రాష్ట్రంలో అవసరాల ప్రతిపదికన, అంచనా అధ్యయనాన్ని నిర్వహించలేదు. ప్రామాణికమైన అధికారాలు మరియు పర్యావరణ అనుమతులతో అన్ని పారిశుద్ధ్య భూస్థాపన ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించాలని సిఫార్సు చేయడమైనది.

వేరు చేయబడిన వివిధ వ్యర్థాల శుద్ధి మరియు ప్రక్రియ, కార్యాచరణ వ్యయాలను తగ్గించి, ప్రక్రియ సామర్థ్యాన్ని పెంచుతుంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలలో, 82 పట్టణ స్థానిక సంస్థలు తడి వ్యర్థాల ప్రక్రియ కేంద్రాలు కలిగి లేవు. తగిన శుద్ధి/ప్రక్రియ సౌకర్యాలు లేకపోవడంతో, మూలం నుండి సేకరించి వేరు చేయబడిన వ్యర్థాలను, వాటిని పోగుచేసే స్థలాలలో కలగలిపి వేస్తున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయడం/ప్రక్రియ చేయడం కోసం మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని నిరుపయోగంగా ఉన్న కేంద్రాలను పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయడమైనది.

పురపాలక ఘనవ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016 వ్యర్థాలను మనుషుల ద్వారా నిర్వహించడాన్ని నిషేధించింది, అనివార్య సందర్భాలలో, కార్మికుల భద్రత కోసం సరైన జాగ్రత్తలతో వ్యర్థాల నిర్వహణ పనులు చేయించాలి. ఘన

వ్యర్థాలను నిర్వహించడంలో పాల్గొన్న కార్మికులందరికీ వ్యక్తిగత రక్షణ పరికరాలు అందించబడలేదని గమనించడమైంది. ఇది వారి ఆరోగ్యం మరియు భద్రతకు చాలా హానికరం.

పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాల నుండి పునర్వినియోగపరచదగిన పదార్థాలను వేరు చేయడానికి, వ్యర్థాలను అనధికారికంగా లేదా సాధికారికంగా వ్యర్థాలు ఏరుకునే వారికి మరియు పోగుచేసే వారికి వీలు కల్పించేందుకు తగినంత స్థలంతో పదార్థ పునరుద్ధరణ సౌకర్యాలు (ఎమ్ఆర్ఎఫ్‌లు) లేదా అనుషంగిక నిల్వ సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. ఐతే, రాష్ట్రంలో, 123 పట్టణ స్థానిక సంస్థలలో, 79 పట్టణ స్థానిక సంస్థలు రోజుకు 800 టన్నుల శుద్ధి సామర్థ్యంతో పునరుద్ధరణ సౌకర్యాలను ఏర్పాటు చేశాయి.

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2016 ప్రకారం, స్థానిక అధికారులు వ్యర్థాల ఉత్పత్తిదారుల నుండి సేకరణ మరియు రవాణా ఖర్చులను భరించడానికి వినియోగ రుసుము విధించి, వసూలు చేయాలి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వినియోగ రుసుములు విధించబడలేదు మరియు ఏకరీతిన వసూలు చేయలేదు. నిబంధనల ప్రకారం వినియోగ రుసుములను పట్టణ స్థానిక సంస్థలు విధించి మరియు వసూలు చేయాలని సిఫార్సు చేయడమైనది.

తనిఖీలో కనుగొన్న అంశాలు, పరిశీలనలు, సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది. వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

అధ్యాయం–III నియమపాలన తనిఖీ పరిశీలనలు

భవన నిర్మాణ అనుమతి రుసుము తక్కువగా విధింపు మరియు సేకరణ

తొమ్మిది పట్టణ స్థానిక సంస్థల (యూఎల్‌బీలు) భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన 67 కేసులలో, స్థల ఆమోద రుసుము, బహిరంగ స్థల రుసుములు, భవన నిర్మాణ అనుమతి రుసుము మొదలైన వివిధ అంశాల కింద భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేసే క్రమంలో విధించాల్సిన రుసుములను తప్పుగా వర్తింపజేయడం లేదా విధించకపోవడం వల్ల ₹ 8.26 కోట్ల మేర రుసుము తక్కువగా వసూలు చేయడమైంది.

(పేరా 3.1)

శూన్య రేటు సేవలకు సంబంధించిన వస్తువులు మరియు సేవల పన్ను చెల్లింపుపై నివారించదగిన వ్యయం

14 పట్టణ స్థానిక సంస్థలు మరియు ఒక కార్పొరేషన్ (ఏపీ హరితహారం మరియు సుందరీకరణ సంస్థ) జీఎస్‌టీ సున్నా రేటు వర్తించే 'స్వచ్ఛమైన సేవలు' కిందకు వచ్చే సేవలకు గాను సిబ్బందిని సమకూర్చే సంస్థకు వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్‌టీ) చెల్లింపు ఫలితంగా ₹ 37.21 కోట్ల నివారించదగిన ఖర్చు అయింది.

(పేరా 3.2)

అధ్యాయం –I

సాధారణ అంశాలు

విభాగం -ఏ

పంచాయతీరాజ్ సంస్థలు

1.1 పంచాయతీరాజ్ సంస్థల పనితీరుపై అవలోకనం

1.1.1 పరిచయం

డెబ్బై మూడవ రాజ్యాంగ సవరణ చట్టం (73వ సీఏఏ), 1992, పంచాయతీరాజ్ సంస్థలకు (పీఆర్ఐలు) రాజ్యాంగ హోదాను కల్పిస్తూ ఇందుకు సంబంధించి: (i) ఎన్నికల కోసం మూడంచెల ఏకరీతి నిర్మాణం (ii) ఎన్నికల కోసం వ్యవస్థ (iii) షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మరియు మహిళలకు సీట్ల రిజర్వేషన్ (iv) పంచాయతీరాజ్ సంస్థలకు నిధుల పంపిణీ వ్యవస్థ మరియు (v) పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించవలసిన విధులకుగాను ఏర్పాటులను కల్పించింది. తదనుగుణంగా, స్థానిక స్వయం-ప్రభుత్వసంస్థలుగా పనిచేయడానికి వీలు కల్పించే అధికారాలు, విధులు మరియు బాధ్యతలను అప్పగించాల్సిన అవసరం ఉంది. పంచాయతీరాజ్ సంస్థలు భారత రాజ్యాంగంలోని పదకొండవ షెడ్యూల్ జాబితాలో చేర్చిన 29 అంశాలతో పాటు (ఎ) ప్రజల భాగస్వామ్యం పెంపొందించేలా మరియు (బి) ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కోసం గ్రామీణాభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి యత్నించాలి.

దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం గత చట్టాలన్నింటినీ రద్దు చేసి, గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలలో వరుసగా గ్రామ పంచాయతీ (జీపీ), మండల ప్రజాపరిషత్తు (ఎమ్‌పీపీ) మరియు జిల్లా ప్రజాపరిషత్తు (జెడ్‌పీపీ) అనే మూడు-అంచెల వ్యవస్థను ఏర్పాటు చేసేలా 1994లో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (ఏపీపీఆర్) చట్టాన్ని రూపొందించింది.

1.1.2 రాష్ట్ర వివరాలు

ఆంధ్రప్రదేశ్ 1.63 లక్షల చ.కి.మీ (మొత్తం భౌగోళిక ప్రాంతంలో 4.96 శాతం) విస్తీర్ణంతో దేశంలో ఏడవ అతిపెద్ద రాష్ట్రం. 2011 జనాభా లెక్కల ప్రకారం, రాష్ట్రంలోని మొత్తం 4.96 కోట్ల జనాభాలో 3.50 కోట్లు (70.53 శాతం) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా మరియు అభివృద్ధి స్థితి **పట్టిక-1.1** లో ఇవ్వబడింది.

పట్టిక -1.1: ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీరాజ్ సంస్థల వివరాలు

సూచిక	యూనిట్	రాష్ట్ర గణాంకాలు
ప్రాంతం	చ.కి.మీ.	1,62,970
మండలం/ తహసీల్	సంఖ్య	670
గ్రామాలు	సంఖ్య	17,363
మొత్తం జనాభా (గణన 2011)	కోట్లలో	4.96
గ్రామీణ జనాభా	కోట్లలో	3.50
లింగ నిష్పత్తి	1000 మంది పురుషులకు స్త్రీలు	997
సాంద్రత	ప్రతి చ.కి.మీకి వ్యక్తులు	304
గ్రామీణ అక్షరాస్యత రేటు	శాతం	62.43
గ్రామీణ పురుషుల అక్షరాస్యత రేటు	శాతం	70.55
గ్రామీణ స్త్రీల అక్షరాస్యత రేటు	శాతం	54.30
షెడ్యూల్డ్ కులాల జనాభా	శాతం	17.08
షెడ్యూల్డ్ తెగల జనాభా	శాతం	5.53
జిల్లా ప్రజాపరిషత్‌లు	సంఖ్య	13

సూచిక	యూనిట్	రాష్ట్ర గణాంకాలు
మండల ప్రజాపరిషత్‌లు	సంఖ్య	660
గ్రామ పంచాయితీలు	సంఖ్య	13,428

మూలం:: కమీషనర్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ (సిపిఆర్ & ఆర్‌డీ) అందించిన (2023 సెప్టెంబర్) సమాచారం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక మరియు గణాంకాల సంచాలక కార్యాలయం ద్వారా ప్రచురితమైన జిల్లాల సమాచారం.

1.1.3 పంచాయతీరాజ్ సంస్థల సంస్థాగత నిర్మాణం

పంచాయతీరాజ్ సంస్థల సంస్థాగత ఏర్పాట్లు **పటం–1.1** లో చూపబడ్డాయి.

పటం –1.1: పంచాయతీరాజ్ సంస్థల సంస్థాగత ఏర్పాట్లు



1.1.4 పంచాయతీరాజ్ సంస్థల పనితీరు

డెబ్బై మూడవ రాజ్యాంగ సవరణ చట్టం, 1992, పదకొండవ షెడ్యూల్, పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి వాటికి అప్పగించవలసిన 29 అంశాల జాబితాను కలిగి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2007–08లో, 10[1] విధులను పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించింది. ఆ తరువాత, ఎటువంటి విధులనూ అప్పగించలేదు. అప్పగించిన విధులకు సంబంధించిన నిధులను పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధిత శాఖల ద్వారా విడుదల చేయడమైంది. కమిషనర్, పీఆర్ & ఆర్‌డీ అందించిన (2023 సెప్టెంబర్) సమాచారం ప్రకారం, 2017–18 నుండి 2021–22 మధ్య కాలంలో పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించిన విధులకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిధులను విడుదల చేయలేదు.

---

1 (i) వ్యవసాయం మరియు వ్యవసాయ విస్తరణ (ii) పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మరియు కోళ్ళ పెంపకం (iii) మత్స్య సంపద (iv) ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం (v) ప్రాథమిక, మాధ్యమిక మరియు వయోజన విద్య మరియు అనధికారిక విద్య (vi) తాగునీరు (vii)) పేదరిక నిర్మూలన కార్యక్రమం (viii) స్త్రీలు మరియు శిశు అభివృద్ధి (ix) వికలాంగులు మరియు మానసిక వికలాంగుల సంక్షేమంతో సహా సాంఘిక సంక్షేమం మరియు (x) బలహీన వర్గాల సంక్షేమం మరియు ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం

1.1.5 వివిధ సంఘాల ఏర్పాటు

ఏపిపిఆర్ చట్టం, 1994 నిబంధనల ప్రకారం, జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు మరియు గ్రామ పంచాయతీ స్థాయిలలో వివిధ సంఘాలను ఏర్పాటు చేయాలి. జెడ్‌పి స్థాయిలో ఏడు[2] స్థాయీ సంఘాలను ఏర్పాటు చేసి వారికి కేటాయించిన అంశాలకు సంబంధించిన పనులు మరియు పథకాల అమలు పురోగతిని పర్యవేక్షించాలి. పనులు మరియు పథకాల అమలు పురోగతిని పర్యవేక్షించడానికి మండల ప్రజాపరిషత్తు మరియు గ్రామ పంచాయతీ వద్ద క్రియాత్మక సంఘాలను[3] ఏర్పాటు చేయాలి. 2021-22 సంవత్సరంలో, మచ్చుకు తనిఖీ చేసిన 22 గ్రామ పంచాయతీలలో మూడింటికి[4] సంబంధించి క్రియాత్మక సంఘాలను ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా, మచ్చుకు తనిఖీ చేసిన నాలుగు మండల ప్రజాపరిషత్తులలో ఒకదానిలో (అనగా, ఎచ్చెర్లలో) క్రియాత్మక సంఘాన్ని ఏర్పాటు చేయలేదు.

జిల్లాలో ప్రతి ఒక్క పంచాయతీ ప్రతి ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసేలా జిల్లా స్థాయిలో జిల్లా ప్రణాళికా సంఘం (డీపీసీ) ని ఏర్పాటు చేయడానికి రాష్ట్రానికి అధికారం ఇవ్వబడింది[5]. ఈ ప్రణాళికను జిల్లా అభివృద్ధి ప్రణాళిక (డీడీపీ) లో ఏకీకృతం చేసి దానిని రాష్ట్ర ప్రణాళికలో చేర్చడం కోసం ప్రభుత్వానికి సమర్పించాలి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు డీపీసీలను ఏర్పాటు చేసినట్లు పీఆర్ కమిషనర్ (2023 సెప్టెంబర్) తెలియజేశారు. ఐతే, డీడీపీలు రాష్ట్ర ప్రణాళికలో భాగం కాలేదని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-జి, ఏపీపిఆర్ చట్టంలోని నిబంధనలు 2015 అక్టోబర్ 07 నాటి జీఓఎమ్ఎస్ సంఖ్య 97తో కలిపి చదవగా, అన్ని ప్రధాన రంగాలలోని పరిస్థితిని సక్రమంగా విశ్లేషించి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలచే, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని తెలుపుతున్నాయి. 2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన 22 గ్రామ పంచాయతీలలో, 17[6] గ్రామ పంచాయతీలు రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలు, జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని గమనించడమైంది.

1.1.6 ఎన్నికలు

2021 ఏప్రిల్ మరియు సెప్టెంబర్ మధ్య అన్ని జిల్లా ప్రజాపరిషత్తులు, 650 మండల ప్రజాపరిషత్తులు మరియు 13,097 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన 10 మండల ప్రజాపరిషత్తులు మరియు 331 గ్రామ పంచాయతీలకు కోర్టు కేసులు తదితర కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదని పీఆర్&ఆర్‌డీ కమిషనర్ (2023 సెప్టెంబర్) పేర్కొన్నారు. జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు మరియు గ్రామ పంచాయతీలకు ఎన్నుకున్న సభ్యులకు వరుసగా చైర్‌పర్సన్, ప్రెసిడెంట్ మరియు సర్పంచ్ నేతృత్వం వహిస్తారు. వీరు స్థాయీ సంఘాల మరియు సర్వసభ్య సమావేశాలను ఏర్పాటు చేసి వాటికి అధ్యక్షత వహిస్తారు. జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు మరియు గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారులు వరుసగా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో), మండల పరిషత్తు అభివృద్ధి అధికారి (ఎమ్‌పీడీఓ) మరియు పంచాయతీ కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం, 1994లోని నిబంధనలను అమలు చేయడం కోసం వారు కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉంటారు.

1.1.7 ఆదాయ వనరులు వాటి వినియోగం

పంచాయతీరాజ్ సంస్థ ఆదాయ వనరులు ఈ క్రింది వాటి ద్వారా సమకూరుతాయి:

---

2 i) ప్రణాళిక మరియు ఆర్థిక (ii) గ్రామీణాభివృద్ధి (iii) వ్యవసాయం (iv) విద్య మరియు వైద్య సేవ (v) మహిళా సంక్షేమం (vi) సాంఘిక సంక్షేమం మరియు (vii) పనులు

3 వ్యవసాయం, ప్రజారోగ్యం, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, కుటుంబ నియంత్రణ, విద్య మరియు సమాచారానికి సంబంధించి

4 పడుగుపాడు, రాగోలు, ఒప్పంగి

5 భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జెడ్‌డీ

6 నెల్లూరులో ఏడు, శ్రీకాకుళం జిల్లాల్లో 10 గ్రామ పంచాయతీలు

i. పన్ను వసూలు ద్వారా పొందే సొంత ఆదాయం[7]

ii. పన్నేతర[8] ఆదాయాలు

iii. రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంఘాలు ద్వారా పొందే నిధులు, నిర్వహణ మరియు అభివృద్ధికి ఉద్దేశించిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు

iv. ఇతర రాబడులు[9]

జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తులు మరియు గ్రామ పంచాయతీలకు సంబంధించి నిధుల వినియోగాన్ని నివేదించే బాధ్యత వరుసగా వాటి అధికారులైన ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవోలు), మండల పరిషత్తు అభివృద్ధి అధికారి (ఎమ్పీడీఓలు) మరియు పంచాయతీ కార్యదర్శులపై ఉంది. 2017-18 నుండి 2021- 22 మధ్య కాలంలో పంచాయతీరాజ్ సంస్థల ఆదాయ, వ్యయ వివరాలు **పట్టిక -1.2** లో చూపడమైంది.

పట్టిక -1.2: 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో పంచాయతీ రాజ్ సంస్థల ఆదాయ, వ్యయ వివరాలు

(₹ కోట్లలో)

ఆదాయము	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
సొంత రాబడి	అందుబాటులో లేదు**	అందుబాటులో లేదు**	అందుబాటులో లేదు**	అందుబాటులో లేదు**	1,467.34
కేటాయించిన రాబడి[10]					
రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు	151.67	144.80	149.44	149.88	281.12
భారత ప్రభుత్వ గ్రాంట్లు	1,770.38	1,804.65	2,414.19	2,716.22	1,917.85
ఇతర ఆదాయము	0	0	0	0	0
మొత్తం ఆదాయము	**1,922.05**	**1,949.45**	**2,563.63**	**2,866.10**	**3,666.30**
వ్యయం					
ఆదాయ వ్యయం	3,275.85	2,926.68	4,900.53	4,628.15	3,198.94
మూలధన వ్యయం	6.00	0.0	0.27	0.08	5.84
మొత్తం వ్యయం	**3,281.85**	**2,926.68**	**4,900.80**	**4,628.23**	**3,204.78**

మూలం: *పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ అందించిన సమాచారం*

** *ఆడిట్ కోరినప్పటికీ ఈ సమాచారాన్ని అందించలేదు*

1.1.8 పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక సహాయం

2017-22 సంవత్సరాలకు వ్యయంతో పాటు గ్రాంట్లు/ఋణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు అందించిన ఆర్థిక సహాయం వివరాలను **పట్టిక -1.3** లో ఇవ్వడమైంది.

పట్టిక -1.3: 2017-22 మధ్య కాలంలో పంచాయతీరాజ్ సంస్థలకు ఇచ్చిన గ్రాంట్లు/ఋణాలు మరియు వ్యయ వివరాలు

(₹ కోట్లలో)

	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
బడ్జెట్	151.67	144.80	149.44	149.88	281.12
వాస్తవ విడుదల	151.67	144.80	149.44	149.88	281.12
వ్యయం	162.30	136.03	109.04	110.58	213.04

మూలం: పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ అందించిన సమాచారం

7 ఆస్తి పన్ను, ప్రకటన రుసుము మొదలైనవి

8 నీటి పన్ను, మార్కెట్లు, దుకాణాలు మరియు ఇతర ఆస్తుల నుండి అద్దెలు, వేలం ద్వారా రాబడి మొదలైనవి

9 విరాళాలు, డిపాజిట్లపై వడ్డీ మొదలైనవి

10 గనులు మరియు భూగర్భ శాఖ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖలు వసూలు చేసే స్టాంప్ డ్యూటీపై సీనరేజ్ రుసుము మరియు సర్‌ఛార్జీలను స్థానిక సంస్థలకు కేటాయించిన రాబడి రూపంలో ఇవ్వడం జరుగుతుంది.

2017–18లో మినహా, నాలుగు సంవత్సరాలలో అంటే 2018–19 నుండి 2021–22లలో గ్రాంట్లు పూర్తిగా వినియోగించలేదు. 2021–22కి సంబంధించి గరిష్టంగా ₹ 68.08[11] కోట్లు వినియోగించబడలేదని పట్టిక నుండి తెలుస్తోంది.

1.1.9 రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) సిఫార్సులు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–ఐ మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం 1994లోని సెక్షన్ 235 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుండి పంచాయితీరాజ్ సంస్థలకు నిధుల పంపిణీని సిఫార్సు చేయడానికి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని (ఎస్ఎఫ్‌సీ) ఐదేళ్లకు ఒకసారి ఏర్పాటు చేయాలి. నాల్గవ రాష్ట్ర ఆర్థికసంఘం తన తుది నివేదికను 2019 అక్టోబర్‌లో సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించి, కమిషన్ సిఫార్సులపై తీసుకోవలసిన చర్యలను సూచించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది (2022 అక్టోబర్), తదుపరి పురోగతి తెలియాల్సి ఉంది (2023 సెప్టెంబర్). ఐదవ రాష్ట్ర ఆర్థికసంఘం 2023 మార్చిలో ఏర్పాటైంది.

2017–18 (₹ 131.25 కోట్లు) మరియు 2018–19 (₹ 135.22 కోట్లు) సంవత్సరాలకు ₹ 266.47 కోట్ల మొత్తానికి బడ్జెట్ విడుదల ఉత్తర్వులు జారీ చేయడమైందని ఆడిట్ గమనించింది. ఇందులో ₹ 12.66 కోట్లు స్థానిక ప్రభుత్వ సంస్థలకు పంపిణీ చేయగా, వాటిలో ₹ 10.62 కోట్లు ఖర్చు చేయడమైంది. వినియోగించుకోని ₹ 253.81 కోట్లు రాష్ట్ర సంఘటిత నిధికి ల్యాప్స్ అయ్యాయి. ఆర్థిక సంవత్సరాల ముగింపు సమయంలో నిధులు విడుదల చేయడమే ఇందుకు కారణమని శాఖ పేర్కొంది. 2019–20 నుండి 2021–22 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మొత్తాన్ని విడుదల చేయలేదు.

1.1.10 కేంద్ర ఆర్థిక సంఘం (సీఎఫ్‌సీ) సిఫార్సులు

1.1.10.1 పద్నాలుగో ఆర్థికసంఘం

ప్రణాళిక మరియు ప్రాథమిక సేవలను[12] అందించడం కోసం స్థానిక ప్రభుత్వ సంస్థలకు నిధుల బదిలీని పద్నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. గ్రాంట్లు 90:10 నిష్పత్తిలో ప్రాథమిక గ్రాంట్ మరియు పనితీరు గ్రాంట్ అనే రెండు భాగాల క్రింద విడుదల చేయడమైంది.

ఆర్థిక పద్దుల ప్రకారం, భారత ప్రభుత్వం 2015–20 మధ్య గల ఐదేళ్ల కాలానికి రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 6,955.87 కోట్లను విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ సంస్థలకు ₹ 6,644.41 కోట్లు విడుదల చేసింది. ఈ విధంగా, రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ సంస్థలకు ₹ 311.46 కోట్ల పద్నాల్గవ ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయలేదు. సంబంధిత అవార్డు సంవత్సరాల్లో నిర్ణీత షరతులను నెరవేర్చనందున, 2018–19 (₹ 218.09 కోట్లు) మరియు 2019–20 సంవత్సరాల్లో (₹ 285.57 కోట్లు) పనితీరు గ్రాంట్లు (కేటాయింపు: ₹ 503.66) గ్రామ పంచాయితీలు అందుకోలేదని గమనించడమైంది.

1.1.10.2 పదిహేనవ ఆర్థిక సంఘం

పదిహేనవ ఆర్థిక సంఘం స్థానిక ప్రభుత్వ సంస్థలకు గ్రాంట్లు పంచాయితీలోని మూడు అంచెలకు అంటే–గ్రామం, మండలం మరియు జిల్లాలకు అందుబాటులో ఉంచాలని సిఫార్సు చేసింది. పంచాయితీరాజ్ సంస్థల కోసం కేటాయించిన మొత్తం గ్రాంట్‌లో, 60 శాతం జాతీయ ప్రాధాన్యాలైన తాగునీటి సరఫరా, వర్షపు నీటి సంరక్షణ మరియు పారిశుద్ధ్యం (ఇకపై టైడ్ గ్రాంట్‌లుగా పేర్కొనబడుతుంది) కోసం కేటాయించాలి. 40 శాతం విడిగా ఉంచిన (అన్ టైడ్) గ్రాంటును పంచాయితీరాజ్ సంస్థల అభీష్టానుసారం ప్రాథమిక సేవలు మెరుగుపరచడానికి ఉపయోగించుకోవాలి.

---

[11] ₹ 281.12 కోట్లు – ₹ 213.04 కోట్లు

[12] నీటి సరఫరా, కలుషిత పదార్థముల నిర్వహణతో పాటు పారిశుద్ధ్యం, మురుగు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ, వరద నీటి పారుదల, సామాజిక ఆస్తుల నిర్వహణ, రోడ్లు, ఫుట్‌పాత్‌ల నిర్వహణ, వీధి దీపాలు, శ్మశాన వాటికలు మరియు వాటి నిర్వహణ

'టైడ్', మరియు 'అన్‌టైడ్' గ్రాంట్‌ల విడుదల కోసం (i) తాత్కాలిక (ప్రొవిజనల్) మరియు ఆడిట్ చేయబడిన పద్దులను ప్రజలకు అందుబాటులో (పబ్లిక్ డొమైన్‌లో) ఉంచడం (ii) గ్రామీణ సంస్థలను ఏర్పరచడం (iii) ఈ-గ్రామస్వరాజ్‌లో గ్రామ/మండల/జిల్లా అభివృద్ధి ప్రణాళికలను అప్‌లోడ్ చేయడం (iv) పదిహేనవ ఆర్థిక సంఘం నిధుల వినియోగం గురించిన వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం మొదలైన కొన్ని షరతులను కమిషన్ నిర్దేశించింది. రాష్ట్రం 2024 మార్చి నాటికి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయకపోతే, సంఘం సిఫార్సులపై అప్పటికి, చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రభుత్వ సంస్థలకు 2024 మార్చి తర్వాత గ్రాంట్లు విడుదల చేయబడవని నిర్దేశించింది.

ఆర్థిక పద్దుల ప్రకారం, భారత ప్రభుత్వం 2020-22 రెండు సంవత్సరాల కాలానికి ₹ 4,762.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు ₹ 4,424.02 కోట్లు విడుదల చేసింది. ఈ విధంగా, ఆర్థిక సంఘం ఇచ్చిన గ్రాంట్లలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు ₹ 338.48 కోట్లను విడుదల చేయలేదు.

1.1.11 ఆడిట్ విధి విధానము

ప్రాథమిక ఆడిటర్: ఆర్థిక శాఖ పరిపాలనా నియంత్రణలో పని చేసే రాష్ట్ర తనిఖీ సంచాలకులు (డీఎస్ఏ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తనిఖీ చట్టం, 1989 ప్రకారం పంచాయతీరాజ్ సంస్థలకు చట్టబద్ధమైన ఆడిటర్. చట్టంలోని సెక్షన్ 11(2) ప్రకారం, రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి డీఎస్ఏ వార్షిక సమీకృత తనిఖీ మరియు సమీక్షా నివేదికను రూపొందించాలి. డీఎస్ఏకి రాష్ట్రంలో నాలుగు ప్రాంతీయ కార్యాలయాలు మరియు 26 జిల్లా కార్యాలయాలు ఉన్నాయి (2022 ఏప్రిల్). చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, స్థానిక సంస్థల నిధులకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకునే అధికారం డీఎస్ఏకి ఉంది. అటువంటి మొత్తాలను, చెల్లించనట్లయితే, రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం సంబంధిత కార్యనిర్వాహక అధికారి ద్వారా సదరు మొత్తాలను వసూలు చేయాల్సి ఉంటుంది.

డీఎస్ఏ అందించిన (2023 జూలై) సమాచారం ప్రకారం, 2023 మార్చి నాటికి 141 పంచాయతీరాజ్ సంస్థల తనిఖీ, బకాయి ఉంది. తనిఖీని నిర్వహించడంలో జాప్యానికి సంబంధిత పంచాయతీరాజ్ సంస్థలు రికార్డులను తయారు చేయకపోవడం కారణమని డీఎస్ఏ పేర్కొన్నారు. 2022 మార్చి నాటికి, ₹ 41.15 కోట్ల విలువ కలిగిన 35,221 సర్‌ఛార్జ్ ధ్రువపత్రాలు[13] పెండింగ్‌లో ఉన్నాయి. ఐతే, 2023 మార్చి వరకు వీటిలో ఏదీ వసూలు కాలేదు. సదరు మొత్తాలను వసూలు చేయకపోవడం అనేది, నేరాలకు పాల్పడిన వ్యక్తులపై సంబంధిత కార్యనిర్వాహక అధికారులు చట్ట నిబంధనలను అమలు పరచకపోవడాన్ని సూచిస్తోంది.

2017-18 సంవత్సరానికి సంబంధించిన సమీకృత తనిఖీ మరియు సమీక్షా నివేదికను (సిఏఆర్ఆర్) 2022 మార్చి 25న మరియు 2018-19 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన నివేదికలను 2023 మార్చి 25న రాష్ట్ర శాసనసభలో సమర్పించడం జరిగింది. రాష్ట్ర తనిఖీ సంచాలకులు 2021-22 మరియు 2022-23 సంవత్సరాలకు సంబంధించిన నివేదికలను సమర్పించాల్సి ఉందని పేర్కొన్నారు (2023 జూలై).

1.1.12 భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీ & ఏజీ) ద్వారా తనిఖీ

పదకొండవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా, మరియు సీ & ఏజీ (విధులు, అధికారాలు మరియు సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షన్ 20(1) కింద రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ సంస్థల పద్దుల ఆడిట్‌లకు సంబంధించి సాంకేతిక దిశానిర్దేశం మరియు పర్యవేక్షణ (టీజీఎస్) బాధ్యతను సీ&ఏజీకి అప్పగించింది (2004 ఆగష్టు).

13 సర్‌ఛార్జ్ అనేది సాధారణ చెల్లింపుతో పాటు అదనంగా చెల్లించే మొత్తం. చట్టానికి విరుద్ధంగా ఖర్చు చేసిన ప్రతి అంశాన్ని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు నిరాకరించవచ్చు; ఇంకా, అటువంటి వ్యయాన్ని చేసిన లేదా అందుకు అధికారం ఇచ్చిన వ్యక్తిపై సర్‌ఛార్జ్ విధించవచ్చు. సర్‌ఛార్జ్ సర్టిఫికేట్ అంటే సర్‌ఛార్జ్ లేదా చెల్లింపు బాధ్యతను తెలియపరచే ధ్రువీకరణ పత్రం

పంచాయతీరాజ్ సంస్థలను మచ్చుకు తనిఖీ చేసి దాని ప్రాతిపదికన, ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో 'టీజీఎస్' నోట్‌ను రూపొందించి, దానిని డీఎస్ఏకి, వారి నివేదికల నాణ్యతను మెరుగు పరచడం కోసం పంపడం జరుగుతుంది. 2021-22 సంవత్సరానికి టీజీఎస్ నోట్‌ను 2023 జూన్‌లో జారీ చేయడమైంది.

అంతేకాక, 2017 మార్చితో ముగిసిన సంవత్సరానికి స్థానిక సంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదికను 2018 ఏప్రిల్ 06న రాష్ట్ర శాసనసభలో సమర్పించడమైంది.

1.1.12.1 ఆడిట్ ప్రణాళిక మరియు నిర్వహణ

క్రింది పారిమితుల ఆధారంగా నష్టకారక అంశాలను[14] అంచనా వేయడంతో ఆడిట్ ప్రక్రియ ప్రారంభమవుతుంది:

i. చేసిన వ్యయం
ii. కార్యకలాపాల క్లిష్టత/సంక్లిష్టత
iii. ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిన కార్యకలాపాలు
iv. ఆయా స్థాయిలలో కలిగి ఉన్న ఆర్థిక పరమైన అధికారాలు
v. అంతర్గత నియంత్రణల అంచనా మరియు
vi. వాటాదారుల ఉద్దేశ్యాలు

ఈ ప్రక్రియలో మునుపటి ఆడిట్ పరిశీలనలు కూడా పరిగణించబడతాయి. ఈ నష్టకారక అంశాల అంచనా ఆధారంగా నిర్వహించబోయే ఆడిట్ పరిధిని నిర్ణయించడం జరుగుతుంది. దీని ప్రాతిపదికన వార్షిక ఆడిట్ ప్రణాళిక రూపొందించబడుతుంది. 2021-22లో, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే 28 పంచాయతీరాజ్ సంస్థలలో (రెండు జిల్లా ప్రజాపరిషత్తులు, నాలుగు మండల ప్రజాపరిషత్తులు మరియు 22 గ్రామ పంచాయతీలు) ఆడిట్ నిర్వహించడమైంది.

1.1.12.2 ఆడిట్ పరిశీలనలకు ప్రతిస్పందన

ఆడిట్ పూర్తయిన తరువాత, ఆడిట్ ఫలితాలతో కూడిన తనిఖీ నివేదికలు (ఐఆర్‌లు) సంబంధిత కార్యాలయ అధిపతికి జారీ చేయబడతాయి. కార్యాలయాల అధిపతులు మరియు తదుపరి ఉన్నతాధికారులు ఒక నెలలోపు ఐఆర్‌లలో ఉన్న పరిశీలనలపై స్పందించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లా స్థాయిలో జరిగే సమావేశాలలో కూడా ఆయా శాఖల అధికారులు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయ అధికారులతో ఐఆర్‌లలో పేర్కొన్న ఆడిట్ పరిశీలనలను చర్చించడం జరుగుతుంది. 2021-22 సంవత్సరంలో, పంచాయతీ రాజ్ సంస్థలకు సంబంధించి ఒక ఆడిట్ సంఘ సమావేశం నిర్వహించి ₹ 1.45 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న 85 పేరాలు తొలగించడమైంది.

2023 సెప్టెంబర్ నాటికి, **పట్టిక -1.4** లో చూపిన విధంగా 2021-22 వరకూ 1,632 పేరాలను కలిగి ఉన్న 200 ఐఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో, 61 ఐఆర్‌లు మరియు 1,005 పేరాలకు సంబంధించిన ప్రాథమిక సమాధానాలు కూడా రాలేదు.

పట్టిక-1.4 : ఐఆర్‌లు /పేరాల స్థితి

సంవత్సరం	ఐఆర్‌లు/పేరాలు సంఖ్య		ప్రాథమిక సమాధానాలు కూడా అందని ఐఆర్‌లు/పేరాలు	
	ఐఆర్‌లు	పేరాలు	ఐఆర్‌లు	పేరాలు
2020-21 వరకు	194	1,546	57	940
2021-22	6	86	4	65
మొత్తం	**200**	**1,632**	**61**	**1,005**

14 శాఖ/స్థానిక సంస్థ/పథకం/కార్యక్రమం మొదలైనవి

ఐఆర్‌లపై చర్య తీసుకోకపోవడం వల్ల నిరంతరంగా ఈ నివేదికలలో వెల్లడించిన నష్టం చేకూర్చే ఆర్థిక మరియు ఇతర అవకతవకలు కొనసాగే ప్రమాదం ఉంది.

1.2 జవాబుదారీవ్యవస్థ మరియు ఆర్థిక అంశాల నివేదన

1.2.1 ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (అంబుడ్స్‌మన్)

స్థానిక సంస్థలకు స్వతంత్ర న్యాయాధికార వ్యవస్థను ఏర్పాటు చేయాలని పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. కమీషనర్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (సిపిఆర్ & ఆర్‌డీ) ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్వతంత్ర న్యాయాధికారి విధానాన్ని అవలంబించలేదని తెలియజేశారు (2023 సెప్టెంబర్).

1.2.2 సామాజిక తనిఖీ

కార్యక్రమాలు/పథకాల అమలు ధ్రువీకరణ మరియు ప్రాథమిక వాటాదారుల ప్రమేయంతో సమాజం ద్వారా ఆశించిన ఫలితాలను అందించడం అనేవి సామాజిక తనిఖీ కలిగి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2009 మే లో, సామాజిక తనిఖీ, జవాబుదారీతనం మరియు పారదర్శకత (ఎస్ఎస్ఏఏటీ)[15] సంఘం అనే స్వతంత్ర స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థను ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014 జూన్ 2 నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లుగా విభజింపబడిన తరువాత, ఆంధ్రప్రదేశ్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ చట్టం, 2001 ప్రకారం కొత్త సంఘం నమోదు అయింది. 2021-22 సంవత్సరంలో సంఘం పనితీరు ఈ క్రింది వాటిని వెల్లడించింది:

i. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఆరు నెలలకు ఒకసారి, అంటే సంవత్సరానికి రెండుసార్లు చట్టం పరిధిలో[16] చేపట్టే పనులపై సామాజిక తనిఖీ నిర్వహించేందుకు వీలు కల్పించాలి[17]. సామాజిక తనిఖీ నిర్వహించే ఆడిటర్లు హాజరు పట్టిక మరియు పని ప్రదేశాలను 100 శాతం ఆడిట్ చేయాలి. 2021-22 సంవత్సరంలో, ఎస్ఎస్ఏఏటీ రాష్ట్రంలోని 13,428 గ్రామ పంచాయతీలలో 12,914[18] గ్రామ పంచాయతీలను సామాజిక తనిఖీ నిర్వహించాలని ప్రణాళిక వేసింది. ఐతే, 5,956 గ్రామ పంచాయతీలను ఏడాదికి ఒకసారి మాత్రమే తనిఖీ చేయడమైంది. ఏ గ్రామ పంచాయితీని కూడా ఏడాదికి రెండుసార్లు తనిఖీ చేయలేదు. కోవిడ్-19 మూడవ దశ కారణంగా ఆడిట్ కవరేజీ తగ్గిందని ఎస్ఎస్ఏఏటీ ఆపాదించింది (2023 ఆగస్టు). మిగిలిన 6,958 గ్రామ పంచాయతీల సామాజిక తనిఖీ 2022-23 సంవత్సరంలో చేయబడింది.

ii. రాష్ట్ర సామాజిక తనిఖీ నిబంధనల ప్రకారం, మండల సామాజిక తనిఖీ బహిరంగ విచారణ ముగిసిన వెంటనే (మూడు రోజులలోపు) సామాజిక తనిఖీ పరిశీలనలపై తదుపరి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా నిఘా విభాగంపై ఉంటుంది. ఎస్ఎస్ఏఏటీ 2021-22లో మొత్తం ₹ 232.99 కోట్ల ఉల్లంఘనలు[19] జరిగినట్లు కనుగొంది. ఇందులో, ₹ 89.35 కోట్లు (38.35 శాతం) ఆర్థిక దుర్వినియోగానికి సంబంధించిన ఉల్లంఘనలను అధ్యక్షత వహిస్తున్న అధికారులు[20] ఆమోదించారు. అయినప్పటికీ, ఆమోదించిన మొత్తానికి ప్రతిగా (2023 ఆగస్టు నాటికి) ఎటువంటి మొత్తం వసూలు కాలేదు.

---

15 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్) మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాల సామాజిక తనిఖీలను సొసైటీ నిర్వహించాలి.

16 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005

17 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్ నిబంధనలు 2011 సెక్షన్ 3(1) ప్రకారం

18 ఎస్ఎస్ఏఏటీ ద్వారా నిర్వహించవలసిన సామాజిక తనిఖీ = 13,428 గ్రామ పంచాయతీలు x 2 సార్లు = 26,856

19 అంశాల వారీ సమస్యలు: ఆర్థిక దుర్వినియోగం, ఆర్థిక పరమైన అతిక్రమణలు, విధాన పరమైన ఉల్లంఘనలు మరియు ఫిర్యాదులు

20 సామాజిక తనిఖీ కోసం ప్రజావేదికకి అధ్యక్షత వహించడానికి జిల్లా ప్రోగ్రామ్ అధికారి, అదనపు జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కంటే తక్కువ స్థాయి కాని సీనియర్ అధికారిని నామినేట్ చేస్తారు.

1.2.3 వినియోగ ధ్రువపత్రాల (యూసీలు) సమర్పణ

కేంద్ర ప్రాయోజిత పథకాలు (సీఎస్ఎస్) మరియు కేంద్ర ఆర్థిక సంఘాల నిర్దేశనల ప్రకారం గ్రాంట్లు పొందిన వారి నుండి సంబంధింత శాఖాధికారులు వినియోగ ధ్రువపత్రాలను తీసుకోవాలి, ధ్రువీకరణ తర్వాత వాటిని భారత ప్రభుత్వానికి అందచేయాలి.

కమీషనర్, పీఆర్&ఆర్డీ, అందించిన (2023 సెప్టెంబర్) సమాచారం నుండి పద్నాలుగో ఆర్థిక సంఘం (₹ 8,124.42 కోట్లు) మరియు పదిహేనవ ఆర్థిక సంఘం (₹ 3,594.51 కోట్లు) కింద విడుదల చేసిన మొత్తానికి వినియోగ ధ్రువపత్రాలను భారత ప్రభుత్వానికి అందచేసినట్లు ఆడిట్ గమనించింది.

అదే విధంగా, రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ కింద (2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో) విడుదలైన మొత్తం ₹ 190.27 కోట్లకు వినియోగ ధ్రువపత్రాలు సమర్పించడమైంది.

ఐతే, జాతీయ గ్రామీణ/పట్టణ పథకం (నేషనల్ అర్బన్ మిషన్) కోసం భారత ప్రభుత్వం (2016-17 నుండి **2021-22** మధ్య కాలంలో) విడుదల చేసిన ₹ 189 కోట్ల మొత్తానికి, ₹ 45.71 కోట్ల వినియోగ ధ్రువపత్రాలు ఇంకా సమర్పించాల్సి ఉంది (2023 సెప్టెంబర్).

2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన 28 పంచాయతీరాజ్ సంస్థల రికార్డులలో (నాలుగు మండల ప్రజాపరిషత్తులు, రెండు జిల్లా ప్రజాపరిషత్తులు మరియు 22 గ్రామ పంచాయతీలు) 2011-21 మధ్య కాలానికి ఒక గ్రామ పంచాయతీ (అంటే, వేగూరు – ₹ 1.13 కోట్లు), రెండు మండల ప్రజాపరిషత్తులు[21] మరియు రెండు జిల్లా ప్రజాపరిషత్తులు [22] నుండి ₹ 40 కోట్లకు వినియోగ ధ్రువపత్రాలు 2022 మార్చి నాటికి పొందలేదు.

1.2.4 పంచాయతీరాజ్ సంస్థల అంతర్గత తనిఖీ మరియు అంతర్గత నియంత్రణ వ్యవస్థ

పంచాయతీరాజ్ అధికారులకు అప్పగించిన అధికారాలకు సంబంధించిన నియమాలు, 2000 ప్రకారం, క్యాలెండర్ సంవత్సరంలో ఒకసారి అన్ని జిల్లా ప్రజాపరిషత్తులు మరియు డీపీఓ కార్యాలయాలను కమీషనర్ తనిఖీ చేసి ప్రభుత్వ సమీక్ష కోసం సదరు తనిఖీ వివరాలను సమర్పించాలి. ఏపీపీఆర్ చట్టం, 1994లోని సెక్షన్ 44(2) (ఏ) మరియు (బీ) ప్రకారం గ్రామ పంచాయతీల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ప్రభుత్వం జిల్లా పంచాయతీ అధికారులను, డివిజనల్ పంచాయతీ అధికారులను మరియు పర్యవేక్షణ అధికారులను (ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లు) ఆడిట్ అధికారులుగా నియమించాలి.

ఐతే, 2017-18 నుండి 2021-22 వరకు ఆడిట్‌లు నిర్వహించలేదని కమిషనర్, పీఆర్ (2023 సెప్టెంబర్) తెలియజేసారు. మచ్చుకు తనిఖీ చేసిన పంచాయతీరాజ్ సంస్థల రికార్డుల (2021-22) ద్వారా రెండు మండల ప్రజాపరిషత్తులు[23] (నాలుగు మండల ప్రజాపరిషత్తులకుగాను) మరియు రెండు జిల్లా ప్రజాపరిషత్తులలో[24] (రెండు జిల్లా ప్రజాపరిషత్తులకుగాను) ఆడిట్‌లు నిర్వహించలేదని వెల్లడైంది. పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, ఈ రెండు శాఖలలో వివిధ పథకాల అమలును నియతకాలికంగా రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సి ఉండడం వంటి పరిపాలనాపరమైన కారణాల వల్ల ఆడిట్ నిర్వహించడం సాధ్యం కాలేదని విభాగం (2023 సెప్టెంబర్) పేర్కొంది.

21 కోవూరు (₹ 0.06 కోటి) మరియు పొదలకూరు (₹ 0.16 కోటి)

22 నెల్లూరు (₹ 0.47 కోటి) మరియు శ్రీకాకుళం (₹ 38.17 కోట్లు)

23 ఎచ్చెర్ల మరియు శ్రీకాకుళం

24 నెల్లూరు మరియు శ్రీకాకుళం

1.2.5 రికార్డుల నిర్వహణ

ప్రభుత్వ ఉత్తర్వుల[25] (2010 సెప్టెంబర్) ప్రకారం జిల్లా ప్రజాపరిషత్తులు, మండల ప్రజాపరిషత్తులు మరియు గ్రామ పంచాయతీలు నగదు చిట్టా, ఆస్తుల చిట్టా, బయానా చిట్టా, సరకు నిల్వ చిట్టా మొదలైన రికార్డులను నిర్వహించాలి. ఐతే ఒక జిల్లా ప్రజాపరిషత్తు (జిల్లా ప్రజాపరిషత్తు, శ్రీకాకుళం), మూడు మండల ప్రజాపరిషత్తులు[26], నాలుగు గ్రామ పంచాయతీల్లో[27] నగదు పుస్తకాలు సక్రమంగా నిర్వహించలేదని[28] మచ్చుకు తనిఖీ చేసిన 28 పంచాయతీరాజ్ సంస్థల రికార్డుల పరిశీలనలో వెల్లడైంది.

1.2.6 నిల్వ ఉన్న సామాగ్రి యొక్క (స్టోర్స్ మరియు స్టాక్) భౌతిక ధ్రువీకరణ

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళిలోని (ఏపీఎఫ్‌సీ) నిబంధన 143, స్టాక్ మరియు స్టోర్‌ల భౌతిక ధ్రువీకరణ సంవత్సరానికి ఒకసారి నిర్వహించాలని నిర్దేశిస్తుంది. దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రము కార్యాలయ అధిపతిచే సంబంధిత రిజిస్టర్‌లో నమోదు చేయాలి. 2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన 28 పంచాయతీరాజ్ సంస్థలలోని 12 పంచాయతీరాజ్ సంస్థలలో (మూడు మండల ప్రజాపరిషత్తులు[29] మరియు తొమ్మిది గ్రామ పంచాయతీలు[30]) స్టాక్ మరియు స్టోర్‌ల వార్షిక భౌతిక ధ్రువీకరణ నిర్వహించబడలేదు.

1.2.7 దుర్వినియోగం కేసులు

ప్రభుత్వ సొమ్ముతో లావాదేవీలు వ్యవహరించడంలో ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలను, తద్వారా సంభవించే ఏదైనా నష్టానికి జవాబుదారులను నిర్ణయించే విధానం మరియు వసూలు కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల కార్యదర్శులు తమ శాఖల్లో జరిగిన అవకతవకలను నెలవారీగా సమీక్షించాలని ఆదేశించింది (2004 ఫిబ్రవరి). ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఈ కేసుల సంబంధిత కార్యదర్శులందరితో ఆరు నెలలకు ఒకసారి సమీక్షించాల్సి ఉంది. 2022 మార్చి నాటికి రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు గమనించినా, ఇంకా పరిష్కారం కాని దుర్వినియోగ కేసులు **పట్టిక -1.5** లో ఇవ్వడమైంది.

పట్టిక-1.5: 2022 మార్చి నాటికి దుర్వినియోగ కేసుల స్థితి

(₹ కోట్లలో)

యూనిట్	2022 మార్చి నాటికి[31]	
	కేసుల సంఖ్య	మొత్తం
జిల్లా ప్రజా పరిషత్తులు	42	1.72
మండల ప్రజా పరిషత్తులు	127	1.05
గ్రామ పంచాయతీలు	1,811	21.76
మొత్తం	**1,980**	**24.53**

మూలం: సంచాలకులు, రాష్ట్ర ఆడిట్ శాఖ అందించిన సమాచారం

2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన పంచాయతీరాజ్ సంస్థల (మండల ప్రజాపరిషత్తులు) రికార్డుల పరిశీలనలో, ఇద్దరు ఎమ్‌పీడీఓలకు (ఎచ్చెర్ల మరియు శ్రీకాకుళం) సంబంధించి దుర్వినియోగం జరిగిన ₹ 3.73 లక్షలు 2022

25 2010 సెప్టెంబర్ 09 నాటి పీఆర్&ఆర్‌డీ శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య 324

26 ఎచ్చెర్ల, పొదలకూరు మరియు శ్రీకాకుళం

27 బిరదవోలు, పోతిరెడ్డిపాలెం, తాటిపర్తి మరియు విరువూరు

28 సమర్థ అధికార ధ్రువీకరణ లేకుండా దిద్దుబాటులు, డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారులు, నెలవారీ ముగింపు వివరాలను సరిచూడక పోవడం మొదలైనవి

29 ఎచ్చెర్ల, పొదలకూరు మరియు శ్రీకాకుళం

30 బిరదవోలు, కుప్పిలి, మహమదాపురం, పడుగుపాడు, పాటూరు, పొదలకూరు, పోతిరెడ్డిపాలెం, తాటిపర్తి మరియు విరువూరు

31 2021-22 సంవత్సరానికి సంబంధించి దుర్వినియోగం కేసులకు సంబంధించి ఎటువంటి సమాచారం అందించబడలేదు

ఫిబ్రవరి నాటికి ఇంకా తిరిగి వసూలు చేయలేదని తేలింది. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

1.2.8 పంచాయతీరాజ్ సంస్థల ఖాతాల నిర్వహణ

పంచాయతీరాజ్ సంస్థలు నగదు ప్రాతిపదికన పద్దులను నిర్వహిస్తాయి. భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌తో సంప్రదించి భారత ప్రభుత్వం ఒక మోడల్ అకౌంటింగ్ వ్యవస్థ (ఎమ్ఏఎస్) ను సూచించింది. ఎనిమిది అకౌంటింగ్ ఫార్మాట్‌లను కలిగి ఉన్న ఈ అకౌంటింగ్ వ్యవస్థలో పంచాయతీరాజ్ సంస్థలు పద్దులను నిర్వహించాల్సి ఉంది. జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) అభివృద్ధి చేసిన పీఆర్ఐఏసాఫ్ట్ (పంచాయతీరాజ్ సంస్థల అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్)ని ఉపయోగించి ఈ ఫార్మాట్‌లను అనువర్తించుకోవాలని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2010 సెప్టెంబర్). ఈ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ (ఇప్పుడు ఈ-గ్రామస్వరాజ్‌లో విలీనం చేయబడింది) పంచాయతీరాజ్ సంస్థల అన్ని ఇన్-ఫ్లో (రసీదులు) మరియు అవుట్-ఫ్లో (వ్యయం)ని ట్రాక్ చేయడం కోసం ఉద్దేశించింది. రాష్ట్రంలో 14,101[32] పంచాయతీరాజ్ సంస్థలు అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను పద్దుల నిర్వహణకు ఉపయోగిస్తున్నాయని (2023 సెప్టెంబర్) పంచాయతీరాజ్ కమీషనర్ పేర్కొన్నారు. ఈ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ద్వారా పద్దులను ఖరారు చేసిన పంచాయతీరాజ్ సంస్థల సంఖ్యను తెలుపమని కోరినప్పటికీ సదరు సమాచారం లభ్యం కాలేదు.

ఏడు పంచాయతీరాజ్ సంస్థలు[33] ఈ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లోని ఎనిమిది అకౌంటింగ్ ఫార్మాట్‌లలో దేనినీ నిర్వహించలేదని మచ్చుకు తనిఖీ చేసిన 28 పంచాయతీరాజ్ సంస్థల రికార్డుల పరిశీలనలో వెల్లడైంది. ఐదు పంచాయతీరాజ్ సంస్థలలో[34] కేవలం రెండు (ఎనిమిదిలో) అకౌంటింగ్ ఫార్మాట్‌లు నిర్వహించబడుతున్నాయి. ఏడు పంచాయతీరాజ్ సంస్థలకు[35] సంబంధించి, రాత పూర్వకంగా నిర్వహించిన వార్షిక పద్దులు, రాబడి-చెల్లింపుల వివరాలు ఈ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లో అప్ లోడ్ చేసిన సదరు వివరాల మధ్య వ్యత్యాసాలున్నాయని గమనించడమైంది. ఇంకా, తొమ్మిది పంచాయతీరాజ్ సంస్థలలో[36] అకౌంటింగ్ మరియు చెల్లింపు మాడ్యూల్స్‌లో వివరాల నమోదు రోజువారీ ప్రాతిపదికన కాకుండా ఆర్థిక సంవత్సరం చివరిలో జరిగింది.

1.2.9 ఏసీ/డీసీ బిల్లులకు సంబంధించిన అంశాలు

ప్రభుత్వ ఉత్తర్వుల[37] ప్రకారం సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులపై డ్రా చేసిన మొత్తాన్ని ఒక నెలలోపు సంబంధిత ఓచర్లతో అకౌంటెంట్ జనరల్(అక్కౌంట్స్ & ఎంటైటిల్మెంట్స్) కి చేసిన ఖర్చుకు సంబంధించిన వివరణాత్మక కంటింజెంట్ (డీసీ) బిల్లును సమర్పించడం ద్వారా సర్దుబాటు చేయాలి.

2017-2022 మధ్య కాలంలో పంచాయతీరాజ్ సంస్థల ఏసీ బిల్లుల[38] ద్వారా డ్రా చేయబడిన ₹ 51.93 కోట్ల మొత్తానికి డీసీ బిల్లుల సమర్పణ 2023 సెప్టెంబర్ నాటికి పెండింగ్‌లో ఉంది.

1.2.10 పెండింగ్‌లో ఉన్న అడ్వాన్స్‌ల సర్దుబాటు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి ప్రకారం, చెల్లించిన అడ్వాన్స్‌లను ఎలాంటి ఆలస్యం లేకుండా సర్దుబాటు చేయాలి.

---

32 జిల్లా ప్రజాపరిషత్తులు: 13, ఎమ్‌పీపీలు: 660 మరియు గ్రామ పంచాయతీలు: 13,428

33 ఎచ్చెర్ల, ముద్దాడ, ఒప్పంగి గ్రామ పంచాయతీలు; ఎచ్చెర్ల, పొదలకూరు, శ్రీకాకుళం ఎమ్‌పీడీఓలు, జిల్లా ప్రజాపరిషత్తు శ్రీకాకుళం

34 గూడెం, కళ్లేపల్లి, పొన్నాడ, పొన్నం మరియు ఎస్ఎమ్ పురం గ్రామ పంచాయతీలు

35 మహమదాపురం, పాటూరు, పొదలకూరు, పోతిరెడ్డిపాలెం, రాగోలు, తాటిపర్తి మరియు విరువూరు గ్రామ పంచాయతీలు

36 బిరదవోలు, ఇనమడుగు, మహమదాపురం, పాటూరు, పొదలకూరు, పోతిరెడ్డిపాలెం, తాటిపర్తి, వేగూరు మరియు విరువూరు గ్రామ పంచాయతీలు

37 2005 అక్టోబర్ 15 నాటి ఆర్థిక శాఖ (టీఎఫ్ఆర్ – II) జీఓఎమ్ఎస్ సంఖ్య 285, ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ కోడ్, రూల్ 16, సబ్ రూల్ 18(డి) మరియు 2002 ఏప్రిల్/మే నాటి ఆర్థిక శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య 391 మరియు 507

38 ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం (అక్కౌంట్స్ & ఎంటైటిల్మెంట్స్) అందించిన సమాచారం ప్రకారం

సంబంధిత డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు) వాటి సర్దుబాటును గమనించాలి. 2021–22లో మచ్చుకు తనిఖీ చేసిన 28 పంచాయతీరాజ్ సంస్థల రికార్డుల పరిశీలనలో, వివిధ ప్రయోజనాల కోసం రెండు పంచాయతీరాజ్ సంస్థలలోని[39] సిబ్బందికి చెల్లించిన ₹ 61.60 లక్షల (2012–2021) అడ్వాన్స్‌లు 2022 మార్చి నాటికి సర్దుబాటు కాలేదు.

39 జిల్లా ప్రజాపరిషత్తు నెల్లూరు (₹ 2.81 లక్షలు) మరియు శ్రీకాకుళం (₹ 58.79 లక్షలు)

విభాగం– బి

పట్టణ స్థానిక సంస్థలు

1.3 పట్టణ స్థానిక సంస్థల పనితీరు అవలోకనం

1.3.1 పరిచయం

భారత ప్రభుత్వం (జీఓఐ) దేశంలోని స్థానిక స్వపరిపాలన సంస్థలుగా సమర్థవంతంగా పనిచేసేందుకు పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు)కి అధికారం కల్పించే ఉద్దేశ్యంతో భారత రాజ్యాంగానికి 74వ సవరణను[40] (1992) అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం, రాష్ట్రంలో నగరపాలక సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల (ఏపీఎమ్‌సీ) చట్టం, 1994ను రూపొందించింది. హైదరాబాద్ నగరపాలక సంస్థ (హెచ్‌ఎమ్‌సీ) చట్టం, 1955 యొక్క నిబంధనలు, పన్నులు లేదా రుసుముల విధింపు మరియు వసూళ్లకు సంబంధించిన నిబంధనలతో సహా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ఇతర నగరపాలక సంస్థలకు విస్తరించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల (ఏపీఎమ్) చట్టం, 1965 ద్వారా పురపాలక సంస్థలు నిర్వహించబడతాయి. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల వివరాలు **పట్టిక –1.6** లో ఇవ్వడమైంది.

పట్టిక –1.6: రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల వివరాలు

సూచిక	యూనిట్	రాష్ట్ర గణాంకాలు
పట్టణ జనాభా	కోటి	1.46
పట్టణ పురుషుల జనాభా	లక్ష	72.92
పట్టణ స్త్రీ జనాభా	లక్ష	73.18
లింగ నిష్పత్తి	1000 మంది పురుషులకు స్త్రీలు	997
పట్టణ అక్షరాస్యత రేటు	శాతం	79.17
నగరపాలక సంస్థలు [41]	సంఖ్య	17
పురపాలక సంస్థలు [42]	సంఖ్య	82
నగర పంచాయతీలు[43]	సంఖ్య	24

మూలం: పురపాలక పరిపాలన కమీషనర్ మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ) అందించిన సమాచారం మరియు గణాంకాల సంచాలక కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన జిల్లాల అవలోకనం (డిస్ట్రిక్ట్స్ ఎట్ ఎ గ్లాన్స్)

---

40 పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొనబడిన వాటితో సహా వివిధ సామాజిక–ఆర్థిక అభివృద్ధి పథకాల అమలు కోసం

41 ఏపీ నగరపాలక సంస్థ చట్టం, 1994 సెక్షన్ (3) ప్రకారం, సెక్షన్ 2లోని క్లాజ్ (డి) కింద నిర్వచించబడిన పెద్ద పట్టణ ప్రాంతం, 'నగరపాలక సంస్థ' గా గవర్నర్‌చే ప్రకటించబడుతుంది

42 పురపాలక సంస్థ అంటే, ఏపీ పురపాల సంస్థ చట్టం 1965 లోని సెక్షన్ (2) క్రింద పాయింట్ (22) ప్రకారం, ఆదాయం మరియు నిర్దేశిత ఇతర ప్రమాణాల ప్రతిపదికన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా సమయానుసారంగా ప్రభుత్వం ప్రకటించే అలాంటి వర్గపు పురపాలక సంస్థ.

43 'నగర పంచాయతీ' అంటే 1965 ఏపీ పురపాలక సంస్థల చట్టంలోని సెక్షన్ (2)లోని పాయింట్ (22–ఎ) కింద నిర్వచించబడిన విధంగా, గవర్నర్ పేర్కొన్నటు వంటి మార్పు చెందుతున్న (ట్రాన్సిషనల్) ప్రాంతంగా, సెక్షన్ 2–ఎ కింద ఏర్పాటు చేయబడినట్లు పరిగణింపబడే సంస్థ అని అర్థం.

1.3.2 పట్టణ స్థానిక సంస్థల సంస్థాగత ఏర్పాటు

పట్టణ స్థానిక సంస్థల సంస్థాగత ఏర్పాటును **పటం–1.2** లో చూపడమైంది.

పటం –1.2: పట్టణ స్థానిక సంస్థల సంస్థాగత ఏర్పాటు



1.3.3 పట్టణ స్థానిక సంస్థల పనితీరు

డెబ్బై నాలుగవ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 పట్టణ స్థానిక సంస్థల కోసం రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్‌లో పొందుపరిచిన 18 విధులను గుర్తించింది. శాఖ అందించిన సమాచారం ప్రకారం షెడ్యూల్‌లో పేర్కొన్న 'అగ్నిమాపక సేవలు' మినహా అన్ని విధులు రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించడమైంది. (74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థత'పై భారత సీ&ఏజీ పనితీరు తనిఖీ నివేదిక (2023లో 2వ నివేదిక) పేరా 3.1లో పట్టణ స్థానిక సంస్థలకు విధుల వికేంద్రీకరణ గురించి వివరించడమైంది).

1.3.4 వివిధ కమిటీల ఏర్పాటు

పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నుకోబడిన సంస్థల నిర్మాణం **పటం–1.3** లో ఇవ్వడమైంది.

పటం –1.3: పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నిక ద్వారా జరిగే నియామకాల ఏర్పాటు



నగరపాలక సంస్థలు మరియు పురపాలక సంస్థలు సంబంధిత చట్టాల నిబంధనల ప్రకారం తమ కార్యకలాపాలని నిర్వహిస్తాయి. నగరపాలక సంస్థలకు సంబంధించి, స్థాయీసంఘాలు, వాటి కింద ఉన్న అన్ని వార్డు కమిటీల అధ్యక్షులు, చట్టం నిర్దేశించిన కాలావధిలో సమావేశమవుతారు. అదేవిధంగా, పురపాలక సంస్థలకు సంబంధించి, పురపాలక వార్డు కమిటీలు వ్యవహారాల నిర్వహణకు, నిబంధనలను రూపొందించడానికి మరియు పురపాలక పద్దులను పరిశీలించడానికి నిర్ణీత కాలావధిలో సమావేశమవుతాయి. వార్డు కమిటీల (నగరపాలక సంస్థలు మరియు పురపాలక సంస్థలు) ప్రధాన విధుల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా మరియు మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, రోడ్లు, మార్కెట్ స్థలాలు, ఆట స్థలాలు, పాఠశాల భవనాలు మొదలైన వాటి ఏర్పాటు, నిర్వహణలు, రాబడి వసూళ్ల

సమీక్ష, వార్షిక బడ్జెట్ తయారీలు ఉన్నాయి. ప్రత్యేకించి కోరినప్పటికీ, పురపాలక పరిపాలన కమిషనర్ మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ) రాష్ట్రంలో ఏర్పాటైన వార్డు కమిటీల వివరాలను అందించలేదు. (74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థత'పై భారత సీ&ఏజీ పనితీరు తనిఖీ నివేదిక (2023లో 2వ నివేదిక) పేరా **3.5.2** లో వార్డ్ కమిటీల స్థితిని వివరించడమైంది).

1.3.5 ఎన్నికలు

పురపాలక పరిపాలన కమిషనర్ మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ) పాలనా నియంత్రణలో పట్టణ స్థానిక సంస్థలు ఉంటాయి. అన్ని పట్టణ స్థానిక సంస్థల రోజువారీ నిర్వహణ, సంబంధిత కమీషనర్లపై ఆధారపడి ఉంటుంది. 2021లో 13 నగరపాలక సంస్థలు, 67 పురపాలక సంస్థలు మరియు 20 నగర పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించారు. కొత్త పట్టణ స్థానిక సంస్థల ఏర్పాటు మరియు గ్రామ పంచాయతీలను పక్కనే ఉన్న పట్టణ స్థానిక సంస్థలలో విలీనం చేయడంపై కోర్టు కేసుల కారణంగా మిగిలిన నాలుగు నగర పాలక సంస్థలు, 15 పురపాలక సంస్థలు మరియు నాలుగు నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదని ఎమ్ఏ & యూడీ కమిషనర్ తెలిపారు (2023 సెప్టెంబర్). నగరపాలక సంస్థలు మరియు పురపాలక సంస్థలు/నగర పంచాయితీలలో ఎన్నుకోబడిన సభ్యులకు వరుసగా మేయర్ మరియు చైర్‌పర్సన్ నేతృత్వం వహిస్తారు. (74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థత'పై భారత సీ & ఏజీ పనితీరు తనిఖీ నివేదిక (2023లో 2వ నివేదిక) పేరా 3.5.1.1 ఎన్నికల స్థితి మరియు కౌన్సిల్‌ల ఏర్పాటు గురించి వివరించడమైంది).

1.3.6 ఆదాయ వనరులు మరియు వినియోగం

పట్టణ స్థానిక సంస్థల ఆదాయ వనరులలో పన్ను[44] మరియు పన్నేతర[45] ఆదాయాల రూపంలో వారి సొంత రాబడిని, రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంఘాల ప్రమేయంతో విధులు వికేంద్రీకరణ/అధికార మార్పిడి, నిర్వహణ మరియు అభివృద్ధికి ఉద్దేశించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు మరియు ఇతర రాబడులు[46] ఉంటాయి.

2017-22 సంవత్సరాలలో పట్టణ స్థానిక సంస్థల రాబడులు మరియు ఖర్చుల వివరాలను **పట్టిక-1.7 లో** ఇవ్వడమైంది.

పట్టిక –1.7: పట్టణ స్థానిక సంస్థల రాబడులు మరియు ఖర్చుల వివరాలు

(₹ కోట్లలో)

రాబడులు	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
సొంత ఆదాయం	2,174.46	2,259.20	1,981.13	2,172.19	2,608.76
కేటాయించిన రాబడి[47]	327.02	418.96	431.29	476.22	536.41
రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు	1,176.01	1,346.52	1,606.01	2,232.59	2,778.00
భారత ప్రభుత్వ గ్రాంట్లు పథకం నిధులు 13వ మరియు 14వ ఆర్థిక సంఘం	651.64	587.06	872.57	1,264.00	954.10
ఇతర రాబడులు *	316.11	391.44	185.01	180.41	176.81
మొత్తం రాబడులు	4,645.24	5,003.18	5,076.01	6,325.41	7,054.08

44 ఆస్తి పన్ను, ప్రకటన రుసుము మొదలైనవి

45 నీటి పన్ను, మార్కెట్లు, దుకాణాలు మరియు ఇతర ఆస్తుల నుండి అద్దెలు, వేలం ద్వారా ఆదాయం మొదలైనవి

46 విరాళాలు, డిపాజిట్లపై వడ్డీ మొదలైనవి

47 గనులు మరియు భూగర్భ శాఖ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖలు వసూలు చేసే స్టాంప్ డ్యూటీపై సీనరేజ్ రుసుము మరియు సర్‌ఛార్జ్‌లను స్థానిక సంస్థలకు కేటాయించిన రాబడి రూపంలో ఇవ్వడం జరుగుతుంది

వ్యయం	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
రెవెన్యూ వ్యయం	1,229.70	1,365.17	1,339.61	1,453.94	1,845.13
మూలధన వ్యయం	1,104.30	1,403.42	1,102.09	800.69	1,542.00
మొత్తం వ్యయం	2,334.00	2,768.59	2,441.70	2,254.63	3,387.13
మొత్తం రాబడులలో వ్యయం శాతం	50.24	55.33	48.10	35.64	48.02

మూలం: పురపాలక పరిపాలన కమీషనర్ మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ) అందించిన సమాచారం

* ఇతర రాబడులలో ఋణాలు, జమ అయిన వడ్డీ, జరిమానాలు, జప్తు చేయబడిన సెక్యూరిటీ డిపాజిట్లు మొదలైనవి ఉన్నాయి.

2021-22 సంవత్సరంలో పట్టణ స్థానిక సంస్థల ఆదాయ వనరులు మరియు వ్యయ వివరాల నుండి చూస్తే, ₹ 3,666.95 కోట్ల[48] నిల్వ ఉందని తెలుస్తోంది.

1.3.7 పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు మరియు ఋణాల ద్వారా ఆర్థిక సహాయం అందించింది. పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం వివరాలు **పట్టిక -1.8** లో ఇవ్వడమైంది.

పట్టిక -1.8: పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు/ఋణాలు

(₹ కోట్లలో)

	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
బడ్జెట్	1,176.02	1,346.52	1,606.02	2,232.59	2,778.00
వాస్తవ విడుదల	1,176.02	1,346.52	1,606.02	2,232.59	2,778.00
వ్యయం	1,151.60	1,280.50	1,565.73	2,209.84	2,753.96

మూలం: *సీడీఎమ్ఏ అందించిన సమాచారం*

2017-18 నుండి 2021-22 ఐదేళ్ల కాలంలో గ్రాంట్లు పూర్తిగా వినియోగించలేదని, వినియోగించని మొత్తం 2018-19 సంవత్సరంలో గరిష్ఠంగా ₹ 66.02 కోట్లు[49] ఉందని పట్టిక నుండి చూడవచ్చు.

1.3.8 రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (ఐ) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక ప్రభుత్వ సంస్థలకు నిధుల పంపిణీని సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని (ఎస్ఎఫ్‌సీ) ఏర్పాటు చేయాలి. ఐదవ ఎస్ఎఫ్‌సీ 2023 మార్చి[50] లో ఏర్పాటు చేయడమైంది. 2017-22లో రాష్ట్ర ప్రభుత్వం ₹ 408.30 కోట్లు (రాష్ట్ర ఆర్థిక సంఘం కింద) విడుదల చేయగా ఆ మొత్తాన్ని ఖర్చు చేసినట్లు పేర్కొనడమైంది (74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థతపై భారత సీ&ఏజీ పనితీరు తనిఖీ నివేదిక (2023లో 2వ నివేదిక) లోని పేరా 3.5.9 లో రాష్ట్ర ఆర్థిక సంఘ స్థితిని వివరించడమైంది).

1.3.9 కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

పద్నాలుగో ఆర్థిక సంఘం స్థానిక ప్రభుత్వ సంస్థలకు వారి ఆధ్వర్యంలోని ప్రాథమిక సేవలను[51]అందించడానికి, సంబంధిత ప్రణాళికలకు గాను తప్పనిసరిగా నిధులను బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. ప్రాథమిక గ్రాంట్ మరియు

48 ₹ 7,054.08 కోట్లు - ₹ 3,387.13 కోట్లు = ₹ 3,666.95 కోట్లు

49 ₹ 1,346.52 కోట్లు - ₹ 1,280.50 కోట్లు

50 2023 మార్చి 18 నాటి ఆర్థిక (పీఎమ్‌యూ-సీఏఏఎస్‌పీఎస్, ఎఫ్‌సీ&ఐఎఫ్) శాఖ, జీఓఎమ్ఎస్ సంఖ్య 29

51 నీటి సరఫరా, కలుషితాల నిర్వహణతో పాటు పారిశుద్ధ్యం, మురుగు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ, వరద నీటి పారుదల, సామాజిక ఆస్తుల నిర్వహణ, రోడ్లు, కాలిబాటలు, వీధి దీపాలు, శ్మశాన వాటికల నిర్వహణ

పనితీరు గ్రాంట్ అనే రెండు భాగాల క్రింద గ్రాంట్లు విడుదల చేయడమైంది. ప్రాథమిక గ్రాంట్ మరియు పనితీరు గ్రాంట్ కింద నిధుల విభజన 80:20 నిష్పత్తిలో ఉంటుంది .

ఆర్థిక పద్దుల ప్రకారం, భారత ప్రభుత్వం 2015-20 కాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 3,054.20 కోట్లు విడుదల చేసింది, వాటిలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ₹ 2,883.64 కోట్లు విడుదల చేసింది. ఈ విధంగా, రాష్ట్ర ప్రభుత్వం ₹ 170.56 కోట్ల ఆర్థిక సంఘ గ్రాంట్లను పట్టణ స్థానిక సంస్థలకు విడుదల చేయలేదు. అవార్డు చేయబడిన కాలావధిలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు గ్రాంట్లను వినియోగించని కారణంగా 2018-19 (₹ 183.25 కోట్లు) మరియు 2019-20 సంవత్సరాల్లో (₹ 239.95 కోట్లు) పనితీరు గ్రాంట్లు (కేటాయింపు: ₹ 423.20 కోట్లు) రాలేదని గమనించడమైంది ('74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థత'పై భారత సీ&ఏజీ పనితీరు తనిఖీ నివేదిక (2023లో 2వ నివేదిక) పేరా 5.1.1.1 లో కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్ల గురించి వివరించడమైంది).

ఎన్నిక ద్వారా ఏర్పాటు కావలసిన సంస్థలు లేని కారణంగా 10 పట్టణ స్థానిక సంస్థలకు 2017-18 మరియు 2018-19 సంవత్సరాల్లో ప్రాథమిక గ్రాంట్లు అందలేదని, పురపాలక పరిపాలన కమిషనర్ & సంచాలకుల కార్యాలయ తనిఖీలో (2019 ఆగస్టు) గమనించడమైంది.

నగరపాలక సంస్థల సంఖ్య పెరగడం, కొన్ని పట్టణ స్థానిక సంస్థలను అప్‌గ్రేడ్ చేయడం, గ్రామ పంచాయతీలను సమీపంలోని పట్టణ స్థానిక సంస్థలలో చేర్చడం మొదలైన అవరోధాలను ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వానికి తెలియజేశామని, పట్టణ స్థానిక సంస్థలకు 14వ ఆర్థిక సంఘం కింద ఇవ్వకుండా ఆపి ఉంచిన గ్రాంట్ల మొత్తాలను విడుదల చేయాలని కోరామని ప్రభుత్వం తెలిపింది (2021 ఆగస్టు). 14వ ఆర్థిక సంఘ అవార్డు వ్యవధి 2020 మార్చి 31తో ముగిసినందున ఎటువంటి మిగిలిన గ్రాంటులను ఇవ్వలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది (2022 జూలై).

పట్టణ స్థానిక సంస్థలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, కొత్త నగరాల అభివృద్ధికి తోడ్పాటు మరియు పురపాలక సంస్థలు తమవంతు అందిచవలసిన సేవలకుగాను కేటాయించిన గ్రాంట్‌లతో పాటు 2021-22 నుండి 2025-26 మధ్య కాలంలో పట్టణ సముదాయాలు/నగరాలకు అదనంగా నిధులను బదిలీ చేయాలని 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. అందువల్ల, జనాభా ప్రాతిపదికన నగరాలను రెండు వర్గాలుగా వర్గీకరించడమైంది:

i) వర్గం-I నగరాలు (పది లక్షలు మించి జనాభా ఉన్న నగరాలు (ఎమ్‌పీసీలు))

ii) వర్గం-II నగరాలు (పది లక్షలు కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలు (ఎన్ఎమ్‌పీసీలు))

మొదటి వర్గపు నగరాలకు ఇచ్చే గ్రాంట్లు గాలి నాణ్యతను మెరుగుపరచడం, పట్టణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ పనితీరుతో ముడిపడి ఉన్నాయి. రెండో వర్గం నగరాలకు ఇచ్చే గ్రాంట్లను మరల రెండు భాగాలుగా విభజించడమైంది. అవి టైడ్ గ్రాంట్లు మరియు అన్‌టైడ్ గ్రాంట్లు.

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి వర్గం కింద రెండు నగరాలు, రెండో వర్గం కింద 121 నగరాలు ఉన్నాయి. ఆర్థిక పద్దుల ప్రకారం, భారత ప్రభుత్వం 2020-22లో రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 1,924.35 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ₹ 1,640.60 కోట్లు విడుదల చేసింది. ఆ విధంగా, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలకు ₹ 283.75 కోట్ల ఆర్థిక సంఘ గ్రాంట్లు విడుదల చేయలేదు.

1.3.10 ఆడిట్ విధి విధానాలు

ప్రాథమిక ఆడిటర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తనిఖీ చట్టం, 1989 ప్రకారం, ఆర్థిక శాఖ పరిపాలనా నియంత్రణలో పని చేస్తున్న రాష్ట్ర తనిఖీ సంచాలకులు, (డీఎస్ఏ), పట్టణ స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన తనిఖీదారు. చట్టంలోని సెక్షన్ 11(2) ప్రకారం, రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి వార్షిక సమీకృత తనిఖీ మరియు సమీక్షా నివేదికను డీఎస్ఏ సిద్ధం చేయాల్సి ఉంటుంది. డీఎస్ఏకి రాష్ట్రంలో నాలుగు ప్రాంతీయ కార్యాలయాలు మరియు 26 జిల్లా

కార్యాలయాలు ఉన్నాయి. చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, స్థానిక సంస్థల నిధులకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకునే అధికారం డీఎస్ఏకి ఉంది. అటువంటి మొత్తాలను, చెల్లించనట్లయితే, రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం సంబంధిత కార్యనిర్వాహక అధికారి ద్వారా సదరు మొత్తాలను వసూలు చేయాల్సి ఉంటుంది.

డీఎస్ఏ ద్వారా అందించబడిన సమాచారం (2023 జూలై) ప్రకారం మునుపటి సంవత్సరాలకు సంబంధించిన 130 పట్టణ స్థానిక సంస్థల ఆడిట్ బకాయిల్లో ఉన్నట్లు గమనించబడింది. పట్టణ స్థానిక సంస్థలు రికార్డులను తయారు చేయకపోవడమే ఆడిట్‌లో జాప్యానికి కారణమని డీఎస్ఏ పేర్కొంది. 33 కేసులకు సంబంధించి ₹ 69.42 లక్షల సర్‌చార్జ్ ధ్రువపత్రాలు 2022 మార్చి వరకు పెండింగ్‌లో ఉన్నాయని డీఎస్ఏ పేర్కొంది. ఐతే, 2023 మార్చి వరకు ఎలాంటి మొత్తం తిరిగి వసూలు చేయబడలేదు. సంబంధిత కార్యనిర్వాహక అధికారులు మొత్తం తిరిగి వసూలు చేయకపోవడం వలన నేరాలకు పాల్పడిన వ్యక్తులపై చట్ట నిబంధనలను అనుసరించలేదని సూచిస్తోంది.

2017-18 సంవత్సరానికి సంబంధించిన సమీకృత తనిఖీ మరియు సమీక్షా నివేదికను (సిఏఆర్ఆర్) 2022 మార్చి 25న మరియు 2018-19 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన నివేదికలను 2023 మార్చి 25న రాష్ట్ర శాసనసభలో సమర్పించడం జరిగింది. రాష్ట్ర తనిఖీ సంచాలకులు 2021-22 మరియు 2022-23 సంవత్సరాలకు సంబంధించిన నివేదికలను సమర్పించాల్సి ఉందని పేర్కొన్నారు (2023 జూలై).

1.3.11 భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీ&ఏజీ) ద్వారా ఆడిట్

పదకొండవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా, మరియు సీ&ఏజీ (విధులు, అధికారాలు మరియు సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షన్ 20(1) కింద రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ సంస్థల పద్దుల ఆడిట్‌లకు సంబంధించి సాంకేతిక దిశానిర్దేశం మరియు పర్యవేక్షణ (టీజీఎస్) బాధ్యతను సీ&ఏజీకి అప్పగించింది (2004 ఆగస్టు).

పట్టణ స్థానిక సంస్థలను మచ్చుకు తనిఖీ చేసి దాని ప్రాతిపదికన, ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో 'టీజీఎస్' నోట్‌ను రూపొందించి, దానిని డీఎస్ఏకి, వారి నివేదికల నాణ్యతను మెరుగు పరచడం కోసం పంపడం జరుగుతుంది. 2021-22 సంవత్సరానికి టీజీఎస్ నోట్‌ను 2023 జూన్‌లో జారీ చేయడమైంది.

అంతేకాక, 2017 మార్చితో ముగిసిన సంవత్సరానికి స్థానిక సంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదికను 2018 ఏప్రిల్ 06న రాష్ట్ర శాసనసభలో సమర్పించడమైంది.

1.3.11.1 ఆడిట్ ప్రణాళిక మరియు నిర్వహణ

చేసిన వ్యయం, కార్యకలాపాల క్లిష్టత/సంక్లిష్టత, ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిన కార్యకలాపాలు, ఆయా స్థాయిలలో కలిగి ఉన్న ఆర్థిక పరమైన అధికారాలు, అంతర్గత నియంత్రణల అంచనా మరియు వాటాదారుల ఉద్దేశ్యాల ఆధారంగా నష్టకారక అంశాలను అంచనా వేయడంతో[52] ఆడిట్ ప్రక్రియ ప్రారంభమవుతుంది.

ఈ ప్రక్రియలో మునుపటి ఆడిట్ పరిశీలనలు కూడా పరిగణించబడతాయి. ఈ ప్రమాదకారక అంశాల అంచనా ఆధారంగా నిర్వహించాల్సిన ఆడిట్ పరిధిని నిర్ణయించడం జరుగుతుంది. దీని ప్రాతిపదికన వార్షిక ఆడిట్ ప్రణాళిక రూపొందించబడుతుంది.

[52] శాఖలు/ప్రభుత్వ స్థానిక సంస్థలు/పథకాలు/కార్యక్రమాలు మొదలైన వాటికి సంబంధించి

2021-22లో, పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే ఆరు పట్టణ స్థానిక సంస్థల (రెండు నగరపాలక సంస్థలు[53], మూడు పురపాలక సంస్థలు [54] మరియు ఒక నగర పంచాయతీ[55]) తనిఖీని నిర్వహించడమైంది.

1.3.11.2 ఆడిట్ పరిశీలనలకు ప్రతిస్పందన

ఆడిట్ పూర్తయిన తర్వాత, ఆడిట్ పరిశీలనలతో కూడిన తనిఖీ నివేదికలను (ఐఆర్‌లు) సంబంధిత కార్యాలయాల అధిపతులకు జారీ చేయడం జరుగుతుంది. కార్యాలయాల అధిపతులు మరియు తదుపరి ఉన్నతాధికారులు ఒక నెలలోపు ఐఆర్‌లలో ఉన్న పరిశీలనలపై స్పందించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

2023 సెప్టెంబరు నాటికి, 2021-22 మధ్య కాలానికి సంబంధించిన 168 ఐఆర్‌లలోని 4,556 పేరాల అపరిష్కృతంగా ఉన్నాయి. **పట్టిక -1.9** లో చూపిన విధంగా 79 ఐఆర్‌లలో 2,078 పేరాలకు సంబంధించిన మొదటి సమాధానాలు అందలేదు.

పట్టిక-1.9: ఐఆర్‌లు/పేరాల స్థితి

సంవత్సరం	ఐఆర్‌లు/పేరాల సంఖ్య		మొదటి సమాధానాలు కూడా అందని ఐఆర్‌లు/పేరాలు	
	ఐఆర్‌లు	పేరాలు	ఐఆర్‌లు	పేరాలు
2020-21 వరకు	162	4,449	73	1,971
2021-22	6	107	6	107
మొత్తం	**168**	**4,556**	**79**	**2,078**

ఐఆర్‌లపై చర్య తీసుకోకపోవడం వల్ల నిరంతరంగా ఈ నివేదికలలో వెల్లడించిన నష్టం చేకూర్చే ఆర్థిక మరియు ఇతర అవకతవకలు కొనసాగే ప్రమాదం ఉంది.

1.4 జవాబుదారీ వ్యవస్థ ఏర్పాటు మరియు ఆర్థిక అంశాల నివేదన

1.4.1 ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

స్థానిక సంస్థల అంబుడ్స్‌మన్ వ్యవస్థను విడిగా ఏర్పాటు చేయాలని పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. ఐతే, రాష్ట్రంలో అటువంటి అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఆరంభించలేదు. అయినప్పటికీ, ప్రస్తుతమున్న ఏపీ లోకాయుక్త చట్టం, 1983 పరిధిలోకి పురపాలక సంస్థలలో ఎన్నికైన సభ్యులందరూ వచ్చేలా సవరణలు చేయడమైంది. 2022 మార్చి నాటికి లోకాయుక్త వద్ద మూడు పట్టణ స్థానిక సంస్థలకు[56] సంబంధించిన మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్, ఎమ్ఏ&యూడీ సమాచారం ఇచ్చారు (2023 సెప్టెంబర్).

1.4.2 ఆస్తి పన్ను బోర్డు

పదమూడవ ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వంచే ఆస్తిపన్ను బోర్డు (పీటీబీ) ఏర్పాటు తప్పనిసరి చేసింది. ఈ బోర్డు ఆస్తి పన్నును అంచనా వేయడం కోసం ఒక స్వతంత్ర మరియు పారదర్శక విధానాన్ని తీసుకు వచ్చేలా అన్ని పట్టణ స్థానిక సంస్థలకు తోడ్పాటును అందిస్తుంది. ఇందుకు అనుగుణంగా, 2011 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం సదరు బోర్డును ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తిపన్ను బోర్డు పనితీరు కోసం శాసనసభ పరిధిలోకి తీసుకురావడానికి

53 నెల్లూరు మరియు శ్రీకాకుళం నగరపాలక సంస్థలు

54 గూడూరు, పలాస-కాశీబుగ్గ, రాజాం పురపాలక సంస్థలు

55 బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ

56 గుంటూరు, కావలి మరియు సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, 1965 సవరించడమైంది (2012). (74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలు సమర్థత'పై భారత సీ&ఏజీ పనితీరు ఆడిట్ నివేదిక (2023లో 2వ నివేదిక) పేరా 3.5.10 లో ఆస్తి పన్ను బోర్డు గురించి వివరించడమైంది).

ఆస్తి పన్ను బోర్డు సమర్థవంతమైన పనితీరు కోసం రాష్ట్ర ప్రభుత్వం 28 పోస్టులను మంజూరు (2013 అక్టోబర్) చేయగా, 2023 సెప్టెంబర్ నాటికి మంజూరైన 28 పోస్టులకు గాను, ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

1.4.3 అగ్ని ప్రమాదాలపై ప్రతిస్పందన

పది లక్షలు మించి జనాభా ఉన్న అన్ని నగరపాలక సంస్థలు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు, వాటి ఉపశమన ప్రణాళికలను రూపొందించాలని పదమూడవ ఆర్థిక సంఘం మార్గనిర్దేశకాలలో పేర్కొనడమైంది. దీనికి అనుగుణంగా నిర్దేశకాల పాటింపునకు నిదర్శనగా, రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. దీని ప్రకారం, అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు మరియు ఉపశమన ప్రణాళికల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2014-15 వరకు ఏటా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఐతే, ఆ తర్వాతి సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయలేదు.

1.4.4 రికార్డుల నిర్వహణ

ఏపీ పురపాలక పద్దుల నిబంధనల ప్రకారం ఆస్తుల రిజిస్టర్, డిపాజిట్ రిజిస్టర్, క్యాష్ బుక్, స్టోర్స్ మరియు స్టాక్ రిజిస్టర్ మొదలైన వివిధ రికార్డులను పట్టణ స్థానిక సంస్థలు నిర్వహించాలి. 2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన ఆరు పట్టణ స్థానిక సంస్థలలో, రెండు పట్టణ స్థానిక సంస్థలు[57] స్టోర్‌లు మరియు స్టాక్, రెండు పట్టణ స్థానిక సంస్థలు[58] ఆస్తుల రిజిస్టర్‌ను నిర్వహించలేదని వెల్లడైంది.

అంతేకాక, కొత్త టెలికమ్యూనికేషన్ మౌలిక సదుపాయాల టవర్ల ఏర్పాటుకు అనుమతి జారీ చేయడానికి మరియు పురపాలక సంస్థ ప్రాంతాలలో టెలికమ్యూనికేషన్ టవర్‌ల స్థాపనకు ప్రతి దరఖాస్తుకు ₹ ఒక లక్ష మొత్తాన్ని వసూలు చేయాలని పేర్కొంటూ, ప్రభుత్వం సవరించిన సమగ్ర మార్గదర్శకాలను[59] జారీ చేసింది (2015 జూన్). నెల్లూరు నగరపాలక సంస్థలో సెల్ టవర్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను నమోదు చేయకపోవడంతో, ఆడిట్ నిబంధనల పాటింపును నిర్ధారించలేకపోయింది.

1.4.5 సర్దుబాటు కావలసి ఉన్న అడ్వాన్స్‌లు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి ప్రకారం, చెల్లించిన అడ్వాన్స్‌లను ఎలాంటి జాప్యం లేకుండా సర్దుబాటు చేయాలి. సంబంధిత డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారులు వాటి సర్దుబాటును గమనిస్తూ ఉండాలి. 2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల రికార్డుల పరిశీలనలో, శ్రీకాకుళం నగరపాలక సంస్థలోని సిబ్బందికి వివిధ ప్రయోజనాల కోసం చెల్లించిన ₹ 31 లక్షల అడ్వాన్స్‌లు 2022 మార్చి నాటికి సర్దుబాటు కాలేదు.

1.4.6 దుర్వినియోగ కేసులు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి, ప్రభుత్వ సొమ్ముతో వ్యవహరించే ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలను, ఏదైనా నష్టం సంభవిస్తే అందుకు బాధ్యులను నిర్ణయించడం, ఆ నష్టాన్ని రికవరీ చేసే విధానాలను నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం (2004 ఫిబ్రవరి) అన్ని శాఖల కార్యదర్శులు అక్రమాస్తుల కేసులను నెలవారీగా సమీక్షించాలని ఆదేశించింది. ప్రభుత్వ

57 నెల్లూరు నగర పాలక సంస్థ మరియు శ్రీకాకుళం పురపాలక సంస్థ

58 నెల్లూరు నగర పాలక సంస్థ మరియు గూడూరు పురపాలక సంస్థ

59 ఎమ్ఏ&యూడీ శాఖ జీఓఎమ్ఎస్ సంఖ్య146, తేదీ 2015 జూన్ 19

ప్రధాన కార్యదర్శి ఈ కేసులను సంబంధిత కార్యదర్శులందరితో ఆరు నెలలకు ఒకసారి సమీక్షించాలని పేర్కొనడమైంది. ఐతే, ప్రత్యేకించి కోరినప్పటికి అటువంటి సమీక్షల నిర్వహణకు సంబంధించిన సమాచారం ఆడిట్‌కు అందించలేదు. అందువల్ల, నిబంధనల పాటింపును ఆడిట్ నిర్ధారించలేకపోయింది. 2022 మార్చి నాటికి, 2000-01 నుండి రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్‌చే గుర్తించబడిన పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్న దుర్వినియోగ కేసులు **పట్టిక -1.10** లో చూపడమైంది. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

పట్టిక -1.10: దుర్వినియోగ కేసులు

(₹ కోట్లలో)

యూనిట్	2022 మార్చి 31 నాటికి	
	కేసుల సంఖ్య	మొత్తం
నగర పాలక సంస్థలు	53	1.35
పురపాలక సంస్థలు	115	3.08
నగర పంచాయతీలు	58	0.90
మొత్తం	**226**	**5.33**

మూలం: రాష్ట్ర ఆడిట్ సంచాలకులు అందించిన సమాచారం

1.4.7 పట్టణ స్థానిక సంస్థల పద్దుల నిర్వహణ

పట్టణ స్థానిక సంస్థలు పద్దుల నిర్వహణ కోసం సుపరిపాలన కేంద్రం రూపొందించిన లెక్కల నిర్వహణ నమూనా వ్యవస్థ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆఫ్ మోడల్ అకౌంటింగ్ సిస్టమ్) సాఫ్ట్‌వేర్‌ను స్వీకరించాయి. సీడీఎమ్ఏ మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలలో 'డబుల్ ఎంట్రీ అక్రూవల్ బేస్డ్ అకౌంటింగ్ సిస్టమ్' (డీఈఏబీఏఎస్) అమలు అవుతున్నదని పేర్కొన్నారు (2023 సెప్టెంబర్).

1.4.8 పట్టణ స్థానిక సంస్థలలో సిబ్బంది

పట్టణ స్థానిక సంస్థల సాధికారత కోసం తగినంత మరియు అర్హత కలిగిన సిబ్బంది అవసరం. చేయవలసిన విధులలో చాలా వరకు సేవా ఆధారితమైనవి మరియు సహేతుకమైన సమయంలో నిర్వహించాలి. కనుక పట్టణ స్థానిక సంస్థలు చేపట్టే విధుల ప్రాతిపదికన సిబ్బంది అవసరాన్ని అంచనా వేయాలి. పట్టణ స్థానిక సంస్థలు పరిధిలోని భౌగోళిక విస్తీర్ణం, సేవలు అందించాల్సిన జనాభా, ఇప్పటికే ఉన్న ఆస్తుల సంఖ్య, అందించాల్సిన సేవల స్వభావం మొదలైన వివిధ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని పట్టణ స్థానిక సంస్థలు వాటికవే అంచనాలను వేయవచ్చు.

ఏపీఎమ్ చట్టంలోని సెక్షన్లు 72 నుండి 80 ప్రకారం అంచనా వేసే అధికారాలు ప్రభుత్వానికి చెంది ఉండడం వలన సిబ్బంది అవసరాన్ని అంచనా వేయడానికి లేదా అవసరమైన సిబ్బందిని నియమించుకోవడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం లేదని గమనించడమైనది.

కమీషనర్, ఎమ్ఏ&యూడీ రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 2022 మార్చి నాటికి వివిధ స్థాయిలో మంజూరైన 3,842 మంది సిబ్బందికి గానూ 932 ఖాళీలు (24.26 శాతం) ఉన్నాయని తెలిపారు (2023 సెప్టెంబర్).

అధ్యాయం–II

పనితీరు తనిఖీ

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ

'ఘనవ్యర్థాల నిర్వహణ' పై పనితీరు తనిఖీ

2.1 పరిచయం

2.1.1 ఘనవ్యర్థాల నిర్వచనం మరియు లక్షణములు

ఘనవ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 (ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు) ప్రకారం ఘన లేదా పాక్షిక ఘన గృహ వ్యర్థం, వైద్య సంబంధమైన వ్యర్థం, వ్యాపార సంబంధమైన వ్యర్థం, సంస్థాగత వ్యర్థం, తినుబండారాలు మరియు అంగడి వ్యర్థం, ఇతర గృహేతర వ్యర్థాలు, వీధుల ఊడ్చివేత, మురుగు కాలువల నుండి తొలగించబడిన లేదా సేకరించబడిన మురుగు, ఉద్యానవన వ్యర్థాలు, వ్యవసాయం మరియు పాడి వ్యర్థాలు ఘన వ్యర్థాలుగా పరిగణింపబడతాయి.

ఆహార అలవాట్లు, సంప్రదాయం, జీవనశైలి, వాతావరణం మరియు ఆదాయం వంటి పలు కారకాలపై ఘన వ్యర్థాల కూర్పు ఆధారపడి ఉంటుంది. మన దేశంలో ఉత్పత్తి మరియు సేకరణ మూల స్థానముల వద్ద తడి బరువు ఆధారంగా ఘన వ్యర్థాల కూర్పు నిర్ణయించబడుతుంది. ఇది ప్రధానంగా పెద్ద మొత్తంలో సేంద్రీయ భాగము, ఎక్కువ కెలోరిఫిక్ విలువ కలిగిన ఇతర పునర్వినియోగపరచదగిన పదార్థాలను కలిగి ఉంటుంది.

మన దేశంలో పర్యావరణాన్ని పరిరక్షించటమే వ్యర్థాల నిర్వహణ యొక్క అతి ముఖ్యమైన లక్ష్యము. ఘన వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల భూమి మరియు నీటి కాలుష్యం మాత్రమే కాకుండా కలరా, విరేచనాలు, కామెర్లు, టైఫాయిడ్ మరియు డయేరియా వంటి నీరు మరియు కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులకు కారణభూతమవుతుంది. అందువల్ల, సమర్థవంతంగా పరిష్కరించాల్సిన ప్రధాన పర్యావరణ అంశాలలో ఘన వ్యర్థాల నిర్వహణ ఒకటి.

2.1.2 ఘన వ్యర్థాల నిర్వహణా ప్రక్రియ

సమీకృత స్థిరమైన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ **పటం –2.1**లో చిత్రీకరించబడింది.

పటం –2.1: సమీకృత స్థిరమైన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ



మూలం: పట్టణ వ్యర్థ నైపుణ్య కార్యక్రమము 1995–2001 నుండి సమీకృత వ్యర్థ నిర్వహణా వ్యవస్థ పత్రము

పటం 2.1లో చూపిన విధంగా తగ్గింపు, పునర్వినియోగం, రీసైక్లింగ్ మరియు పునరుద్ధరణని ఘన వ్యర్థాల నిర్వహణలను పరిగణనలోకి తీసుకుంటుంది. వ్యర్థాల తగ్గింపు అనేది రీసైక్లింగ్ దశకు చేరుకోవడానికి ముందు పదార్థాలు వ్యర్థాలుగా ముగియకుండా నిరోధించే మార్గాలను కలిగి ఉన్న ప్రక్రియ. పునర్వినియోగం అంటే పదార్థాన్ని దాని ప్రస్తుత రూపంలో మళ్లీ మళ్లీ ఉపయోగించడం. సరైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మరియు ఆర్థిక వనరులను సముచితంగా ఉపయోగించడం ద్వారా ఘన వ్యర్థాలను సరైన విభజన, సేకరణ, రవాణా, ప్రక్రియ మరియు నిర్మూలన కోసం వ్యర్థాలను నిర్వహించడానికి లక్ష్య-ఆధారిత పద్ధతిలో రీసైక్లింగ్ మరియు పునరుద్ధరణ సాధించవచ్చు.

2.1.3 ఘన వ్యర్థాల నిర్వహణను పర్యవేక్షించే నియంత్రణ వ్యవస్థ

రాష్ట్ర స్థాయిలో, పట్టణ స్థానిక సంస్థల (యూఎల్‌బీలు) స్థాయి మరియు పౌరుల స్థాయిలో ఘన వ్యర్థాలను పారవేయడం మరియు నిర్వహణ కోసం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందించుటకు మరియు బాధ్యతలను అప్పగించుటకు పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు-2016 రూపొందించబడ్డాయి. శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణలను ఉపయోగించడం ద్వారా కాలుష్య నివారణ, నియంత్రణ లేదా తగ్గింపు కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించడానికి మార్గదర్శకాలను భారత ప్రభుత్వం (జీఓఐ) ఎప్పటికప్పుడు జారీ చేస్తుంది.

ఈ నియమాలు వ్యర్థాల ఉత్పత్తిదారులపై కొన్ని బాధ్యతలను కూడా ఉంచుతాయి. వ్యర్థాలను జీవవిచ్ఛిన్నకర లేదా తడి వ్యర్థం, జీవవిచ్ఛిన్నకరేతర లేదా పొడి వ్యర్థం మరియు హానికర గృహ వ్యర్థాలుగా విడదీసి నిల్వ చేసి సేకరించే వారికి అందచేసే బాధ్యత వీరిదే.

2.1.4 ఘన వ్యర్థాల నిర్వహణ సోపాన క్రమం

ఘన వ్యర్థాల నిర్వహణ సోపాన క్రమం ఈ క్రింది **పటం** 2.2 లో చూపబడి, విశదీకరించబడినది.

పటం -2.2: వ్యర్థాల నిర్వహణ సోపాన క్రమం



స్థిరమైన ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ అనే భావన సంపూర్ణ స్థిరమైన అభివృద్ధికి కీలకమైనది, దాని సారాంశం సహజ వనరులను ఉపయోగించడంలో 3 ఆర్‌లు – తగ్గించడం (రెడ్యూస్), పునరుపయోగం (రీ-యూజ్), పునర్వినియోగం (రీ-సైకిల్) చేయడం, తద్వారా వ్యర్థాలను తగ్గించడం. ఈ మూడు ఆర్‌లను 'వ్యర్థాల నిర్వహణ యొక్క సోపానక్రమం' అని కూడా సూచిస్తారు. ఇవి, వర్తమానంలో అవలంబిస్తున్నట్లు పెద్ద మొత్తంలో అన్ని ఘన వ్యర్థాలను గుంతలలో పారవేయడం కంటే, అవలంబించవలసిన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతుల యొక్క ప్రాధాన్య క్రమాన్ని సూచిస్తాయి.

వ్యర్థాలను తగ్గించడానికి ఉత్తమమైన మార్గం దాని ఉత్పత్తిని నిరోధించడమే అని చూపించడానికి 'తగ్గింపు' సోపానక్రమంలో ఎగువన ఉంచబడింది, దీని వలన వ్యర్థం తక్కువ ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుంది. ఆచరణలో, వ్యర్థాల తరుగుదల, పునర్వినియోగించదగిన గ్లాసులు మరియు కప్పుల వినియోగం, పునర్వినియోగించదగిన చేతి సంచుల వినియోగం, ఒకసారి వినియోగానికి పనికివచ్చే ఆహార పాత్రలను మానుకోవడం ద్వారా, పాకేజింగ్‌ను తగ్గించుటకు పెద్ద మొత్తంలో ఖరీదు చేయుటం వలన వనరుల సంరక్షణతో పాటు వ్యర్థాల సేకరణ, దానిని శుద్ధి చేయుటంలో పెట్టవలసిన కృషిని తగ్గిస్తుంది.

పునరుపయోగం అనగా, వ్యర్థాన్ని దాని వాస్తవ స్థితిలోనే భౌతిక లేదా రసాయన మార్పులు లేకుండా అదే విధంగా లేదా వేరే విధంగా ఉపయోగించటం. దీని వలన ముడి పదార్థాల గిరాకీ తగ్గటమే కాక తద్వారా చివరగా పారవేయదగిన వస్తువులను కూడా తగ్గిస్తుంది.

పునర్వినియోగం, పారవేసిన వ్యర్థాల నుండి ఉపయోగ పడే వస్తువులను తిరిగి పొంది, భౌతిక లేదా రసాయన ప్రక్రియల ద్వారా కొత్త ఉత్పత్తుల రూపంలో వాడటానికి అవకాశం కల్పిస్తుంది.

2.1.5 ఆంధ్రప్రదేశ్‌లో పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ

ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ప్రజారోగ్యం మరియు పారిశుద్ధ్యం యొక్క ఒక భాగం, ఎందుకంటే దీనిని సరిగ్గా నిర్వహించకపోతే లేదా తొలగించకపోతే పర్యావరణానికి మరియు మానవ జీవితానికి ముప్పుగా పరిణమిస్తుంది. పట్టణ ప్రాంతాలలో ఘన వ్యర్థాల నిర్వహణకు పూర్తి బాధ్యత పట్టణ స్థానిక సంస్థలు కలిగి ఉంటాయి.

శాఖ యొక్క దస్త్రాల ప్రకారం 2022 మార్చి నాటికి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల నుండి మొత్తం ఘన వ్యర్థాల ఉత్పత్తి రోజుకు 6,890 టన్నులు (టీపీడీ). ప్రస్తుతం ఉన్న వ్యర్థాలను నిల్వ చేసే ప్రాంతాలలో దాదాపు 85.89 లక్షల మెట్రిక్ టన్నుల (ఎంటీలు) వ్యర్థం ఎంతో కాలంగా పోగుపడింది. అన్ని పట్టణ స్థానిక సంస్థలలో మొత్తంగా మూలం వద్ద సగటు వ్యర్థాల విభజన 98.17 శాతం ఉండగా, మొత్తంగా వ్యర్థాల సేకరణ దాదాపు 100 శాతంగా ఉన్నది.

2017-18 నుండి 2021-22 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ స్థానిక సంస్థలలో, పురపాలక ఘన వ్యర్థాల ఉత్పాదన, సేకరణ మరియు శుద్ధి చేయుటకు సంబంధించిన వివరాలు **పటం –2.3** లో ఇవ్వడమైనది.

పటం –2.3: రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో, పురపాలక ఘన వ్యర్థాల ఉత్పాదన, సేకరణ మరియు శుద్ధి చేయుటకు సంబంధించిన వివరాలు



	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
ఉత్పత్తి చేయబడినవి	6140	6440	6766	6898	6890
సేకరించబడినవి	6017	6140	6140	6829	6890
శుద్ధిచేయబడినవి ★	1141	548	1059	1133	1558

ఉత్పత్తి చేయబడినవి   సేకరించబడినవి   శుద్ధిచేయబడినవి ★

మూలం : ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అందచేసిన సమాచారం మేరకు

**వ్యర్థాల నుండి సేంద్రీయ కర్మాగారానికి సంబంధించిన విలువలు మాత్రమే*

శుద్ధి చేసే కేంద్రాలు అభివృద్ధి చేయటానికి, 2022 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయదలచిన శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు సంబంధించిన సమాచారం **పట్టిక** 2.1 లో ఇవ్వడమైనది.

పట్టిక – 2.1: ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ వ్యర్థాల శుద్ధి కర్మాగారాలు

వివరములు	ప్రస్తుతం ఉన్న కర్మాగారాల సంఖ్య	శుద్ధి చేయు సామర్థ్యం
వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువుల కర్మాగారాలు	28	1,280 టీపీడీ
బయో–మిథనేషన్ కర్మాగారాలు	4	175 టీపీడీ
వ్యర్థాల నుండి విద్యుత్ కర్మాగారాలు (డబ్ల్యూటీఈ)	2	1,800 టీపీడీ

మూలం: కమీషనర్ మరియు సంచాలకులు పురపాలక శాఖ అందచేసిన సమాచారం మేరకు

2.1.6 స్వచ్ఛ భారత్ మిషన్ – అర్బన్

పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు రెండింటిలో వ్యర్థాల నిర్వహణా కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతా స్థాయిలను పెంచటానికి మరియు 2019 వరకు భారత దేశంలోని అన్ని 4,041 పట్టణములలో స్వచ్ఛ భారత్‌ను సాధించే ఉద్దేశ్యముతో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమమైన స్వచ్ఛ భారత్ మిషన్ 2004 అక్టోబర్ 2న ప్రారంభించబడినది.

ఘన మరియు ద్రవ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం, తరువాత వ్యర్థాలను తిరిగి ఉపయోగించడం/ పునర్వినియోగం చేయడం మరియు సురక్షితంగా తొలగించటం వంటి వాటితో నోరు మరియు మలం ద్వారా వ్యాప్తికి కారణమయ్యే మరియు కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధికారకాలను తగ్గించటం వంటివి స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ (ఎస్‌బీఎమ్–యూ) యొక్క ఆశించిన ఫలితాలు. సేంద్రీయ ఎరువులు, బయో మిథనేషన్, బయో గ్యాస్ కర్మాగారాలు వంటి వివిధ ప్రక్రియల ద్వారా వ్యర్థము, శక్తిగా మార్చబడుట వలన ఈ పునర్వినియోగ మరియు పునరుపయోగ వ్యర్థము, ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని అందచేస్తుంది. మూలం వద్ద, ప్రాథమిక సేకరణ, నిల్వ, అనుషంగిక విభజన, ప్రక్రియ, శుద్ధి మరియు ఘన వ్యర్థాల తుది నిర్మూలన వంటి వివిధ దశలలో వ్యర్థాల విభజన యొక్క క్రమబద్ధమైన ప్రక్రియను కూడా స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్‌లోని ఘన వ్యర్థాల నిర్వహణ అనే భాగం సూచిస్తుంది.

2.1.7 ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క పరిపాలనా నియంత్రణ మరియు పర్యవేక్షణ

పెరుగుతున్న పట్టణీకరణ మరియు మారుతున్న జీవనశైలి కారణంగా, వ్యర్థాల ఉత్పత్తి, దాని సరైన తొలగింపు రాష్ట్రానికి ఒక సవాలుగా మారింది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992, పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న భూవినియోగం, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, పరిరక్షణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ, నియంత్రణ లాంటి అంశాలతో కూడుకున్న 18 విషయాలకు సంబంధించి విధులు నిర్వహించడానికి మరియు పథకాలను అమలు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం కల్పించే లక్ష్యంతో మూడవ శ్రేణి పాలనగా పట్టణ స్థానిక సంస్థల స్థాపనకు నిబంధనలను రూపొందించింది. ఈ విధంగా, వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేయడం, తొలగించటం పట్టణ స్థానిక సంస్థల యొక్క అనివార్య విధి.

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రణాళిక, అమలు మరియు పర్యవేక్షణలో వివిధ సంస్థల పాత్ర **పట్టిక–2.2**లో ఇవ్వబడింది.

పట్టిక – 2.2 పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణలో వివిధ సంస్థల పాత్ర

విభాగం/సంస్థ పేరు	ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క అమలులో పాత్ర
కార్యదర్శి, పురపాలక శాఖ	విధాన రూపకల్పన, పర్యవేక్షణ & మూల్యాంకన
పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ)	సీడీఎమ్ఏ, రాష్ట్ర ప్రభుత్వం మరియు పట్టణ స్థానిక సంస్థల మధ్య వారధిగా పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం (ఏపీఎమ్‌సీ యాక్ట్) మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం (ఏపీఎమ్ యాక్ట్) ద్వారా దఖలు పడిన అధికారాల ఆధారంగా పురపాలక పరిపాలనా కమీషనర్

విభాగం/సంస్థ పేరు	ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క అమలులో పాత్ర
	మరియు సంచాలకులు, పట్టణ స్థానిక సంస్థల నిర్వహణ, సదుపాయాల అందచేత, సహకారం మరియు పర్యవేక్షణ చేస్తుంది.
రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి (ఎస్‌పీసీబీ)	ఘన వ్యర్థాల నిర్వహణ ఆచరణలో పట్టణ స్థానిక సంస్థలపై పర్యవేక్షణ మరియు వ్యర్థాల శుద్ధి కేంద్రాలైన సేంద్రీయ ఎరువుల ప్రదేశం, వ్యర్థాల నుండి విద్యుత్ తయారుచేయు కర్మాగారం, పారిశుద్ధ్య భూస్థాపనల కొరకు పట్టణ స్థానిక సంస్థలకు అధికారములు జారీ చేస్తుంది.
స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ)	ప్రభుత్వ ప్రభుత్వేతర భాగస్వామ్యం (పీపీపీ) లో పురపాలక ఘన వ్యర్థాల (ఘన వ్యర్థాల నిర్వహణ) శాస్త్రీయ శుద్ధి మరియు తొలగింపులో, వ్యర్థాల నుండి విద్యుత్ తయారు చేసే కర్మాగారాలు చేపట్టటంలో ఎస్ఏసీ పాల్గొంటుంది.
పట్టణ స్థానిక సంస్థలు–నగర పాలక సంస్థలు/పురపాలక సంస్థలు/నగర పంచాయితీలు	ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను అమలు చేస్తాయి.

2.1.8 సంస్థాగత ఏర్పాటు

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి (ఎమ్ఏ & యూడీ) శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (జీఓఏపీ) నేతృత్వంలో, అన్ని పట్టణ స్థానిక సంస్థల పాలనను పర్యవేక్షిస్తుంది. పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు, రాష్ట్ర ప్రభుత్వం మరియు పట్టణ స్థానిక సంస్థల మధ్య వారధిగా పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం (ఏపీఎమ్‌సీ యాక్ట్)[60] మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం (ఏపీఎమ్ యాక్ట్) ద్వారా దాఖలు పడిన అధికారాల ఆధారంగా నగరపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు, పట్టణ స్థానిక సంస్థల నిర్వహణ, సదుపాయాల అందచేత, సహకారం మరియు పర్యవేక్షణ చేస్తుంది.

ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు ఉప పురపాలక కమీషనర్ మరియు సహాయ పురపాలక కమీషనర్ సహాయంతో పురపాలక కమీషనర్ ప్రతి పట్టణ స్థానిక సంస్థకు కార్యనిర్వాహక అధిపతిగా వ్యవహరిస్తారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఘన వ్యర్థాల నిర్వహణకి సంబంధించిన విధానం మరియు వ్యూహం తయారీకి పురపాలక కమీషనర్ మరియు సంచాలకుల ద్వారా ఎమ్ఏ & యూడీ యొక్క ప్రధాన కార్యదర్శి బాధ్యత వహిస్తారు.

రాష్ట్రంలో పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని వివిధ నియమాలను అమలుపరచే బాధ్యత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నివారణా మండలికి అప్పగించబడినది. పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ ఆచరణపై పర్యవేక్షణ మరియు వ్యర్థాల శుద్ధి సదుపాయాలైన సేంద్రీయ ఎరువుల ప్రదేశం, వ్యర్థాల నుండి విద్యుత్ తయారుచేయు కర్మాగారం, పారిశుద్ధ్య భూస్థాపనల కొరకు అధికారములు జారీ చేయుటలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన సంస్థగా ఉంది.

2.2 ఆడిట్ కార్యాచరణ

2.2.1 ఆడిట్ లక్ష్యాలు

ఈ పనితీరు ఆడిట్ క్రింద తెలిపిన అంశాలను అంచనా వేయుటకు చేపట్టబడమైనది.

60 ఏపీఎమ్‌సీ చట్టం క్రింద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కొన్ని సవరణలతో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ (జీహెచ్ఎమ్‌సీ) చట్టం 23/02/2015 నుండి అమలుపరచబడినది.

- పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క 'వ్యూహం మరియు ప్రణాళిక' ఉత్పత్తి కాబడిన వ్యర్థానికి తగినట్లుగా ఉన్నదా మరియు ప్రస్తుతం అమలులో ఉన్న చట్ట పరిధికి అనుగుణంగా ఉన్నదా.
- సేకరణ, విభజన, నిల్వ, రవాణా, తొలగింపు మరియు అనధికార వ్యర్థాల సేకరణ కార్మికుల సామాజిక చేర్పు వంటి ఘన వ్యర్థాల నిర్వహణతో అనుసంధానమైన పురపాలక కార్యక్రమాలు ప్రభావశీలంగా, సమర్థవంతంగా మరియు దుర్వ్యయం కాకుండా ఉన్నాయా,
- పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ పథకాల యొక్క ప్రణాళిక, నిర్మాణం, స్థాపన, అమలు మరియు నిర్వహణ (ఓ & ఎమ్) ప్రభావశీలంగా, సమర్థవంతంగా, ఆర్థిక స్థిరత్వం కలిగి ఉన్నాయా, మరియు
- ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ అంశాలైన అవగాహనా పెంపుదల యొక్క పర్యాప్తత, ప్రవర్తనా మార్పులను ప్రభావితం చేయగల పౌరుల భాగస్వామ్యం, పౌరుల కొరకు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, పర్యావరణ ప్రభావాల అంచనా, 'అంతర్గత నియంత్రణ, పర్యవేక్షణ యంత్రాంగం తగినంతగా మరియు ప్రభావవంతంగా ఉందా'.

2.2.2 తనిఖీ పరిధి

'పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ అమలు'కు సంబంధించిన పనితీరు తనిఖీ 2022 జూలై నుండి 2022 డిసెంబర్ వరకు చేపట్టబడినది. 2017-18 నుండి 2021-22 మధ్య కాలాన్ని పరిగణనలోనికి తీసుకోబడింది. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ, పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలు మరియు ఎంపిక చేయబడిన 17 పట్టణ స్థానిక సంస్థల దస్త్రాలను పరిశీలించటం జరిగింది. ఎంపిక చేయబడిన పట్టణ స్థానిక సంస్థల జాబితా ***అనుబంధం-2.1*** లో ఇవ్వడమైంది.

ఆయా పట్టణ స్థానిక సంస్థలైన నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు మరియు నగర పంచాయతీలు, (ప్రాంతాల వారీగా) సాధారణ యాదృచ్ఛిక నమూనా పద్ధతి ఆధారంగా ఎంపిక చేయబడి, ప్రతి ప్రాంతానికి సమాన ప్రాతినిధ్యం ఉండేలా నమూనా తయారు చేయబడింది. 2011 జనగణన ప్రకారం మొత్తం పట్టణ జనాభాలో మచ్చుకు ఎంపిక చేయబడిన యూనిట్ల జనాభా మొత్తం పట్టణ జనాభాలో 25 శాతం కంటే తక్కువ కాకుండా ఐదు నగర పాలక సంస్థలు (ప్రతి ప్రాంతం నుండి ఒక నగర పాలక సంస్థ), ఎనిమిది పురపాలక సంస్థలు (10 శాతం పురపాలక సంస్థలు) మరియు నాలుగు నగర పంచాయతీలు (ప్రతి ప్రాంతం నుండి ఒక నగర పంచాయతీ ఉండేట్లు ఐదు శాతం నగర పంచాయతీలు) ఎంపిక చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ స్థానిక సంస్థల వర్గీకరణ **పట్టిక -2.3**లో ఇవ్వడమైంది.

పట్టిక-2.3: ఆంధ్రప్రదేశ్ లోని పట్టణ స్థానిక సంస్థల వర్గీకరణ

పట్టణ స్థానిక సంస్థల వర్గీకరణ	సంఖ్య	మచ్చుకు ఎంపిక చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు
నగరపాలక సంస్థలు	17	5
పురపాలక సంస్థలు *	77	8
నగర పంచాయతీలు	29	4
మొత్తము	**123**	**17**

* *ఎంపిక వర్గం -06, ప్రత్యేక వర్గం-07, మొదటి వర్గం-15, రెండో వర్గం-30, మూడో వర్గం-19*

ఆడిట్‌కు ఎంపిక చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు క్రింద పటంలో చూపించబడ్డాయి:



2.2.3 ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు

ఆడిట్ మరియు ఈ నివేదిక తయారీలో దిగువ తెలిపిన ప్రతులు, నియమాలు మరియు మార్గదర్శకాలను ప్రామాణికంగా తీసుకోవడమైంది:

- 2016 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక మరియు ఘన వ్యర్థాలు (నిర్వహణ మరియు హేండ్లింగ్) నియమాలు, 2016,
- నిర్మాణము మరియు కూల్చివేత (సి&డి) వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016,
- భారత ప్రభుత్వం జారీ చేసిన సేవ స్థాయి బెంచ్‌మార్కింగ్ (ఎస్ఎల్‌బి) మార్గదర్శకాలలో నిర్దేశించిన పనితీరు పారామితులు,
- ఘన వ్యర్థాల నిర్వహణపై కేంద్ర కాలుష్య నివారణా మండలి (సిపిసిబి), ఎస్‌పిసిబి, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలచే సమాయనుసారంగా జారీ చేయబడిన సూచనలు, మార్గదర్శకాలు, విధానాలు,
- భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన స్వచ్ఛ భారత్ మిషన్ మార్గదర్శకాలు,
- జాతీయ హరిత ట్రిబ్యునల్‌చే జారీ చేయబడిన ఉత్తర్వులు/మార్గదర్శకాలు.

2.2.4 ఆడిట్ పద్ధతి

2022 జూన్ 24న ప్రభుత్వము, పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకుల మరియు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులతో జరిగిన ప్రారంభ సమావేశంలో ఆడిట్ లక్ష్యాలు, ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు, పరిధి మరియు పద్ధతి వివరించబడ్డాయి. ఆడిట్ పద్ధతిలో పత్రాల విశ్లేషణ, ఆడిట్ విచారణలకు ప్రతిస్పందనలు, పట్టణ స్థానిక సంస్థల అధికారులతో కలిసి ప్రదేశాల ఉమ్మడి భౌతిక తనిఖీ, సాక్ష్యాల ఛాయా చిత్రాల సేకరణ కలిగి ఉన్నాయి. పురపాలక పరిపాలనా శాఖ కమీషనర్ మరియు సంచాలకులు, ఆ శాఖకు చెందిన మిగతా అధికారులతో 2023 జులై 21న ముగింపు సమావేశం జరిగింది. ఇందులో నివేదికలో పొందుపరచిన పరిశీలనల గురించి విపులంగా చర్చించడం జరిగింది. సంబంధిత శాఖ నుండి స్వీకరించిన ప్రత్యుత్తరాలు నివేదికలో తగిన విధంగా పొందుపరచడమైనది. ఇంకా, ఆడిట్ ఇచ్చిన సిఫార్సులను శాఖ అంగీకరించింది.

2.2.5 కృతజ్ఞతలు

పనితీరు ఆడిట్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మరియు ఎంపిక కాబడిన పట్టణ స్థానిక సంస్థలు అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియచేయడమైనది.

ఆడిట్ పరిశీలనలు

2.3 వ్యూహం మరియు ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సరం ఆలస్యంగా 2018 ఆగస్టులో రాష్ట్ర ప్రణాళికను రూపొందించినది. మచ్చుకు తనిఖీ చేసిన 17 పట్టణ స్థానిక సంస్థలలో ఐదింటిలో మాత్రమే ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలలోని నిబంధనలను పొందుపరుస్తూ ఉప చట్టాలను (2022 డిసెంబర్) తయారు చేశాయి. మచ్చుకు తనిఖీ చేసిన 17 పట్టణ స్థానిక సంస్థలలో ఐదింటిలో మాత్రమే వ్యర్థాలను శుద్ధి చేయటానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి అధికారాన్ని తెచ్చుకున్నాయి. పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను యోచించుటకు మరియు రూపొందించుటకు ఉత్పత్తి చేయబడే వ్యర్థాల పరిమాణం మరియు కూర్పు వాస్తవికంగా అంచనా వేయబడలేదు. బదులుగా, పట్టణ స్థానిక సంస్థలు తలసరి వ్యర్థాల ఉత్పత్తి పరంగా సాధారణ ధోరణిని అనుసరించాయి. సూచించిన పద్ధతిని అనుసరించకుండా డీపీఆర్‌లు తయారు చేయబడ్డాయి. 2022 నవంబర్ నాటికి ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాల కొరకు రాష్ట్ర వాటా ₹ 42.53 కోట్లు విడుదల కాలేదు.

2.3.1 ఘన వ్యర్థాల నిర్వహణలో పాలుపంచుకొంటున్న సంస్థలు

భారతదేశంలో ఘన వ్యర్థాల పాలన మరియు నిర్వహణ స్థూలంగా కేంద్రం, రాష్ట్రం మరియు పట్టణ స్థానిక సంస్థలు అనే మూడు స్థాయిలలో విభజించబడింది. గృహాలు, వ్యాపారాలు, పరిశ్రమలు, అనధికారిక సంస్థలైన ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జీఓలు), కమ్యూనిటీ ఆధారిత సంస్థలు (సీబీఓలు), స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీలు) వంటివి ఇతర వాటాదారులుగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క వివిధ దశలలో ఈ వాటాదారులందరి ప్రమేయం అవసరం. ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే వాటాదారుల పాత్రలు మరియు ప్రధాన బాధ్యతల జాబితా ***అనుబంధం-2.2*** లో ఇవ్వబడింది.

2.3.2 రాష్ట్ర వ్యూహం రూపకల్పన

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలలోని 11వ నియమం ప్రకారం, ఇన్‌చార్జ్-కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ, వ్యర్థాలను సేకరించేవారు, స్వయం-సహాయ మరియు వ్యర్థాల రంగంలో పనిచేస్తున్న ఇలాంటి సంఘాల ప్రతినిధులతో సహా అందరు వాటాదారులతో సంప్రదించి, ఘన వ్యర్థాల నిర్వహణపై జాతీయ విధానం మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క జాతీయ పట్టణ పారిశుద్ధ్య విధానానికి అనుగుణంగా, ఈ నియమాల అధిసూచన తేదీ నుండి ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో, అంటే, 2016 ఏప్రిల్ 08 లోపు రాష్ట్ర విధానాన్ని మరియు రాష్ట్రం కోసం ఘన వ్యర్థాల నిర్వహణ వ్యూహాన్ని సిద్ధం చేయవలసి ఉంది.

కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సరం ఆలస్యంగా 2018 ఆగస్టులో రాష్ట్ర విధానాన్ని రూపొందించింది. ఈ విధంగా, రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ సమస్యపై మరియు క్రమరహిత ఘన వ్యర్థాల నిర్వహణ విపత్తుపై అలసత్వాన్ని సూచిస్తూ, రాష్ట్ర విధానాన్ని తెలియజేయడంలో ఒక సంవత్సరం ఆలస్యం జరిగింది. ఇంకా, రాష్ట్రంలో పాలసీ మరియు ప్రత్యేక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యూహం యొక్క హద్దులు నిర్వచించబడలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగస్టు) భవిష్యత్తులో ఆచరణకు హామీ ఇచ్చింది.

2.3.2.1 పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక లేకపోవుట

పట్టణ స్థానిక సంస్థలు రాష్ట్ర విధాన అధిసూచన తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలోపు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 మరియు రాష్ట్ర ఘన వ్యర్థాల నిర్వహణ విధానానికి అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక[61]ను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత విభాగాలకు లేదా రాష్ట్ర ప్రభుత్వంచే అధికారం పొందిన ఏజెన్సీకి ఒక నకలును సమర్పించాలి. ఇంకా, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్ 2016 లోని 1.4.5.1 పేరా ప్రకారం, భవిష్యత్తులో వ్యర్థాల ఉత్పత్తి పరిమాణాలు మరియు కూర్పును అంచనా వేయటం పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేయటంలో చాలా కీలకం. కేంద్రం యొక్క స్వభావాన్ని బట్టి పురపాలక ఘన వ్యర్థాల శుద్ధి, చికిత్స లేదా తొలగింపు పథకాల కోసం సమాంతర ప్రణాళికలు సాధారణంగా 20–30 సంవత్సరాల వరకు పొడిగించబడతాయి.

ఐతే, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు ఆంధ్రప్రదేశ్ ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికలను రూపొందించలేదు. దీనివల్ల ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు ఒక క్రమబద్ధమైన విధానాన్ని అవలంబించే అవకాశాన్ని పట్టణ స్థానిక సంస్థలు కోల్పోయాయి. ఈ ప్రణాళికలు లేకపోవడం వలన, పట్టణ స్థానిక సంస్థలలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రణాళిక మరియు ఎంపిక చాలా వరకు, తగినంత నిధుల లభ్యత మరియు ఆవశ్యకత–ఆధారిత విశ్లేషణ లేకుండా కొనసాగింది.

కొన్ని పట్టణ స్థానిక సంస్థల్లో, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికల్లో పారిశుద్ధ్య ప్రణాళికలు కూడా కలిసి ఉన్నాయని ప్రభుత్వం (2023 ఆగష్టు) తెలియచేసింది. కానీ, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికలు పారిశుద్ధ్య ప్రణాళికలు కలిగి ఉన్నాయని సునిశ్చితం చేసేందుకు తగిన దస్త్రాలు సమర్పించలేదు.

2.3.2.2 ఉప – చట్టాలు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క నియమం 15 (ఇ), ఈ నియమాల అధిసూచన తేదీ నుండి ఒక సంవత్సరంలోపు (అనగా 2017 ఏప్రిల్ నాటికి) పట్టణ స్థానిక సంస్థలు ఈ నియమాల నిబంధనలను పొందుపరుస్తూ ఉప – చట్టాలను రూపొందించాలని మరియు సకాలంలో అమలు అయ్యేలా చూడాలని నిర్దేశించింది. మచ్చుకు తనిఖీ చేయబడిన 17 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఐదు[62] మాత్రమే ఈ నియమాల యొక్క నిబంధనలను పొందుపరుస్తూ ఉప – చట్టాలను (2022 డిసెంబర్) రూపొందించినట్లు ఆడిట్ గమనించింది.

ఉప–చట్టాలు తయారు చేయక పోవటం వలన వ్యర్థాల తొలగింపు, నిర్వహణలో సరైన దిశ లేక బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు పోగుపడిపోవడం, అపరిశుభ్రమైన పరిస్థితులు ఏర్పడడం మరియు సుందరీకరణ సమస్యలకు దారి తీస్తుంది. వ్యర్థాల నిర్వహణ కూడా అసమర్థత మరియు వనరుల వృధాకు దారితీసే అస్థిరమైన మరియు అసంఘటిత ప్రక్రియగా మారవచ్చు.

ఉప – చట్టాలు తయారు చేయుటకు శాఖ, పట్టణ స్థానిక సంస్థలకు దిశానిర్దేశం చేసిందని ప్రభుత్వం తెలియచేసింది (2023 ఆగష్టు).

మచ్చుకు తనిఖీ చేయబడిన 12 పట్టణ స్థానిక సంస్థలు సవివరమైన ఉప చట్టాలు లేకుండా మండలి తీర్మానాలు మాత్రమే చేయటం వలన, ఇచ్చిన ప్రత్యుత్తరం ఆమోదయోగ్యం కాదు.

61 అన్ని గృహాల నుండి వేరు చేయబడిన ఘన వ్యర్థాలను ఇంటింటి నుంచి సేకరించే ఏర్పాట్లు, స్వయం సహాయక సంఘాల ఏర్పాటును సులభతరం చేయడం, గుర్తింపు కార్డులను అందించడం మరియు ఆ తర్వాత వ్యర్థాలను ఇంటింటికి సేకరించడంతోపాటు అక్కడ ఘన వ్యర్థాల నిర్వహణలో విలీనాన్ని ప్రోత్సహించడం, ఎమ్ఆర్ఎఫ్ లేదా అనంతర నిల్వ సౌకర్యాల ఏర్పాటు, నిల్వలు నిలిపి ఉంచే ప్రదేశాలు మరియు ఉద్యానవనాలు మరియు ఉద్యానవ్యర్థాలను విడిగా శుద్ధి చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం; వేరు చేయబడిన బయో డిగ్రేడబుల్ వ్యర్థాలను సేంద్రీయ ఎరువుల కర్మాగారము మొదలగు సదుపాయాలతో శుద్ధి చేసే ఆవశ్యకతను అధ్యయనం చేయడం, జనాభా సాంద్రత, వాణిజ్య కార్యకలాపాలు, స్థానిక పరిస్థితిని అనుసరించి వీధులను ప్రతిరోజూ, లేదా రోజు విడిచి రోజు లేదా వారానికి రెండు సార్లు ఊడ్చే ప్రణాళికలను రూపొందించడం

62 కనిగిరి, మదనపల్లి, నెల్లిమర్ల, ఒంగోలు మరియు విజయనగరం

2.3.2.3 కాలుష్య నియంత్రణా మండలి నుండి అనుమతులు

ఒకవేళ, పారిశుద్ధ్య పోగుతో కలిపి ప్రతి రోజూ వచ్చే వ్యర్థాల పరిమాణం ఐదు మెట్రిక్ టన్నులు దాటితే, వ్యర్థాలను శుద్ధి, ప్రక్రియ లేదా నిర్మూలన వ్యవస్థలను ఏర్పాటు చేయటానికి, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 లోని నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి అనుమతులు పొందటానికి పట్టణ స్థానిక సంస్థలు తగిన చర్యలు చేపట్టాలి.

కానీ, మచ్చుకు తనిఖీ చేయబడిన 17 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఐదు[63] మాత్రమే వ్యర్థాలను శుద్ధి చేయటానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి అనుమతులు పొందినట్లు ఆడిట్ గుర్తించింది.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, వ్యర్థాల శుద్ధి ప్రాజెక్టులను ప్రభుత్వేతర సంస్థలకు అప్పగించిందనీ, వారు పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల శుద్ధి సాధనాల ఏర్పాటుకు సమర్థాధికారుల నుండి తగిన అనుమతులు మరియు పరిష్కారములు తెచ్చుకోవాలని ప్రభుత్వం తెలియచేసింది (2023 ఆగష్టు).

ఈ విధంగా, ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ, భవిష్యత్తులో ఆచరణకు హామీ ఇచ్చింది.

2.3.3 వ్యర్థాల పరిమాణీకరణ మరియు కూర్పు

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 లోని నిబంధన 1.4.3.3 ప్రకారం, ప్రతి పట్టణ స్థానిక సంస్థ పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలకు ప్రణాళికలను రచించడానికి మరియు రూపొందించడానికి, ఉత్పన్నమయ్యే వ్యర్థాల పరిమాణం మరియు కూర్పును అంచనా వేయాలి. పట్టణ స్థానిక సంస్థలో ఉత్పత్తి చేయబడిన పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ పరిమాణం మరియు కూర్పు వ్యర్థాల సేకరణ, ప్రక్రియను మరియు నిర్మూలన ఎంపికలకు అవలంబించాల్సిన పద్ధతులను నిర్ణయిస్తుంది. అవి జనాభా, జనాభా వివరాలు, నగరం లేదా పట్టణంలోని ప్రధాన కార్యకలాపాలు, ఆదాయ స్థాయి మరియు సామాజిక జీవనశైలిపై ఆధారపడి ఉంటాయి.

ఐతే, 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల ప్రణాళికలను రచించడానికి మరియు రూపొందించడానికి, ఉత్పన్నమయ్యే వ్యర్థాల పరిమాణం మరియు కూర్పును మచ్చుకు తనిఖీ[64] చేసిన ఏ పట్టణ స్థానిక సంస్థ అంచనా వేయలేదు. బదులుగా, పట్టణ స్థానిక సంస్థలు ఉత్పత్తి చేయబడిన వ్యర్థాలను, పురపాలక ఘన వ్యర్థాల కరదీపికకు అనుగుణంగా లేని తలసరి[65] వ్యర్థాల ఉత్పత్తి పరంగా సాధారణ ధోరణిలో లెక్కించాయి. తలసరి ఆధారిత విధానంలో వేయబడిన అంచనాలు తక్కువ విశ్వసనీయతతో ఉన్నాయని ఎస్ఎల్‌బీపై లఘుపుస్తకము[66] అభిప్రాయపడింది.

పట్టణ స్థానిక సంస్థలలో చర జనాభాతో సహా అంచనా వేయబడిన జనాభాను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా తలసరి వ్యర్థాల ఉత్పత్తి ఆధారంగా ఉత్పత్తి చేయబడిన వ్యర్థాల పరిమాణాన్ని అంచనా వేశామని ప్రభుత్వం (2023 ఆగష్టు) సమాధానం ఇచ్చింది. డీపీఆర్‌ల తయారీ సమయంలో, ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎమ్) సీపీహెచ్‌ఈఈఓ[67] మాన్యువల్ ప్రకారం త్రైమాసిక పద్ధతి ద్వారా ఘనవ్యర్థాల కూర్పు అంచనా వేయబడింది.

---

63 ఆదోని, మదనపల్లి, పుట్టపర్తి, తిరువూరు మరియు యలమంచిలి.

64 కర్నూలు నగర పాలక సంస్థ మరియు విజయవాడ నగర పాలక సంస్థ అంచనా వేయబడినదని ప్రత్యుత్తరం ఇచ్చినప్పటికీ, దానిని సమర్థించే పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

65 10 లక్షల కంటే ఎక్కువ జనాభా యొక్క తలసరి వ్యర్థాల ఉత్పత్తి 550 గ్రాములు; లక్ష నుండి 10 లక్షల జనాభా యొక్క తలసరి వ్యర్థాల ఉత్పత్తి 450 గ్రాములు మరియు లక్ష కంటే తక్కువ జనాభా యొక్క తలసరి వ్యర్థాల ఉత్పత్తి 350 గ్రాములు.

66 భారత ప్రభుత్వం యొక్క పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన సేవా స్థాయి బెంచ్‌మార్క్‌లపై కరదీపిక త్రైమాసిక సర్వేలు/నమూనాలు ఆధారంగా వ్యర్థ ఉత్పత్తి అంచనాలకు అత్యధిక స్థాయి ప్రాధాన్యతను ఇచ్చింది. గణాంకపరంగా ముఖ్యమైన మరియు ప్రాతినిధ్య సంఖ్య గల గృహాలు మరియు సంస్థల నమూనాలు మరియు వ్యర్థాల ఉత్పత్తిపై నగరం యొక్క పరిమాణం ఆధారంగా తలసరి వ్యర్థాల ఉత్పత్తి యొక్క అనుభావిక ప్రమాణాల ఆధారంగా అత్యల్ప స్థాయి అంచనాల విశ్వసనీయతను అందించింది.

67 కేంద్ర ప్రజా ఆరోగ్యం & వాతావరణ ఇంజనీరింగ్ సంస్థ

ఇంకా, పట్టణ స్థానిక సంస్థల డీపీఆర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ పరిమాణం మరియు కూర్పును పరిగణనలోకి తీసుకుని వివిధ పట్టణ స్థానిక సంస్థలలో ప్రాసెసింగ్ ప్లాంట్లు స్థాపించినట్లు ప్రభుత్వం పేర్కొంది. వ్యర్థాల నుండి విద్యుత్, బయో–సీఎన్‌జీ వంటి కొన్ని ప్రాజెక్టుల కోసం పట్టణ స్థానిక సంస్థల సమూహీకరణ కూడా ఆ పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాల పరిమాణం ఆధారంగా నిర్వహించబడింది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు జనాభా పరంగా తలసరి వ్యర్థ ఉత్పత్తిని సాధారణ ధోరణిలోనూ, వ్యర్థాల నమూనా మరియు నమూనా యొక్క తరచుదనం ఆధారంగానూ వ్యర్థ ఉత్పత్తిని అంచనా వేసినందువలన ప్రత్యుత్తరం ఆమోదయోగ్యం కాదు. తలసరి ప్రాతిపదికన దాని మూల్యాంకనం ఆధారంగా వ్యర్థాల ఉత్పత్తిని అంచనా వేయడం వలన, ఉత్పత్తి చేయబడిన వ్యర్థాల యొక్క అసలైన మొత్తాన్ని ఎక్కువగా అంచనా వేయడానికి లేదా తక్కువ అంచనా వేయడానికి దారితీయవచ్చు, దీని ఫలితంగా వ్యర్థ పదార్థాల నిర్వహణకు యుక్తమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపు జరగకుండా పోతుంది.

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను యోచించుటకు మరియు రూపొందించుటకు ఉత్పత్తి చేయబడే వ్యర్థాల పరిమాణం మరియు కూర్పు వాస్తవికంగా అంచనా వేయబడలేదు. బదులుగా, పట్టణ స్థానిక సంస్థలు తలసరి వ్యర్థాల ఉత్పత్తి పరంగా సాధారణ ధోరణిని అనుసరించాయి.

2.3.4 ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు

భారత ప్రభుత్వం 2014 అక్టోబర్‌లో స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ యొక్క ప్రధాన పథకాన్ని ప్రారంభించింది. దాని ఆరు అంశాలలో ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఒకటి. పట్టణ స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి నగరంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను(డీపీఆర్‌లు) సిద్ధం చేయాల్సి ఉంటుంది. వ్యర్థాల వర్గీకరణ, వివిధ తరగతుల ఉత్పత్తిదారుల ద్వారా ఉత్పత్తయ్యే వ్యర్థాలను అంచనా వేయడం, వ్యర్థాలను తగ్గించడం మరియు వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం, వ్యర్థాల బదిలీ స్టేషన్‌లు (జీటీఎస్‌లు), వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ కేంద్రాలు, దహనం, శుద్ధి మరియు నిర్మూలన; మరియు పారిశుద్ధ్య వ్యర్థాల భూస్థాపన ప్రదేశాలు మొదలైనవాటి కొరకు డీపీఆర్‌లు తయారు చేయబడతాయి.

2.3.4.1 ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు డీపీఆర్‌లను అమలు చేయకపోవటం

స్వచ్ఛ భారత్ మిషన్ మార్గదర్శకాలు ప్రభుత్వేతర లేదా ప్రభుత్వ ఏజెన్సీలను సంక్షిప్త సూచీ చేయడం/గుర్తించడం ద్వారా ఘన వ్యర్థాల నిర్వహణ కోసం త్వరగా డీపీఆర్‌లను సిద్ధం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను చేయిపట్టి నడిపించవచ్చని నిర్దేశించాయి. చిన్న నగరాలు ప్రభుత్వేతర పెట్టుబడులను ఆకర్షించడానికి ఆచరణీయ సంస్థలుగా మారడానికి సమూహాలుగా ఏర్పడవచ్చు. ఎస్ఏసీ, ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా 110 పట్టణ స్థానిక సంస్థల కోసం డీపీఆర్‌లను తయారు చేసే పనిని ఐదు[68] ఏజెన్సీలకు అప్పగించింది. స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద (2015) ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి హైపవర్ కమిటీ (2015 మే) ఘన వ్యర్థాల నిర్వహణ అమలుకు ₹ 1,087.98 కోట్ల అంచనా ప్రాజెక్ట్ వ్యయంతో ఫేజ్–I కింద 40 పట్టణ స్థానిక సంస్థల కోసం ఏజెన్సీలు రూపొందించిన డీపీఆర్‌లను 2016 ఆగష్టులో ఆమోదించింది. ఫేజ్–II కింద ₹ 818.83 కోట్ల అంచనా వ్యయంతో మిగిలిన 70 పట్టణ స్థానిక సంస్థల కోసం తయారు చేసిన డీపీఆర్‌లు 2016 నవంబర్‌లో ఆమోదించబడ్డాయి.

గత ఆరేళ్లుగా డీపీఆర్‌ల అమలుకు లేదా ప్రాజెక్టుల వ్యయానికి అవసరమైన నిధులను అందించటానికి ఎస్ఏసీ చర్యలు ప్రారంభించలేదని గమనించడమైనది. డీపీఆర్‌ల తయారీ గురించి తమకు తెలియదని మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు పేర్కొన్నాయి. అందువల్ల, సంబంధిత పట్టణ స్థానిక సంస్థలు డీపీఆర్‌ల తయారీలో పాల్గొనలేదని మరియు ఆమోదించబడిన డీపీఆర్‌లను అమలు కోసం పట్టణ స్థానిక సంస్థలకు ఎస్ఏసీ పంపలేదని స్పష్టమవుతోంది.

---

68 ఎం/ఎస్ ఫీడ్బ్యాక్ ఇన్ఫ్రా, ఎం/ఎస్ దారాషా&పీబీఎస్ కన్సల్టెన్సీ, టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్ లిమిటెడ్, ఐపీఈ గ్లోబల్ మరియు ఐఎల్&ఎఫ్ఎస్

రాష్ట్రంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రాజెక్ట్ వ్యయం తయారు చేయబడిన డీపీఆర్‌ల ఆధారంగా అంచనా వేయబడిందనీ, ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క భాగమైన స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కింద నిధుల మంజూరు కోసం ఎస్‌హెచ్‌పీసీ ఆమోదంతో భారత ప్రభుత్వానికి సమర్పించబడినదని, ప్రభుత్వం (2023 ఆగస్టు) ప్రత్యుత్తరం ఇచ్చింది. పట్టణ స్థానిక సంస్థల ద్వారా డీపీఆర్‌ల అవగాహనకు సంబంధించి, పట్టణ స్థానిక సంస్థలతో సంప్రదింపులు జరిపి క్షేత్ర స్థాయి పర్యటనలను నిర్వహించడం ద్వారా నిమగ్నమై ఉన్న ఏజెన్సీలు డీపీఆర్‌లను సిద్ధం చేశాయి. సిద్ధం చేసిన డీపీఆర్‌లను ఎస్ఏసీ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి పట్టణ స్థానిక సంస్థలకు తెలియజేశారని కూడా తెలిపింది.

ఎస్‌హెచ్‌పీసీ యొక్క మినిట్స్ ప్రకారం, 110 పట్టణ స్థానిక సంస్థల కోసం మొత్తం ప్రాజెక్ట్ వ్యయం ₹ 1,906.81 కోట్లకు గానూ, ఎస్‌హెచ్‌పీసీ ₹ 329.20 కోట్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద మొత్తం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని ప్రతిపాదించింది. మిగిలిన నిధులు ₹ 1,577.61 కోట్ల అవసరాలు ఏ మార్గంలో తీరుతాయో అందించిన రికార్డుల నుండి తెలియరాలేదు.

ఐతే, ఎస్ఏసీ వెబ్ సైట్‌లో డీపీఆర్‌లు అందుబాటులో లేవని గమనించడమైనది. ఆమోదించబడిన డీపీఆర్‌ల వివరాలు పట్టణ స్థానిక సంస్థలకు తెలియచేయబడ్డాయని ధ్రువపరచే పత్రాలు అందించలేదు. అందువలన, ప్రత్యుత్తరం సరిచూడబడలేదు.

ఆవిధంగా, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం డీపీఆర్‌లను అమలు చేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాల ఆధారితంగా లేవని స్పష్టంగా తెలుస్తుంది.

2.3.4.2 డీపీఆర్‌ల తయారీలో ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్‌ను అనుసరించక పోవటం

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక[69] దీర్ఘకాలిక ప్రణాళిక కోసం, నిర్దిష్ట తరగతి ఉత్పత్తిదారుల ద్వారా పారవేయబడిన వ్యర్థాల సగటు మొత్తాన్ని అనేక నమూనాల సగటు సమాచారం ద్వారా మాత్రమే అంచనా వేయవచ్చు. ఈ నమూనాలను పట్టణ స్థానిక సంస్థ అధికార పరిధిలోని బహుళ ప్రాతినిధ్య ప్రదేశాలలో, మూడు ప్రధాన కాలాలైన వేసవి, శీతా మరియు వర్షాకాలాల్లో, ప్రతి కాలంలో ఏడు రోజుల పాటు నిరంతరంగా సేకరించాలి. ఏడు రోజుల వ్యవధిలో వ్యర్థాల బరువు మరియు సగటును కలిపి లెక్కించాలి. ఈ పరిమాణాలను మొత్తం పట్టణ స్థానిక సంస్థలకి వర్తింపచేసి, తదనుగుణంగా తలసరి ఉత్పత్తిని అంచనా వేయాలి.

అంతేకాక, స్వల్పకాలిక ప్రణాళిక ప్రయోజనం కోసం, అల్ప, మధ్య మరియు అధిక-ఆదాయ వర్గాల కుటుంబాలు; వాణిజ్య సంస్థలు; సంస్థాగత ఉత్పత్తిదార్లు; ఆసుపత్రులు మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థలు; చిన్న మరియు మధ్య తరహా సంస్థలు; హోటళ్ళు; ఫంక్షన్ హాళ్లు; కూరగాయల మార్కెట్లు; క్రీడా సముదాయాలు లేదా కేంద్రాలు; ప్రార్థనా స్థలాలు (ఆలయాలు, మసీదులు మొదలైనవి); మరియు ఇతర ముఖ్యమైన ప్రతినిధి సమూహాల నమూనాలను కలిగి ఉండాలి. ఐతే, డీపీఆర్‌లలో ఏదీ, పట్టణాల పరిధిలోని వ్యర్థాల ఉత్పత్తిలో, ప్రార్థనా స్థలాలు, పారిశ్రామిక భవనాలు మొదలైన భవనాల నుండి అయ్యే ఘన వ్యర్థాల ఉత్పత్తిని చేర్చలేదు. ఇది లోపభూయిష్టమైన డీపీఆర్‌ల తయారీని సూచిస్తోంది. ఈ విధంగా, నిర్దేశించిన పద్ధతిని పాటించకుండా డీపీఆర్‌లు తయారు చేయబడ్డాయి.

ప్రతి పట్టణ స్థానిక సంస్థలో ఉత్పత్తయ్యే వ్యర్థాల పరిమాణాన్ని, సంబంధిత పట్టణ స్థానిక సంస్థలో తలసరి వ్యర్థాల ఉత్పత్తి ఆధారంగా మరియు పట్టణ స్థానిక సంస్థ యొక్క తాత్కాలిక జనాభాతో సహా అంచనా వేసిన జనాభాను పరిగణనలోకి తీసుకొని అంచనా వేయబడిందని ప్రభుత్వం (2023 ఆగస్టు) సమాధానం ఇచ్చింది. ఐతే, మచ్చుకు తనిఖీ చేయబడిన 17 పట్టణ స్థానిక సంస్థలలో, తాత్కాలిక జనాభా కేవలం నాలుగు[70] పట్టణ స్థానిక సంస్థలలో మాత్రమే పరిగణించబడినదని గమనించడమైనది.

69 సెక్షన్ 1.4.3.3.1, ఘన వ్యర్థాల నిర్వహణా కరదీపిక, 2016

70 నరసరావుపేట, తెనాలి, తిరువూరు మరియు విజయవాడ

ఆవిధంగా, వారి అవసరాలకు పట్టణ స్థానిక సంస్థల ప్రమేయం లేకుండా డీపీఆర్‌లను తయారు చేయడం, పట్టణ స్థానిక సంస్థలకు సిద్ధం చేసిన డీపీఆర్‌లను తెలియజేయకపోవడం మరియు డీపీఆర్‌లను తయారు చేసేటప్పుడు ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్‌కు కట్టుబడి ఉండకపోవడం, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రాజెక్ట్‌ల అమలులో స్పష్టత మరియు ప్రాధాన్యత లేకపోవడాన్ని సూచిస్తున్నాయి.

2.3.5 స్వచ్ఛ భారత్ మిషన్ నిధుల నిరుపయోగం

2015-21 కాలంలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల వినియోగం కోసం ప్రభుత్వం నుండి స్వచ్ఛ భారత్ మిషన్ 1.0 కింద ₹ 419.38[71] కోట్ల మొత్తాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అందుకుంది. ఇందులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ₹ 341.95 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయగా, ₹ 54.97 కోట్లు, 2022 మార్చి నాటికి ఉపయోగించబడలేదు.

ఇంకా, స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద, భారత ప్రభుత్వం 2021-22లో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్ట్‌ల కోసం ₹ 63.86 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విడుదల చేయగా, భారత ప్రభుత్వ మార్గదర్శకాలలో పేర్కొన్న 40 రోజుల నిర్దేశిత వ్యవధిని ఉల్లంఘించి 155 రోజుల ఆలస్యంతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కి నిధులు విడుదల చేయబడ్డాయి. అంతేకాక, రాష్ట్ర వాటా ₹ 42.53 కోట్లు 2022 నవంబర్ నాటికి విడుదల కాలేదు.

₹ 54.97 కోట్లుగా చూపబడిన మిగిలిన మొత్తాన్ని ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల కోసం ఉపయోగించామని ప్రభుత్వం (2023 ఆగష్టు) ప్రత్యుత్తరం ఇచ్చింది. ఐతే, నిధుల వినియోగాన్ని నిర్ధారించడానికి సంబంధిత పత్రాలు సమర్పించలేదు.

2.3.6 సిఫార్సులు

1. *వ్యర్థాల నిర్వహణ సమగ్ర ప్రణాళిక డీపీఆర్‌లను అన్ని పట్టణ స్థానిక సంస్థలు సిద్ధం చేసేలా ప్రభుత్వం నిర్ధారించుకోవాలి.*
2. *పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయ్యే వ్యర్థాల పరిమాణాన్ని మరియు కూర్పును అంచనా వేయడానికి ప్రభుత్వం వారి స్థానిక అవసరాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికలను రూపొందించేలా శాఖని ఆదేశించాలి.*

71 భారత ప్రభుత్వ వాటా: ₹ 308.54 కోట్లు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా: ₹ 110.84 కోట్లు

2.4 వ్యర్థాల విభజన, సేకరణ, రవాణా మరియు నిర్వహణ ప్రక్రియ

శాఖ ప్రకటించుకున్నట్లు మూలం వద్ద వ్యర్థాల విభజన 100 శాతం కాకుండా 75 శాతం మాత్రమే ఉంది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో రాజమహేంద్రవరం మరియు విజయవాడ నగర పాలక సంస్థలలో తప్ప ఎక్కడా హానికారక గృహ వ్యర్థాల విభజన జరగలేదు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, మూలం వద్ద విభజన చేయబడిన వ్యర్థాల సేకరణ జరిగిన తర్వాత, రవాణా సమయంలో వ్యర్థాలు కలిసిపోయి, నిల్వ ప్రదేశాలలో మిశ్రమ వ్యర్థంగా పోగు చేయబడుతూ ఉంది. తత్ఫలితంగా, మూలం వద్ద విభజన అనే లక్ష్యము వీగిపోయింది. మచ్చుకు తనిఖీ చేయబడిన రెండు పట్టణ స్థానిక సంస్థలు జంగారెడ్డిగూడెం మరియు భీమవరంలలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలకు విరుద్ధంగా వ్యర్థాలను నీటి వనరులలో పారవేస్తున్నారు. ఘన వ్యర్థాల నిర్వహణలో పాలుపంచుకుంటున్న అందరు శ్రామికులకు వ్యక్తిగత రక్షణ సాధనాలు అందించలేదు. ఒంగోలు నగరపాలక సంస్థ మరియు తెనాలి పురపాలక సంస్థలలో వ్యర్థాలను బహిరంగంగా కాల్చే సంఘటనలు గుర్తించబడ్డాయి. రాష్ట్ర విధానము తెలిపిన తేదీ నుండి నాలుగు సంవత్సరాలు గడచిన తర్వాత కూడా, 2022 నవంబర్ నాటికి, ప్రాంతీయ ఉమ్మడి పారిశుద్ధ్య భూస్థాపన ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి ఆవశ్యకతాధారిత అంచనా అధ్యయనాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేపట్టలేదు. పారంపర్యంగా వ్యర్థాలను తొలగించే పనులకు కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులను అందించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయలేదు. ఫలితంగా, 85.89 లక్షల టన్నుల పారంపరిక వ్యర్థాల తొలగింపు పనులు మొదలు కాలేదు.

2.4.1 ఘన వ్యర్థాల విభజన

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 వ్యర్థాల విభజనకు సంబంధించి విభాజన మరియు ఘన వ్యర్థాల వివిధ అంశాలైన జీవ విచ్ఛిన్నకర వ్యర్థాలు[72], జీవ విచ్ఛిన్నకేతర వ్యర్థాలు[73], హానికర గృహ వ్యర్థాలు మరియు సీ&డీ వ్యర్థాలుగా విడిగా నిల్వ చేయుటను నిర్వచించింది. మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడం, వ్యర్థాలు తక్కువగా కలుషితమవుతూ, తదుపరి శుద్ధి కోసం, సేకరించి రవాణా చేయడాన్ని సునిశ్చితం చేస్తుంది.

2.4.1.1 గృహ స్థాయి/మూలం వద్ద వ్యర్థాల విభజన

ఘన వ్యర్థాల నిర్వహన మాన్యువల్‌లోని పేరా 2.2.1 ప్రకారం, వ్యర్థాల ఉత్పత్తిదారులు తమ ద్వారా ఉత్పత్తయ్యే వ్యర్థాలను మూడు వేర్వేరు రకాలుగా విభజించి, వాటిని జీవ విచ్ఛిననన్నకర, జీవ విచ్ఛిన్నకరేతర మరియు ప్రమాదకర గృహ వ్యర్థాలను తగిన డబ్బాల్లో నిల్వ చేసి, స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలు లేదా అధిసూచనల ప్రకారం వ్యర్థాలను అధికారికంగా సేకరించేవారు లేదా ఏరుకునేవారికి అప్పగించాలి. ఘన వ్యర్థాల నిర్వహణని నాలుగు గ్రూపులుగా అనగా సేంద్రీయ, అకర్బన, పునర్వినియోగపరచదగిన మరియు ప్రమాదకర వ్యర్థాలుగా విభజించే ప్రక్రియను విభజన అనేది సూచిస్తుంది. ఇది వ్యర్థాల యొక్క వివిధ భాగాలను పునర్వినియోగం, పునరుపయోగం, నిర్వహణ ప్రక్రియ మరియు శాస్త్రీయంగా నిర్మూలించేందుకు వీలు కల్పిస్తుంది కనుక ఇది ఒక క్లిష్టమైన అవసరం.

వ్యర్థాలను సక్రమంగా విభజించడమనేది, దాన్ని శాస్త్రీయంగా నిర్మూలించడం కోసం మెరుగైన ఐచ్ఛికాలు మరియు అవకాశాలకు దారి తీస్తుంది. వ్యర్థాల విభజన 100 శాతం ఉందని శాఖ పేర్కొంది.

72 వ్యవసాయిక మరియు పాడి పరిశ్రమ వ్యర్థాలతో కూడిన

73 పునరుపయోగించగల వ్యర్థాలు, పునరుపయోగించలేని మండే స్వభావం కల వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలతో కలిసి

ఐతే, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, **పట్టిక –2.4** లో వివరించిన విధంగా మూలం వద్ద వ్యర్థాల విభజన 2017-18 నుండి 2021-22 మధ్య గల కాలంలో 66 శాతం నుండి 82 శాతం వరకూ మారినట్లు గమనించడమైనది.

పట్టిక –2.4: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల ఉత్పత్తి మరియు విభజన వివరాలు

(టీపీడీలలో)

సంవత్సరం	ఉత్పత్తయిన వ్యర్థం	విభజించబడిన వ్యర్థం	విభజన శాతం
2017-18	1,500	994	66
2018-19	1,533	1,134	74
2019-20	1,589	1,178	74
2020-21	1,574	1,192	76
2021-22	1,662	1,367	82
మొత్తము	7,858	5,865	75

మూలం : మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు అందచేసిన సమాచారం

పట్టణ స్థానిక సంస్థలకు అవసరమైన సూచనలు జారీ చేయబడ్డాయనీ మరియు వ్యర్థాల నిర్వహణ నియమాలపై అవగాహన తీసుకురావడానికి మున్సిపల్ కమిషనర్లతో ప్రాంతీయ స్థాయి సమావేశాలు కూడా నిర్వహించబడ్డాయని ప్రభుత్వం (2023 ఆగష్టు) ప్రత్యుత్తరం ఇచ్చింది. 2022 డిసెంబర్‌లో సమాచార శిక్షణ మరియు ప్రసార (ఐఈసీ) కార్యకలాపాలు ముమ్మరంగా నిర్వహించబడ్డాయి, 1.2 కోట్ల వ్యర్థాల డబ్బాలు పంపిణీ చేయబడ్డాయి మరియు మూలాల వద్ద విభజన 98 శాతానికి పైగా చేరుకుందని ప్రభుత్వం పేర్కొంది (2023 ఆగష్టు).

2.4.1.2 వ్యర్థాల విభజనలో సామాజిక భాగస్వామ్యం లేకపోవడం

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక 2016 యొక్క పేరా 2.2.2 ప్రకారం, ప్రజలు వ్యర్థాల విభజనలో పూర్తిగా ఆచరణను అవలంబించే వరకు పట్టణ స్థానిక సంస్థలు సిబ్బంది నివాసితుల సంక్షేమ సంఘాలు (ఆర్‌డబ్ల్యూఏలు), సీబీఓలు, ఎన్‌జీఓలు, ఎస్‌హెచ్‌జీలు, వాణిజ్య సంఘాలు మరియు ఇతర వాటాదారుల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని సిఫార్సు చేయబడింది. ఐతే, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాలను సేకరించడం మరియు వేరు చేయడంలో ఎస్‌హెచ్‌జీల వంటి సామాజిక సంఘాలను అంతర్భాగము చేయలేదని గమనించబడింది.

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడం గురించి అవగాహన కల్పించేందుకు స్థానిక ఆర్‌డబ్ల్యూఏలు మరియు ఎన్‌జీఓలతో సమావేశాలు నిర్వహించినట్లు 17 మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో పదకొండు పేర్కొన్నాయి. ఐతే, ఆడిట్‌కు ఎలాంటి పత్రాల రూపంలో ఋజువులను అంటే సమావేశ వివరాలు మరియు చర్చనీయాంశాల జాబితా మొదలైనవి అందించబడలేదు. సమావేశాలను నిర్వహించడంలో వైఫల్యం ఫలితంగా పట్టణ స్థానిక సంస్థలచే వ్యర్థాలను వేరు చేయడంలో సామాజిక భాగస్వామ్యం లోపించింది.

ఆడిట్ పూర్తయిన తర్వాత 2022 డిసెంబర్ యొక్క వారం వారీ కార్యాచరణ ప్రణాళికలో, ఎస్‌హెచ్‌జీలు, ఆర్‌డబ్ల్యూఏలు, వర్తక సంఘాలు, వాణిజ్య మండలి మొదలైన వాటితో 4,158 సమావేశాలు నిర్వహించబడి, దాదాపు 1,73,000 మంది వాటాదారులు అవగాహన సమావేశాలలో పాల్గొన్నారని ప్రభుత్వం (2023 ఆగష్టు) సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను అంగీకరిస్తూ, నివాసితుల సంక్షేమ సంఘాలు, ఎన్‌జీఓలు, ఎస్‌హెచ్‌జీలు & ఇతర వాటాదారులతో సమావేశాల నిర్వహణ వివరాలు నమోదు చేసి ఉంచాలని పట్టణ స్థానిక సంస్థలకు సూచిస్తామని పేర్కొంది.

2.4.1.3 హానికారక గృహ వ్యర్థాలను వేరు చేయకపోవడం

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 మరియు ఎన్‌జీటీ నిర్దేశం సంఖ్య 17లోని పేరా 7.1 ప్రకారం, హానికరమైన భౌతిక మరియు రసాయన లక్షణాలు లేదా జీవ లక్షణాల కారణంగా ప్రమాదకర గృహ వ్యర్థాలకు[74] ప్రత్యేక నిర్వహణ మరియు నిర్మూలన అవసరం. అందువల్ల, అటువంటి వ్యర్థాలను సరిగ్గా వేరుచేయడం చాలా అవసరం.

రాజమహేంద్రవరం, విజయవాడ నగర పాలక సంస్థలలో తప్ప మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ప్రమాదకర గృహ వ్యర్థాల విభజన జరగలేదని ఆడిట్ గమనించింది. ప్రమాదకర గృహ వ్యర్థాలను వేరు చేయకపోవడం వల్ల కలిగే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించలేదని ఇది సూచిస్తుంది. బదులుగా, కలుషితమైన మిశ్రమ వ్యర్థాలను మాత్రమే సేకరించి నిల్వ ప్రదేశాలకు రవాణా చేస్తున్నారు, ఇది దీర్ఘకాలంలో ప్రజారోగ్యం మరియు పర్యావరణంపై ప్రభావం చూపుతుంది.

76 పట్టణ స్థానిక సంస్థలలో వేరు చేయబడిన పొడి, తడి మరియు ప్రమాదకర గృహ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేక గదులు కల ఆటో టిప్పర్‌లను మోహరించినట్లు ప్రభుత్వం ప్రత్యుత్తరం ఇచ్చింది (2023 ఆగష్టు). ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను అంగీకరిస్తూ, భవిష్యత్తులో అమలుకు హామీ ఇచ్చింది.

2.4.1.4 పారిశుద్ధ్య వ్యర్థాలను వేరు చేయకపోవడం

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016లోని పేరా 2.2.1 ప్రకారం, గృహాల ద్వారా ఉత్పన్నమయ్యే పారిశుద్ధ్య (శానిటరీ) వ్యర్థాలను పాత వార్తాపత్రిక/సంచులలో చుట్టి, వ్యర్థాలను సేకరించేవారికి విడిగా అప్పగించాలి.

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో మినహా, మచ్చుకు తనిఖీ చేయబడిన ఏ పట్టణ స్థానిక సంస్థలోనూ, మాన్యువల్ ప్రకారం అవసరమైన విధంగా పారిశుద్ధ్య వ్యర్థాలను వేరు చేయడం మరియు పారవేయడం గురించి నొక్కిచెప్పలేదని ఆడిట్ గమనించింది.

ప్రభుత్వం (2023 ఆగష్టు) పరిశీలనను అంగీకరిస్తూ, భవిష్యత్తులో అమలుకు హామీ ఇచ్చింది.

2.4.1.5 నిరుపయోగంగా ఉంచబడిన స్వయంచాలక వ్యర్థాల విభజన యంత్రము

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎమ్‌సీ) ₹ 30.15 లక్షల వ్యయంతో లూథర్‌గిరిలోని నిల్వ ప్రదేశంలో యాంత్రిక శక్తితో పనిచేసే స్వయంచాలక మిశ్రమ పురపాలక వ్యర్థాల విభజన యంత్రమును ఖరీదు చేసి, ఏర్పాటు చేసింది (2021 మార్చి). ఐతే, సంయుక్త భౌతిక పరిశీలన (జేపీవీ) సమయంలో, యంత్రం అనుకున్న ప్రయోజనం కోసం ఉపయోగించబడటం లేదని ఆడిట్ గుర్తించింది (2022 ఆగష్టు). రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ (2022 సెప్టెంబర్) బదులిస్తూ, వాడుక & నిర్వహణ (ఓ & ఎమ్) ఏజెన్సీ, నిర్వహణ పనులకు హాజరు కానందున, గత మూడు నెలలుగా యంత్రం నిరుపయోగంగా ఉందని తెలియచేసింది. ఆ విధంగా, స్వయంచాలక వ్యర్థాల విభజన యంత్రము సేకరణపై చేసిన ₹ 30.15 లక్షల ఖర్చు నిష్ఫలమైంది.

చిత్రం 2.1: రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో, లూథర్‌గిరివద్ద నిల్వ ప్రదేశంలో నిరుపయోగంగా పడి ఉన్న యంత్రము

[74] ఫ్లోరోసెంట్ ట్యూబ్‌లు, బల్బులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిరంజిలు, గడువు ముగిసిన మందులు మరియు అలాంటి అనుబంధ వస్తువులు

మరమ్మతులు చేపట్టామని, యంత్రం ఇప్పుడు పని చేసే స్థితిలో ఉందని ప్రభుత్వం బదులిచ్చింది (2023 ఆగష్టు). ఇంకా, అవసరమైనప్పుడు మరియు కార్మికుల లభ్యత ఉన్నప్పుడూ, మిశ్రమ వ్యర్థాలను వేరు చేయడానికి, కన్వేయర్ (వాహకం)ను ఉపయోగిస్తున్నట్లు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ వారు సమాధానమిచ్చారు.

విభజన అనేది రోజువారీ కార్యకలాపం కాబట్టి ప్రత్యుత్తరం ఆమోదయోగ్యం కాదు కాబట్టి యంత్రాన్ని ఉద్దేశించిన ప్రయోజనం కోసం సమర్థవంతంగా ఉపయోగించుకునేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవడం అవసరం.

2.4.2 ఘన వ్యర్థాల సేకరణ

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక లోని పేరా 2.3 ప్రకారం, వేరు చేయబడిన వ్యర్థాల సేకరణ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ యొక్క రెండవ చరణం. ఘన వ్యర్థాల సేకరణ పట్టణ స్థానిక సంస్థల బాధ్యత. మూలం వద్ద నిల్వ చేయబడిన వ్యర్థాలను ఒలకబోయకుండా సక్రమంగా సేకరిస్తున్నట్లు నిర్ధారించడానికి వ్యర్థ సేకరణ వ్యవస్థ అవసరం మరియు ఇది వీధులు, కాలువలు, నీటి వనరులు మొదలైన వాటిపై పారవేయకూడదు. అసమర్థమైన వ్యర్థాల సేకరణ, దుర్వాసన మరియు పరిసరాల కారణంగా పట్టణ ప్రాంతాల సుందరీకరణను పాడు చేస్తుంది, తద్వారా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతుంది.

2.4.2.1 ఇళ్ల నుండి ఘన వ్యర్థాల సేకరణ

అన్ని పట్టణ స్థానిక సంస్థలు 100 శాతం ఘన వ్యర్థాలను సేకరించాయని పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు (2022 నవంబర్) పేర్కొన్నారు. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల నుండి పొందిన, 2017–18 నుండి 2021–22 మధ్య కాలంలో ఉత్పత్తి చేయబడిన మరియు సేకరించిన వ్యర్థాల వివరాలు **పట్టిక – 2.5** లో సూచించబడ్డాయి.

పట్టిక –2.5: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో 2017–18 నుండి 2021–22 మధ్య కాలంలో ఉత్పత్తి చేయబడిన మరియు సేకరించిన వ్యర్థాల వివరాలు

(టీపీడీలలో)

సంవత్సరం	2017–18	2018–19	2019–20	2020–21	2021–22	మొత్తం
ఉత్పత్తయిన వ్యర్థం	1,500	1,533	1,589	1,574	1,662	**7,858**
సేకరించబడిన వ్యర్థం	1,450	1,496	1,561	1,550	1,645	**7,702**

మూలం : *మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు అందచేసిన సమాచారం*

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయ్యే వ్యర్థాల నుండి సేకరించిన వ్యర్థాలు 98.01 శాతం కాబట్టి, వ్యర్థాలను 100 శాతం సేకరించామన్న పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు యొక్క ప్రకటన ఆమోదయోగ్యం కాదు.

ప్రభుత్వం (2023 ఆగష్టు) పరిశీలనను అంగీకరిస్తూ, భవిష్యత్తులో అమలుకు హామీ ఇచ్చింది.

2.4.2.2 మూలముల వద్ద కుండీల ద్వారా వ్యర్థాల విభజన

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 లోని పేరా 2.2.1.2.1 ప్రకారం, పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు మరియు ప్రమాదకర గృహ వ్యర్థాలను, గృహ స్థాయిలో తగిన సామర్థ్యం మరియు రంగు కలిగిన ప్రత్యేక వ్యర్థాల డబ్బాలలో నిల్వ చేయాలి. వ్యర్థాల డబ్బాల రంగు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం ఉండాలి; తడి వ్యర్థాలను కప్పబడిన ఆకుపచ్చ డబ్బాలో మరియు పొడి వ్యర్థాలను కప్పబడిన తెల్లటి డబ్బాలో ఉంచాలి.

మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడాన్ని ప్రోత్సహించేందుకు పట్టణ స్థానిక సంస్థలు ₹ 80.17 కోట్ల వ్యయంతో 1,20,73,519 డబ్బాలను సేకరించాయి (2022 డిసెంబర్). రాష్ట్రంలోని 43,62,318 కుటుంబాలకు (100 శాతం) కొనుగోలు చేసిన డబ్బాలను పంపిణీ చేసినట్లు శాఖ పేర్కొంది.

ఐతే, 10,27,406 గృహాలకు 30,82,218 డబ్బాల అవసరానికి గానూ మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు 27,45,318 డబ్బాలను పంపిణీ చేసినట్లు ఆడిట్ గమనించడమైనది.

ఈ విధంగా, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో డబ్బాల పంపిణీ 89 శాతం మాత్రమే చూపబడినందువలన, 100 శాతం జరిగిందనే శాఖ వారి వాదన, ఆడిట్ పరిశీలనకు విరుద్ధంగా ఉంది. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో గృహాలకు పంపిణీ చేయబడిన మూడు రంగుల డబ్బాల సరఫరా వివరాలు ***అనుబంధం-2.3*** లో ఇవ్వబడ్డాయి.

అంతేకాక, మదనపల్లి మున్సిపాలిటీ 35,414 గృహాలకు 1,06,242 డబ్బాలు అవసరానికి గానూ 28,875 డబ్బాలను కొనుగోలు చేసింది. కానీ, ఈ డబ్బాలను గృహాలకు పంపిణీ చేయలేదు. మదనపల్లి పురపాలక సంస్థలో పంపిణీ చేసేందుకు సేకరించిన డబ్బాలు అన్ని ఇళ్లకు సరిపోకపోవడంతో, ఇళ్లకు పంపిణీ చేసేందుకు, మిగిలిన డబ్బాల సరఫరా కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.

మదనపల్లి పురపాలక సంస్థలో మూడు రంగుల డబ్బాల పంపిణీ పూర్తయిందని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 ఆగస్టు). ఐతే, పంపిణీని నిర్ధారించేందుకు సంబంధిత పత్రాలు సమర్పించబడలేదు.

2.4.2.3 వేరు చేయబడిన వ్యర్థాలను కలపడం

ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపికలోని పేరా 2.2.1.1 & 2.3.2 ప్రకారం, ఘన వ్యర్థాలను వేరుచేయడం అనేది ఇంటి గుమ్మం నుండి వ్యర్థాల ప్రాథమిక సేకరణకు అనుసంధానించబడాలి మరియు పట్టణ స్థానిక సంస్థలచే అధిక ప్రాధాన్యత ఇవ్వబడాలి. అసమర్థమైన వ్యర్థ సేకరణ, పట్టణం మరియు నగరాల ప్రజారోగ్యం మరియు సుందరీకరణపై ప్రభావం చూపుతుంది. తడి మరియు పొడి వ్యర్థాలను వేరుచేసిన సేకరణ అటువంటి వ్యర్థాలను ఖర్చుకు తగ్గ ప్రక్రియ యొక్క సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు వ్యవస్థలోకి అందించబడిన పునర్వినియోగపరచదగిన సామగ్రి నుండి గరిష్ఠ ప్రయోజనాన్ని అందచేస్తుంది.

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో సంయుక్త భౌతిక పరిశీలన (2022 ఆగస్టు-నవంబర్) సమయంలో, మూలం వద్ద వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించిన తర్వాత, వ్యర్థాలను వేరుగా ఉంచడానికి రవాణా సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోనందున వ్యర్థాలు కలిసిపోతున్నాయనీ, నిల్వ ప్రదేశాలలో శుద్ధిచేసే సదుపాయములు లేనందువల్ల, అవి మిశ్రమ వ్యర్థాలుగా కుప్ప పోయబడుతున్నాయని గమనించడమైనది. మిశ్రమ వ్యర్థాలను కుప్ప పోయడం వల్ల మూలాల వద్ద విభజన లక్ష్యం వీగిపోయింది. వ్యర్థాలను శుద్ధి చేయడానికి మరియు పునర్వినియోగం చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను రూపొందించడానికి ప్రణాళిక లేకపోవడం మరియు వ్యర్థాలను సరిగ్గా నిర్వహించడానికి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడాన్ని కారణంగా చెప్పవచ్చు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో మిశ్రమ వ్యర్థాలు కుప్ప పోసే ప్రదేశాల చిత్రాలు క్రింద చూపబడ్డాయి:

చిత్రం 2.2: విజయవాడ వ్యర్థాల తరలింపు ప్రదేశంలో మిశ్రమ వ్యర్థం

చిత్రం 2.3: భీమవరంలోని కుప్ప పోసే ప్రదేశంలోని మిశ్రమ వ్యర్థం

చిత్రం 2.4: నరసరావుపేటలోని కుప్ప పోసే ప్రదేశంలోని మిశ్రమ వ్యర్థం

జంగారెడ్డిగూడెం మరియు భీమవరంలలో, కింద చూపిన విధంగా విభజన చేయబడిన వ్యర్థాలు మిశ్రమం కాబడి, కుప్ప పోసే ప్రదేశాలకు రవాణా చేయబడుతున్నట్లు గమనించడమైనది:

చిత్రం 2.5: జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థలో మిశ్రమ వ్యర్థాల రవాణా

చిత్రం 2.6: భీమవరం పురపాలక సంస్థలో మిశ్రమ వ్యర్థాల రవాణా

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగస్టు), వేరు చేయబడిన ఘన వ్యర్థాలను ఇంటింటికీ సేకరించడానికి, 76 పట్టణ స్థానిక సంస్థలలో 3,253 ప్రత్యేక గదులు కల ఆటో టిప్పర్‌లను మోహరించడం జరిగిందని, మరియు మిగిలిన 47 పట్టణ స్థానిక సంస్థలలో ప్రత్యేక డబ్బాలు మరియు సంచులతో కూడిన నెట్టుడు బండ్ల ద్వారా ఘన వ్యర్థాల సేకరణ జరుగుతోందని తెలిపింది. ఘన వ్యర్థాల శుద్ధి పర్యవేక్షణ మరింత పటిష్టం చేయబడుతుందని మరియు కుప్పపోసే ప్రదేశాలలో మిశ్రమ వ్యర్థాలను పారవేయడం జరగదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

2.4.3 దగ్గరలో ఉన్న నీటి వనరులలో వ్యర్థాలను పారబోయటం

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క షెడ్యూల్ I ప్రకారం కుప్ప పోసే/నిల్వ చేసే ప్రదేశం నదికి 100 మీటర్ల దూరంలో, చెరువు నుండి 200 మీటర్లు, హైవేలు, నివాసాలు, పబ్లిక్ పార్కులు మరియు నీటి సరఫరా బావులు నుండి 200 మీటర్లు మరియు విమానాశ్రయాలు లేదా వాయుసేన స్థావరాల నుండి 20 కి.మీ. దూరంగా ఉండాలి.

పర్యావరణ ముప్పును నివారించడానికి మరియు ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు హాని కలిగించకుండా ఉండటానికి పైన పేర్కొన్న ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలలో పేర్కొన్న బఫర్ జోన్ ఆదేశానికి అన్ని పట్టణ స్థానిక సంస్థలు కట్టుబడి ఉండటం అత్యవసరం. ఈ హానిని ఎదుర్కోవడానికి, పట్టణ స్థానిక సంస్థలు తమ ఘన వ్యర్థాల శుద్ధి మరియు పారవేసే సదుపాయం చుట్టూ అభివృద్ధి-రహిత బఫర్ జోన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పర్యావరణం మరియు సమాజ ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలనైనా నివారించవచ్చు.

దిగువ వివరించిన విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ/సమీపంలోని నీటి వనరులలో వ్యర్థాలను కుప్ప పోయడాన్ని మచ్చుకు తనిఖీ చేసిన మూడు[75] పట్టణ స్థానిక సంస్థలలో గమనించడమైనది:

(i) వ్యర్థాలను కుప్ప పోయడానికి గత ఆరేళ్లుగా స్థలం కేటాయించక పోవటంతో బీసేరు వాగులో/దగ్గరలో వ్యర్థాలను పారవేస్తున్నారు. ఇంకా, భూముల కేటాయింపు కోసం, జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ, రెవెన్యూ శాఖతో సంప్రదింపులు జరుపలేదని గమనించబడింది. బీసేరు వాగు దగ్గరలో కుప్ప పోసే ప్రదేశాన్ని **చిత్రం 2.7** సూచిస్తుంది.

చిత్రం 2.7: జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థలో బీసేరు వాగు వద్ద వ్యర్థాలను కుప్ప పోసే ప్రదేశం

(ii) భీమవరం పురపాలక సంస్థ, కుప్ప పోసే ప్రదేశాలు లేనందువలన, **చిత్రం 2.8**లో చూపించిన విధంగా, యనమదురు కాలువ/మురికి కాల్వ మరియు కాలువ గట్లపై ఘన వ్యర్థాలను (75 టీపీడీ) నేరుగా పారవేస్తుంది.

చిత్రం 2.8: భీమవరం పురపాలక సంస్థలో యనమదురు కాలువలో పడవేసిన వ్యర్థాలు

అంతేకాక, భీమవరం మున్సిపాలిటీలోని యనమదురు కాలువ కాలుష్యంపై వచ్చిన ఫిర్యాదు[76] మేరకు నీటి నాణ్యతను అంచనా వేసే బాధ్యతను, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, సంయుక్త ముఖ్య పర్యావరణ శాస్త్రవేత్తకు అప్పగించారు. యనమదురు కాలువ నీటిని వరి పొలాలకు ఎత్తిపోతల వ్యవసాయం కోసం మరియు సాగు చేసిన పొలాల (వరి, ఆక్వాకల్చర్ పొలాలు) నుండి వరద నీటిని పారద్రోలడానికి ఉపయోగించినట్లు నివేదికలో (2016 మార్చి) పేర్కొంది. యనమదురు కాలువ ఉప్పుటేరు సంగమం వరకు 61.2 కి.మీ దూరం పొడవు ఉంది. ఈ నీటి వనరులను కాపాడటానికి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, భీమవరం పురపాలక సంస్థ ఇప్పటికే ఉన్న వ్యర్థాల కుప్పను తొలగించాలనీ మరియు కాలువ యొక్క పరిసర ప్రాంతాలలో వ్యర్థాలను పారవేయకుండా నిరోధించాలని సిఫార్సు చేసింది.

[75] భీమవరం, జంగారెడ్డిగూడెం మరియు రాజమహేంద్రవరం

[76] శ్రీ అన్నారీ, వినియోగదారుల సంక్షేమ పరిరక్షణ సంఘం కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సిఫార్సులను పట్టించుకోకుండా భీమవరం పురపాలక సంస్థ ఘన వ్యర్థాలను ఈ నీటి కుంటలోకి వదలడం కొనసాగిస్తోందని సంయుక్త భౌతిక పరిశీలనలో గమనించడమైనది.

(iii) రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న లూథర్‌గిరి/కొండను తవ్వే ప్రాంతంలో వ్యర్థాలను పారవేస్తుంది. ఈ వ్యర్థాలను పారవేసే ప్రదేశం రోడ్లు మరియు భవనాల శాఖకు చెందినదిగా మరియు దీనిని వ్యర్థాలు కుప్ప పోసే ప్రాంతంగా వాడుకొనుటకు ఎటువంటి అనుమతులు తీసుకోలేదని గమనించడమైనది.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), భవిష్యత్తులో అమలుకు హామీ ఇచ్చింది

2.4.4 విమానాశ్రయాలు/వాయుసేన స్థావరాల సమీపంలో వ్యర్థాలను పారబోయడం

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క షెడ్యూల్ I, కుప్ప పోసే ప్రదేశం విమానాశ్రయాలు లేదా వాయుసేన స్థావరాల నుండి 20 కి.మీ. దూరంగా ఉండాలని నిర్దేశించింది. కానీ, పరిస్థితిని బట్టి పౌర విమానయాన ప్రాధికార సంస్థ (సిఏఏ)/వాయుసేన నుండి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం పొందిన తరువాత, విమానాశ్రయాలు/వాయుసేన స్థావరాల నుండి 10 కి మీ మరియు 20 కి.మీల దూరంలో కుప్ప పోసే ప్రదేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ఐతే, రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ మరియు పుట్టపర్తి నగర పంచాయితీలలో వ్యర్థాలను పారవేసే ప్రదేశాలు రాజమహేంద్రవరం విమానాశ్రయం మరియు శ్రీ సత్యసాయి విమానాశ్రయం నుండి వరుసగా 11.9 కి.మీ[77] మరియు 10 కి.మీల దూరంలో ఉన్నట్లు గమనించడమైనది. అంతేకాక, ఆవశ్యక నిబంధనల నుండి మినహాయింపు పొందడానికి రాజ్యాంగ సవరణ చట్టం (సిఏఏ) నుండి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం పొందలేదని కూడా గమనించడమైనది.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), అమలుకు హామీ ఇచ్చింది.

2.4.5 కర్నూలు నగరపాలక సంస్థచే ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాల కొరకు కేటాయించిన భూమిని ఉపయోగించకపోవడం

గార్గేయపురం[78] మరియు నూతనపల్లి[79] లలో ఉన్న 56 ఎకరాల భూమిని సేంద్రీయ ఎరువుల కేంద్రంగా వాడుకోవటానికి మళ్లింపు క్రమబద్దీకరణ ప్రస్తావనలు పెండింగ్‌లో ఉన్నా, ముందస్తు స్వాధీనానికి ప్రభుత్వం కర్నూలు నగరపాలక సంస్థ (కేఎమ్‌సీ)కు అనుమతినిచ్చింది[80] (2011 జనవరి 07). ముందస్తు స్వాధీనానికి ఇచ్చేటప్పుడు, వ్యర్థాలను తొలగించడానికి ఆధునిక మరియు పర్యావరణహిత సాంకేతికతను అవలంబించాల్సిందిగా ప్రభుత్వం నగర పాలక సంస్థకు సూచించింది.

మరల 2011 జనవరి 22 న, తడకనపల్లి[81] మరియు దూపాడు[82] లలో 30 ఎకరాల 14 సెంట్ల భూమిని సేంద్రీయ ఎరువుల కేంద్రంగా వాడుకోవటానికి మళ్లింపు క్రమబద్దీకరణ ప్రస్తావనలు పెండింగ్‌లో ఉన్నా, ముందస్తు స్వాధీనానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది[83]. ఈ విషయంలో ₹1.04 కోట్ల రూపాయలను నగరపాలక సంస్థ రెవెన్యూ శాఖకు పరిహారంగా చెల్లించింది.

---

77 గూగుల్ మ్యాప్ ప్రకారం

78 సర్వే సంఖ్య 751/1- 38.00 ఎకరాలు

79 సర్వే సంఖ్య 180/2-18.00 ఎకరాలు

80 2011 జనవరి 7 నాటి మెమో సంఖ్య 52963/ఏఎస్ఎన్‌వీ(2)/2010-1

81 సర్వే సంఖ్య 86/2-18 ఎకరాల 08 సెంట్లు

82 సర్వే సంఖ్య 139/2-12 ఎకరాల 06 సెంట్లు

83 2011 జనవరి 20 నాటి మెమో సంఖ్య 42576/ఏఎస్ఎన్‌వీ(2)/2010-1

దీనికి సంబంధించి, నగర పాలక సంస్థ ఒకే ప్రయోజనం కోసం రెండు వేర్వేరు ప్రతిపాదనలు సమర్పించి, వివిధ గ్రామాల్లోని 86 ఎకరాల 14 సెంట్ల విస్తీర్ణంలో భూమి యొక్క వాస్తవ అవసరాన్ని అంచనా వేయకుండా ముందస్తుగా స్వాధీనం చేసుకున్నట్లు ఆడిట్ గమనించింది.
2011 జనవరి నుంచి బదలాయింపును క్రమబద్ధీకరించేందుకు నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేయలేదు. స్వాధీనం చేసుకున్న మొత్తం భూమిలో (86 ఎకరాల 14 సెంట్లు) కార్పొరేషన్ సేంద్రీయ ఎరువుల కేంద్రానికి బదులుగా 38.00 ఎకరాలు మాత్రమే వ్యర్థాలను పారవేసే ప్రాంతంగా వినియోగిస్తోంది. వ్యర్థాలను తొలగించడం కోసం ఆధునిక మరియు పర్యావరణహిత సాంకేతికతను అవలంబించడం ద్వారా సేంద్రీయ ఎరువుల కేంద్రం ఏర్పాటుకు భూమిని ఉపయోగించుకునే ప్రయత్నాలు చేయలేదని గమనించడమైనది.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), ఈ ప్రాంతం చుట్టూ నివాస ప్రాంతాల అభివృద్ధి కారణంగా సేకరించిన మిగిలిన భూమిని సేంద్రీయ ఎరువుల కేంద్రంగా ఉపయోగించలేదని మరియు ఆ ప్రదేశంలో పారంపరిక వ్యర్థాల శుద్ధి పురోగతిలో ఉందని సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం భవిష్యత్తులో అమలుకు హామీ ఇచ్చింది.

2.4.6 వ్యక్తిగత రక్షణ పరికరాలు

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 వ్యర్థాలను మానవీయంగా నిర్వహించడాన్ని నిషేధిస్తుంది. పరిమితుల కారణంగా మానవీయంగా నిర్వహించడం అనివార్యమైతే, కార్మికుల భద్రత కోసం తగిన జాగ్రత్తలతో సరైన ముందు జాగ్రత్తతో నిర్వహించాలి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2016 లోని నిబంధన 15 (జెడ్‌డీ) ప్రకారం, ఒక సదుపాయాన్ని ఉపయోగించే వారికి ఏకరూప దుస్తులు, ఫ్లోరోసెంట్ జాకెట్, హ్యాండ్ గ్లోవ్‌లు, రెయిన్‌కోట్లు, తగిన పాదరక్షలు మరియు మాస్క్‌లతో సహా వ్యక్తిగత రక్షణ పరికరాలను (పీపీఈ) అందజేసేలా మరియు ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులందరూ వీటిని వాడేలా స్థానిక సంస్థలు చూడాలి.

ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులు తమ పీపీఈ కిట్లను ఎల్లవేళలా ధరించేలా స్థానిక అధికారులు మరియు సౌకర్యాల నిర్వాహకులు కఠినమైన మార్గదర్శకాలను అమలు చేయడం అత్యవసరం.

సంయుక్త భౌతిక పరిశీలనలో (2022 జూలై–2022 డిసెంబర్) సమయంలో మచ్చుకు తనిఖీ చేసిన ఆరు[84] పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాలను శారీరికంగా నిర్వహించడంలో పాల్గొన్న కార్మికులు రక్షణ పరికరాలను ముఖ్యంగా గ్లోవ్‌లు మరియు బూట్లను ధరించలేదని గమనించడమైనది. అందువల్ల, వారి ఆరోగ్యం మరియు భద్రతకు తీవ్రమైన ప్రమాదం ఉంది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, పీపీఈ ధరించకుండా పని చేస్తున్న కార్మికులను 2.9 నుండి 2.14 చిత్రాలలో చూడవచ్చు:



చిత్రం 2.9: జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

చిత్రం 2.10: రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

[84] జంగారెడ్డిగూడెం, నరసరావుపేట, రాజమహేంద్రవరం, విజయవాడ, విజయనగరం మరియు యలమంచిలి

చిత్రం 2.11: నరసరావుపేట పురపాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

చిత్రం 2.12: విజయవాడ నగర పాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

చిత్రం 2.13: విజయనగరం నగర పాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

చిత్రం 2.14: యలమంచిలి పురపాలక సంస్థలో పీపీఈ ధరించకుండా వ్యర్థాల సేకరణ

ఇంకా, 2021-22 సంవత్సరంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఈ క్రింది విషయాలను గమనించడమైనది.

- ఘన వ్యర్థాల నిర్వహణలో నియమింపబడిన 70 మంది కార్మికులకు పీపీఈ కిట్లు తిరువూరు నగర పంచాయితీ అందచేయలేదు.
- మచ్చుకు తనిఖీ చేసిన ఎనిమిది పట్టణ స్థానిక సంస్థలలో[85] కార్మికులకు రెయిన్ కోట్లు అందచేయబడలేదు.
- భీమవరం పురపాలక సంస్థ, ఘన వ్యర్థాల నిర్వహణలో నియమింపబడిన 384 కార్మికులకు గానూ 110 కార్మికులకు (29 శాతం) మాత్రమే పీపీఈ కిట్లు అందచేసింది.
- కర్నూలు నగర పాలక సంస్థ, ఘన వ్యర్థాల నిర్వహణలో నియమింపబడిన 962 కార్మికులకు గానూ 297 కార్మికులకు (31 శాతం) మాత్రమే ఏకరూప దుస్తులను అందచేసింది.
- ఒంగోలు నగర పాలక సంస్థ (ఓఎమ్‌సీ) 767 కార్మికులకు గానూ 86 కార్మికులకు (11 శాతం) మాత్రమే పీపీఈ కిట్లు (ఫ్లోరోసెంట్ జాకెట్లు కాకుండా) అందచేసింది.
- విజయనగరం నగర పాలక సంస్థ 682 కార్మికులకూ హ్యాండ్ గ్లోవ్‌లు మరియు మాస్క్‌లు అందచేయలేదు.
- నెల్లిమర్ల నగర పంచాయితీ 41 కార్మికులందరికీ ఫ్లోరోసెంట్ జాకెట్లు మరియు రెయిన్ కోట్లు అందచేయలేదు. ఇంకా, ఘన వ్యర్థాల సేకరణలో నిమగ్నమై ఉన్న 41 కార్మికులకు గానూ పది మందికి మాత్రమే పాదరక్షలు మరియు మాస్క్‌లు అందచేసింది.

85 ఆదోని, కనిగిరి, ప్రొద్దుటూరు, పుట్టపర్తి, మదనపల్లి, నెల్లిమర్ల, విజయనగరం మరియు యలమంచిలి

2021–22 సంవత్సరానికి, కార్మికులకు అందించబడిన పీపీఈ కిట్ల స్థితి, ***అనుబంధం–2.4*** లో ఇవ్వబడింది. ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులకు పీపీఈని అందించకపోవడం లేదా ఉపయోగించకపోవడం వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులకు అవసరమైన పీపీఈ కిట్లను అందించడంతోపాటు వాటిని శ్రామికులు వినియోగించేలా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

ఆ విధంగా, ఘన వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న శ్రామికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు అందించబడలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగస్టు), ఆచరణకు హామీ ఇచ్చింది.

2.4.7 ఘన వ్యర్థాల రవాణా

గృహాలు, వ్యర్థాల డబ్బాలు మరియు సేకరణ పాయింట్ల నుండి సేకరించిన వ్యర్థాలు ట్రాక్టర్–ట్రైలర్లు, ఆటో టిప్పర్లు, ఓపెన్ ఆటోలు, లారీలు, ట్రక్కులు మరియు ఆధునిక హైడ్రాలిక్ వాహనాలు వంటి వాహనాలను ఉపయోగించి ప్రక్రియ మరియు నిర్మూలనా ప్రదేశాలకు రవాణా చేయబడతాయి. సేకరణ మరియు రవాణా కార్యకలాపాలు, ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క మొత్తం బడ్జెట్‌లో సుమారు 80–95 శాతాన్ని వినియోగిస్తాయి.

2.4.7.1 వివిధ ఘన వ్యర్థాలను రవాణా చేయడానికి ప్రత్యేక గదులతో కప్పబడి ఉంచబడిన వాహనాలను వినియోగించడం

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016లోని సెక్షన్ 2.3.2, వ్యర్థాలను రవాణా చేయడానికి ఉపయోగించే వాహనాలకు వ్యర్థాలు కనిపించకుండా కప్పి ఉంచాలని మరియు వ్యర్థాలు నష్టపోవడాన్ని నిరోధించే సౌకర్యాన్ని కలిగి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ ప్రయోజనం కోసం, పురపాలక ఘన వ్యర్థాల వాహనాలను కప్పి ఉంచాలి మరియు రెండు వేర్వేరు వాహనాలు/గదులు లేదా సమర్థవంతమైన విభజనతో ఒకే వాహనాన్ని అందించాలి.

335 సొంత వాహనాల్లో 124 మాత్రమే కప్పబడి ఉన్నాయనీ మరియు 57 ప్రత్యేక గదులతో ఉన్నాయనీ మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ గమనించింది. అనగా, **చిత్రం 2.15** లో చూపినట్లు 63 శాతం వాహనాలు కప్పబడకుండా మరియు 83 శాతం వాహనాలు ప్రత్యేక గదులు లేకుండా నడుస్తున్నాయి.

చిత్రం 2.15: జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థలో కప్పి ఉంచని వాహనంలో వ్యర్థాల రవాణా

కప్పి ఉంచలేకపోవడం మరియు వ్యర్థాల కోసం ప్రత్యేక గదులు లేకపోవడం, అంతర్గత కాలుష్య ప్రమాదాన్ని పెంచుతుంది మరియు వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న కార్మికుల భద్రత మరియు ఆరోగ్యంపై రాజీ పడాల్సి రావచ్చు. ఈ విధంగా, సంబంధిత అధికారులు సరైన విభజన మరియు సురక్షితమైన రవాణాను నిర్ధారించడానికి వివిధ రకాల వ్యర్థాల కోసం కప్పి ఉంచబడిన మరియు ప్రత్యేక గదులతో కూడిన రవాణా వాహనాలను సన్నద్ధం చేయలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగస్టు), ఆచరణకు హామీ ఇచ్చింది.

2.4.7.2 రవాణా వాహనాల పర్యవేక్షణ

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పర్యవేక్షణలో భాగంగా గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) వంటి ప్రసార సాంకేతికతలను ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఇది వాహనాల, సేకరణ మరియు రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

ఐతే, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో, 380 స్వంత వాహనాల్లో, 237 మాత్రమే జీపీఎస్ వ్యవస్థను కలిగి ఉన్నాయి మరియు 143 వాహనాలకు జీపీఎస్ సౌకర్యం లేదు, దీని వలన వాహనాల నిజ-సమయ పర్యవేక్షణ సాధ్యం కాలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), ఆచరణకు హామీ ఇచ్చింది.

2.4.8 ఉపయోగపడే వస్తువులను తిరిగి పొందే సదుపాయాలు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 15(హెచ్) మరియు పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణపై మాన్యువల్‌లోని పేరా 2.3.1 ప్రకారం, అనధికారికంగా లేదా సాధికారికంగా వ్యర్థాలను ఏరుకునే వారు మరియు వ్యర్థాల సేకరణదారులు, పునర్వినియోగపరచదగిన పదార్థాలను వేరుచేయటానికి, మరియు కాగితం, ప్లాస్టిక్, మెటల్, గాజు మొదలైన వేరు చేయబడిన పునర్వినియోగపరచదగిన వ్యర్థాలను సేకరించడానికి వ్యర్థాలు ఏరుకునే వారు మరియు రీసైక్లర్‌లకు సులభంగా ప్రాప్యతను అందించడానికి పట్టణ స్థానిక సంస్థలు తగినంత స్థలంతో మెటీరియల్ రికవరీ కేంద్రాలు (ఎమ్ఆర్ఎఫ్‌లు) లేదా అనుషంగిక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

ఐతే, రాష్ట్రంలో, 123 పట్టణ స్థానిక సంస్థలకు గాను, 79 పట్టణ స్థానిక సంస్థలలో 800 టీపీడీ శుద్ధి సామర్థ్యంతో ఎమ్ఆర్ఎఫ్‌లు స్థాపించబడ్డాయి. మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో, **2.16 నుండి 2.18 చిత్రాలలో** చూపిన విధంగా ఆరు పట్టణ స్థానిక సంస్థలు[86] ఎమ్ఆర్ఎఫ్‌లను ఏర్పాటు చేయలేదని మరియు ఆరు పట్టణ స్థానిక సంస్థలు[87] ఇప్పటికే ఉన్న ఎమ్ఆర్ఎఫ్‌లను ఉపయోగించుకోవడం లేదని భౌతిక పరిశీలనలో వెల్లడయింది.

చిత్రం 2.16: ఒంగోలులో నిరుపయోగంగా ఉన్న కేంద్రం

చిత్రం 2.17 : విజయవాడలో నిరుపయోగంగా ఉన్న కేంద్రం

చిత్రం 2.18: ఆదోనిలో నిరుపయోగంగా ఉన్న కేంద్రం

86 భీమవరం, జంగారెడ్డిగూడెం, కర్నూలు, నెల్లిమర్ల, తిరువూరు మరియు యలమంచిలి

87 ఆదోని, కనిగిరి, నరసరావుపేట, ఒంగోలు, విజయవాడ మరియు విజయనగరం

ప్రభుత్వం (2023 ఆగస్టు) పరిశీలనను అంగీకరిస్తూ, ఏర్పాటు చేయబడిన ఎమ్ఆర్ఎఫ్‌లను బలోపేతం చేయటానికి పట్టణ స్థానిక సంస్థలకు సూచనలు జారీ చేస్తామని తెలియచేసింది.

2.4.9 బహిరంగ ప్రదేశాలలో మరియు వ్యర్థాలను పారబోసే ప్రాంతాలలో ఉద్దేశ్యపూరకంగా వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం

బహిరంగంగా కాల్చడం వల్ల వచ్చే పొగలో డయాక్సిన్‌లు, ఫ్యూరాన్‌లు, ఆర్సెనిక్, సీసం, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, పాదరసం, హైడ్రోక్లోరిక్ యాసిడ్ వంటి కాలుష్య కారకాలు ఉంటాయి, ఇవి నేల కాలుష్యం, పర్యావరణ కాలుష్యం మొదలైన వాటికి కారణమవుతాయి మరియు క్యాన్సర్, కాలేయ సమస్యలు, రోగనిరోధక వ్యవస్థ, అంతస్రావ వ్యవస్థ, పునరుత్పత్తి విధులు, నాడీ వ్యవస్థలను బలహీనపరచడం, మొదలైనటువంటి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

కుప్ప పోసే ప్రదేశాలతో సహా భూముల్లోని వ్యర్థాలను బహిరంగంగా కాల్చడంపై పూర్తి నిషేధం ఉండాలని ఎన్‌జీటీ ఆదేశించింది (2016 డిసెంబర్). అటువంటి ప్రతి సంఘటన కోసం, ప్రాజెక్ట్ ప్రతిపాదకుడు, రాయితీదారు, అటువంటి దహనానికి బాధ్యత వహించే ఏ వ్యక్తి లేదా సంస్థతో సహా ఉల్లంఘించినవారు, సాధారణ దహనం విషయంలో ₹ 5,000 మరియు పెద్ద మొత్తంలో వ్యర్థాలను కాల్చినట్లయితే ₹ 25,000 పర్యావరణ పరిహారం చెల్లించవలసి ఉంటుంది.

దీనికి సంబంధించి, ఈ క్రింది పరిశీలనలు చేయబడ్డాయి:

i) పైన పేర్కొన్న నిర్దేశానికి విరుద్ధంగా మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు, వాటి సంబంధిత ఉప-చట్టాల ప్రకారం ₹ 100 నుండి ₹ 1,000 వరకు జరిమానా విధించాయి.

ii) శాఖ దస్త్రాలు, సంయుక్త భౌతిక పరిశీలన (2022 ఆగస్టు) సమయంలో, 14 మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థ[88]లలో పారపోసే ప్రదేశాలు/బహిరంగ భూములలో వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం ఒక నిరంతర దృగ్విషయంగా గమనించడమైనది. ఎన్‌జీటీ ఆదేశాలకు అనుగుణంగా వ్యర్థాలను బహిరంగంగా కాల్చడాన్ని ఆపడానికి పట్టణ స్థానిక సంస్థలు తగిన చర్యలు తీసుకోలేదని ఇది సూచిస్తుంది. **2.19** మరియు **2.20** చిత్రాలలో చూపిన విధంగా మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో పారపోసే ప్రదేశాలను సందర్శించిన సమయంలో పారపోసే ప్రదేశాల నుండి పొగలు వెలువడే సంఘటనలు గమనించబడ్డాయి.

చిత్రం 2.19: ఒంగోలు నగర పాలక సంస్థలో బహిరంగంగా వ్యర్థాలను కాల్చడం

చిత్రం 2.20: తెనాలిలో వ్యర్థాలు పారపోసే ప్రాంతంలో బహిరంగంగా వ్యర్థాలను కాల్చడం

[88] ఆదోని, భీమవరం, జంగారెడ్డిగూడెం, కనిగిరి, మదనపల్లి, నరసరావుపేట, నెల్లిమర్ల, ఒంగోలు, ప్రొద్దుటూరు, పుట్టపర్తి, రాజమహేంద్రవరం, తెనాలి, విజయనగరం మరియు యలమంచిలి

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ, ఘన వ్యర్థాలను బహిరంగంగా కాల్చే విధానాన్ని అరికట్టేందుకు అన్ని పట్టణ స్థానిక సంస్థలలోని ప్రజారోగ్య కార్మికులు మరియు సాధారణ ప్రజానీకానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియచేసింది (2023 ఆగష్టు).

2.4.10 పారిశుద్ధ్య వ్యర్థాల భూస్థాపన (ల్యాండ్‌ఫిల్)

పారిశుద్ధ్య వ్యర్థాల భూస్థాపనం అనేవి వ్యర్థాలను కప్పి, కుళ్లిపోయేలా చేసే ప్రదేశాలు. ఇది సురక్షితంగా వ్యర్థాలను పారవేయడం కోసం పర్యావరణం నుండి వేరుచేయబడి ఉంటుంది. జీవశాస్త్రపరంగా, రసాయనికంగా మరియు భౌతికంగా పూర్తిగా క్షీణించిన వ్యర్థాలు సురక్షితంగా పరిగణించబడతాయి. 2022 నవంబర్ నాటికి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల కోసం రాష్ట్ర విధాన ప్రకటన తేదీ నుండి నాలుగు సంవత్సరాల గడువు ముగిసిన తర్వాత కూడా ప్రాంతీయ ఉమ్మడి పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాలను ఏర్పాటు చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆవశ్యకత-ఆధారిత మదింపు అధ్యయనాన్ని నిర్వహించలేదని గమనించడమైనది.

i) ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని 15 (డబ్ల్యూ) నిబంధన, స్థానిక అధికార యంత్రాంగం ఈ నిబంధనల ప్రకారం నిర్దేశించిన పద్ధతిలో అవశేష వ్యర్థాలను పారవేసేందుకు, పోగైన పారిశుద్ధ్య వ్యర్థాల రాశుల మరియు సంబంధిత మౌలిక సదుపాయాల యొక్క వాడుక, నిర్వహణ (ఓ & ఎమ్), సొంతంగా లేదా ఏదైనా ఇతర ఏజెన్సీ నిర్మాణం ద్వారా చేపట్టాలని నిర్దేశిస్తుంది. 15 (జెడ్‌హెచ్) నియమం ప్రకారం పారిశుద్ధ్య వ్యర్థాల భూస్థాపనను ఏర్పాటు చేయడం మరియు అమలు చేయడం కోసం 22వ నియమం (2019 ఏప్రిల్ 07 వరకు) లో పేర్కొన్న కాలావధి ముగిసిన వెంటనే స్థానిక అధికార యంత్రాంగం వ్యర్థాలను భూస్థాపన చేయడం లేదా మిశ్రమ వ్యర్థాలను పడవేయడం ఆపివేయాలి. ఇంకా, అవసరానుసారంగా పారిశుద్ధ్య వ్యర్థాల భూస్థాపనలకు అనుసరించాల్సిన అంశాల గురించి ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క షెడ్యూల్ 1 అందచేసింది.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అందించిన సమాచారం ప్రకారం, 2022 మార్చి నాటికి రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం నాలుగు[89] పట్టణ స్థానిక సంస్థలు మాత్రమే వ్యర్థాల భూస్థాపనా ప్రదేశాలను కలిగి ఉన్నాయి అంటే, 97 శాతం పట్టణ స్థానిక సంస్థలకు ఈ ప్రదేశాలు లేవు.

ఒంగోలు నగర పాలక సంస్థలో భూస్థాపనా ప్రదేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, సంయుక్త భౌతిక పరిశీలన (2022 సెప్టెంబర్) సమయంలో అది ఉపయోగంలో లేదని, దానికి, వ్యర్థాలను పడవేసే ప్రాంతంగా ఉపయోగించినట్లు వెల్లడయింది. ఇతర మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో భూస్థాపనా ప్రదేశాలు లేవు.

ii) ఆంధ్రప్రదేశ్ ఘన వ్యర్థాల నిర్వహణ విధానం ప్రకారం ప్రాంతీయ కేంద్రం నుండి 50 కి.మీ (లేదా అంతకంటే ఎక్కువ) దూరంలో ఉన్న పట్టణ స్థానిక సంస్థల సమూహం కోసం వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన సాధారణ ప్రాంతీయ పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన-ఆధారిత అంచనా అధ్యయనాన్ని పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు/స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అటువంటి పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాల యొక్క వృత్తిపరమైన నిర్వహణను నిర్ధారించాలి.

2022 నవంబర్ నాటికి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల కోసం రాష్ట్ర విధాన ప్రకటన తేదీ నుండి నాలుగు సంవత్సరాల గడువు ముగిసిన తర్వాత కూడా ప్రాంతీయ ఉమ్మడి పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాలను ఏర్పాటు చేయడానికి ఎస్ఏసీ ఆవశ్యకతాధారిత మదింపు అధ్యయనాన్ని నిర్వహించలేదని గమనించడమైనది. జవాబుగా,

89 చీరాల, ఒంగోలు, తిరుపతి మరియు విశాఖపట్నం

ప్రాంతీయ పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాలకు అనువైన స్థలాలను గుర్తించడం కోసం ఒక అధ్యయనం నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పేర్కొంది (2022 నవంబర్).

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ, ఆచరణకు హామీ ఇచ్చింది (2023 ఆగష్టు).

ఈ విధంగా, మచ్చుకు తనిఖీ చేయబనడిన అన్నీ పట్టణ స్థానిక సంస్థలచే ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క అమలు తగినంతగా లేదు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 యొక్క అధిసూచన జారీ చేసి ఆరు సంవత్సరాలు అయినప్పటికీ, రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలకు గానూ 119 పట్టణ స్థానిక సంస్థలు పారిశుద్ధ్య భూస్థాపనా ప్రదేశాలు కలిగిలేవు. అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016కి అనుగుణంగా ఉండటం మరియు వారి నివాసితులకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడాన్ని నిర్ధారించడానికి, వారి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం చాలా కీలకం.

2.4.11 వ్యర్థాల బదిలీ స్థానాలు

ప్రాథమిక స్థాయిలో మధ్యే మార్గ బదిలీ ప్రదేశాలుగా, 8 నుండి 10 వార్డుల సమూహం కొరకు క్రమపద్ధతిలో రూపొందించిన వ్యర్థాల బదిలీ స్థానాలను (జీటీఎస్) నిర్మించడానికి ప్రభుత్వం (2021 ఆగష్టు) ప్రణాళిక రచించింది[90]. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం (జేఎస్ఎస్) పేరుతో సురక్షితమైన మరియు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలను సృష్టించేందుకు ₹ 220 కోట్లతో మొత్తం 219 వ్యర్థాల బదిలీ స్థానాలు, 123 పట్టణ స్థానిక సంస్థలలో అవసరమవుతాయి, దీని కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించబడతాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో ₹ 19.65 కోట్ల విలువ చేసే 6,000 చిన్న వ్యర్థాల డబ్బాలను కొనాలని ప్రతిపాదించబడింది. కొన్న తరువాత, ఈ వ్యర్థాల డబ్బాలు వ్యర్థాల బదిలీ స్థానాల వద్ద వ్యర్థాల యొక్క అనుషంగిక నిల్వగా ఉంచవలసిన అవసరం ఉంది.

₹ 157.77 కోట్ల అంచనా వ్యయంతో 84 పట్టణ స్థానిక సంస్థలలో 138 జీటీఎస్‌ల కొరకు పరిపాలన అనుమతి ఇవ్వబడింది. 121 జీటీఎస్‌ల (2022 నవంబర్) నిర్మాణం భూమి స్థాయి–32, పునాది స్థాయి–39, నిలువు వరుసలు/ద్వార బంధపు పై స్థాయి–29, పై కప్పు స్థాయి–15, ముగింపు స్థాయి–6 మరియు కార్యరూపం దాల్చాల్సినవి–17 వంటి వివిధ స్థాయిలలో ఉన్నాయని గమనించడమైనది (2022 నవంబర్). మచ్చుకు తనిఖీ చేసిన కొన్ని పట్టణ స్థానిక సంస్థలలో జీటీఎస్‌ల నిర్మాణ పరిస్థితి క్రింద చూపబడింది:

చిత్రం 2.21: భీమవరం పురపాలక సంస్థలో జీటీఎస్ యొక్క పరిస్థితి

చిత్రం 2.22: తెనాలి పురపాలక సంస్థలో జీటీఎస్ యొక్క పరిస్థితి

[90] 2021 ఆగష్టు 19 నాటి జీఓఎంఎస్ సంఖ్య 90

చిత్రం 2.23: జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థలో జీటీఎస్ నిర్మాణం యొక్క పరిస్థితి

చిత్రం 2.24: ఒంగోలు నగర పాలక సంస్థలో జీటీఎస్ నిర్మాణం యొక్క పరిస్థితి

కొన్ని సాంకేతిక కారణాలు, ప్రజల నుండి వ్యతిరేకత మొదలగు వాటి వలన ఈ 17 జీటీఎస్‌ల నిర్మాణం ఇంకా మొదలుకాలేదని ప్రభుత్వం జవాబిచ్చింది (2023 ఆగష్టు). జీటీఎస్‌ల నిర్మాణం ప్రారంభాన్ని సునిశ్చితం చేయటానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలియచేసింది.

2.4.12 ఘన వ్యర్థాల శుద్ధి

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 (సంపుటి I) మరియు ఎన్‌జీటీ దిశా నిర్దేశం సంఖ్య 6 సెక్షన్ 4.1 ప్రకారం, పురపాలక ఘన వ్యర్థాల శుద్ధి సాంకేతికతల ఎంపిక మరియు స్వీకరణ, నిర్వచించబడిన ఎంపిక ప్రమాణాలపై ఆధారపడి ఉండాలి మరియు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల వర్తమాన స్థితిగతులు సాంకేతికత యొక్క సముచితతను నిర్ధారించే ఒక వివరణాత్మక అధ్యయనానికి లోబడి ఉండాలి. వేరు చేయబడిన వ్యర్థ ప్రవాహాల నిర్వహణ ప్రక్రియ, శుద్ధి కార్యాచరణ ఖర్చులను తగ్గిస్తూ, ప్రక్రియ యొక్క సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో తడి మరియు పొడి వ్యర్థాల కోసం విభిన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను వేరుచేసి విడిగా శుద్ధి చేసినట్లు శాఖ పేర్కొంది. తడి వ్యర్థాల శుద్ధి, వాయుసహిత కంపోస్టింగ్ (విండ్రో మరియు వర్మీ పద్ధతులు) మరియు వాయురహిత కంపోస్టింగ్ (బయో–మెథనేషన్) మరియు ఆన్–సైట్ కంపోస్టింగ్ ద్వారా జరుగుతుంది. పొడి వ్యర్థాల శుద్ధిలో పొడి వ్యర్థాల యొక్క పునర్వినియోగపరచదగిన భాగాన్ని క్రమబద్ధీకరించడానికి ఎమ్ఆర్ఎఫ్‌లు ఉంటాయి మరియు మిగిలిన మండే స్వభావం కల పొడి వ్యర్థాలు వ్యర్థాల నుండి ఇంధనాన్ని ఉత్పత్తి చేసే కర్మాగారాలకు రవాణా చేయబడతాయి.

ఆడిట్ ఈ క్రింద విషయాలను గమనించింది:

(i) 2022 నవంబర్ నాటికి, 41 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ 33 ప్రదేశాలలో తడి వ్యర్థాల శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేయబడ్డాయి. మరొక 53 శుద్ధి సదుపాయాలు కేటాయించబడ్డాయి, ఐతే, 67 పట్టణ స్థానిక సంస్థల నుండి వ్యర్థాలను శుద్ధి చేసే ప్రక్రియ కార్యరూపం దాల్చలేదు. మిగిలిన 15 పట్టణ స్థానిక సంస్థలకు శుద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన ప్రణాళిక ఇంకా ప్రక్రియ దశలోనే ఉంది.

ఈ విధంగా, 82 పట్టణ స్థానిక సంస్థలు తడి వ్యర్థాల శుద్ధి కేంద్రాలు కలిగి లేవని గమనించడమైనది.

అంతేకాక, 2017–18 లో 39 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ 36 వ్యర్థాల నుండి సేంద్రీయ శుద్ధి కర్మాగారాలు కేటాయింపబడగా, కేవలం 22 మాత్రమే ఉపయోగంలో ఉండగా, భూమి అందుబాటులో లేనందువలన 14 కర్మాగారాలు ఇంకా కార్యరూపం దాల్చవలసి ఉంది. పది పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ 2016–18 మధ్య కాలంలో కేటాయించబడిన ఆరు బయో–సీఎన్‌జీ శుద్ధి కర్మాగారాలలో 2022 నవంబర్ నాటికి, ఎనిమిది పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ నాలుగు ఉపయోగంలో ఉండగా, రెండు[91] కర్మాగారాలు

91 గుడివాడ మరియు ఒంగోలు

కార్యరూపం దాల్చవలసి ఉంది. 51 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ 2022 ఫిబ్రవరిలో కేటాయించబడిన 37 సమీకృత ఘనవ్యర్థాల నిర్వహణ (ఐఎస్‌డబ్ల్యూఎమ్) కర్మాగారాలలో, 2022 నవంబర్ నాటికి ఏవీ కార్యరూపం దాల్చలేదు. భూమిని గుర్తించకుండా లేదా లభ్యత చూసుకోకుండా తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలలో పని ప్రారంభ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని గమనించడమైనది. 2022 నవంబర్ నాటికి, మిగిలిన ప్రతిపాదిత 15 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేయడానికి ఎటువంటి చర్య తీసుకోలేదు.

తగినంత చికిత్స/శుద్ధి సౌకర్యాలు లేకపోవడం వలన, మూలాల వద్ద సేకరించబడి విభజన చేయబడిన వ్యర్థాలు, మిశ్రమ వ్యర్థాలుగా పారవేసే ప్రదేశాలలో పోగుచేయబడుతోంది.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), ఆచరణకు హామీ ఇచ్చింది.

(ii) రెండు మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో[92], 2018-19 లో ఏర్పాటు చేయబడిన తడి వ్యర్థాల శుద్ధి కర్మాగారాలు **పట్టిక 2.6** లో వివరించినట్లు పూర్తి సామర్థ్యంతో పని చేయడం లేదు.

పట్టిక -2.6: రెండు పట్టణ స్థానిక సంస్థలలో తడి వ్యర్థాల శుద్ధి కర్మాగారాల పరిస్థితి

పట్టణ స్థానిక సంస్థ పేరు	శుద్ధి కర్మాగారం యొక్క యజమాని	కర్మాగారం యొక్క సామర్థ్యం	ఏర్పాటు చేయబడిన సంవత్సరం	2019-20 నుండి 2021-22 మధ్య కాలంలో పట్టణ స్థానిక సంస్థచే చేయబడిన తడివ్యర్థాల సగటు ఉత్పాదన	2019-20 నుండి 2021-22 మధ్య కాలంలో శుద్ధి చేయబడిన వ్యర్థాల సగటు
ఆదోని	మహీంద్రా డబ్ల్యూటీఈ సొల్యూషన్స్ లిమిటెడ్ (బయో గ్యాస్)	30 టీపీడీ	2018-19	29.67 టీపీడీ	5.64 టీపీడీ
మదనపల్లి	మహీంద్రా డబ్ల్యూటీఈ సొల్యూషన్స్ లిమిటెడ్	20 టీపీడీ	2018-19	34.33 టీపీడీ	6.06 టీపీడీ

మూలం: ఆదోని మరియు మదనపల్లి పురపాలక సంస్థలచే అందచేయబడిన సమాచారం

ఈ విధంగా, కర్మాగారాలు ఏర్పాటు చేయబడిన సామర్థ్యానికి తగినట్లు పనిచేయడం లేదు.

రాబోయే 20 సంవత్సరాలలో వ్యర్థాల ఉత్పత్తి అంచనాను పరిగణనలోకి తీసుకుని, వ్యర్థాల శుద్ధి కర్మాగారాల సామర్థ్యం ఎక్కువగానే ఉండేట్లు ప్రణాళికలు రూపొందిస్తామని, అందువల్ల కర్మాగారాలు వాటి పూర్తి స్థాయి సామర్థ్యంతో పని చేయడం లేదని ప్రభుత్వం తెలియచేసింది (2023 ఆగష్టు). ఐతే, ఒప్పందంలో పేర్కొన్న పరిమాణాల ప్రకారం వ్యర్థాల నుండి తడి వ్యర్థాలను సేంద్రీయ/బయో-సీఎన్‌జీ కర్మాగారాలకు రవాణా చేయాలని సంబంధిత పురపాలక కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

రెండు పట్టణ స్థానిక సంస్థలు అంగీకరించిన పరిమాణం కంటే ఎక్కువ తడి వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నందున మరియు కర్మాగారాలు అంగీకరించిన పరిమాణంలో తడి వ్యర్థాలను స్వీకరించనందున ప్రత్యుత్తరం ఆమోదయోగ్యం కాదు.

(iii) గుంటూరు మరియు విశాఖపట్నంలలో 72 పట్టణ స్థానిక సంస్థల (గుంటూరు 45 పట్టణ స్థానిక సంస్థలు, విశాఖపట్నం 27 పట్టణ స్థానిక సంస్థలు) నుండి వచ్చే పొడి వ్యర్థాలను శుద్ధి చేయడానికి రెండు వ్యర్థాల నుండి శక్తి ఉత్పాదన కర్మాగారాలు పని చేస్తున్నాయి. తూర్పు మరియు పశ్చిమ గోదావరి సమూహాలకు చెందిన 20

92 ఆదోని మరియు మదనపల్లి

పట్టణ స్థానిక సంస్థల పొడి వ్యర్థాలను శుద్ధి చేయడానికి ఒక కర్మాగారాన్ని ఏర్పాటు చేసే ప్రణాళిక ఉంది. ఆ విధంగా, 51 పట్టణ స్థానిక సంస్థలలో పొడి వ్యర్థాల శుద్ధి అందుబాటులో లేదు.

పొడివ్యర్థాల శుద్ధి సౌకర్యాలు లేని మిగిలిన 51 పట్టణ స్థానిక సంస్థలలో ఎనిమిది పట్టణ స్థానిక సంస్థలను డబ్ల్యూటీఈ కర్మాగారం గుంటూరుతో మరియు 43 పట్టణ స్థానిక సంస్థలను మండే స్వభావం కల పొడి వ్యర్థాలను రవాణా చేయడానికి సమీపంలోని ఐదు సిమెంట్ కర్మాగారాలతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రభుత్వం (2023 ఆగష్టు) సమాధానం ఇచ్చింది. డబ్ల్యూటీఈ కర్మాగారాలు మరియు సిమెంట్ కర్మాగారాలకు రవాణా చేయబడిన పొడి వ్యర్థాల పరిమాణాలను ఏపీసీఎమ్ఎమ్ఎస్[93] మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఐతే, ఈ పట్టణ స్థానిక సంస్థలు వాటికి అనుసంధానించబడిన కర్మాగారాలకు రవాణా చేసిన వ్యర్థాల పరిమాణానికి సంబంధించిన సమాచారం, జరిగిన రవాణాను నిర్ధారించడానికి ఋజువులను సమర్పించలేదు.

(iv) 2017-18 నుండి 2021-2022 మధ్య కాలంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సేకరించిన మరియు శుద్ధి చేయబడిన వ్యర్థాల స్థితిని చూపే వివరాలు **పట్టిక-2.7** లో ఇవ్వబడ్డాయి.

పట్టిక-2.7: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల శుద్ధి పరిస్థితి

(టీపీడీలలో)

సంవత్సరం	2017-18	2018-19	2019-20	2020-21	2021-22	మొత్తం
సేకరించబడిన ఘన వ్యర్థాలు	1,450	1,496	1,561	1,550	1,645	7,701
శుద్ధి చేయబడినవి	645	693	729	667	792	3526
శాతం	44	46	47	43	48	46

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలచే అందచేయబడిన సమాచారం

ఈ విధంగా, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో సేకరించిన వాటి నుండి శుద్ధి చేయబడిన ఘన వ్యర్థాలు 43 నుండి 48 శాతం వరకు ఉన్నాయి మరియు మిగిలిన వ్యర్థాలను పారవేసే ప్రదేశంలో పడవేస్తున్నారు. మూడు పట్టణ స్థానిక సంస్థలు (భీమవరం, జంగారెడ్డిగూడెం మరియు నెల్లిమర్ల) ఆడిట్ తీసుకున్న కాలావధి అంటే 2017-22 లో సేకరించిన వ్యర్థాలను శుద్ధి చేయక పోవడం వలన నూరు శాతం లోటు ఉంది.

ఘన వ్యర్థాల మౌలిక సదుపాయాలు సరిపోకపోవడమే, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో శుద్ధి రేటు తక్కువగా ఉండటానికి కారణం.

సంయుక్త భౌతిక పరిశీలన సమయంలో (2022 ఆగష్టు), రాజమహేంద్రవరంలోని వాహనాల షెడ్‌లో కొనుగోలు[94] చేసి అమర్చిన యాంత్రిక సేంద్రీయ పరికరాలు (**చిత్రం 2.25**) పనిచేయడం లేదు/నిరుపయోగంగా ఉన్నట్లు గమనించబడింది. రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ (2022 సెప్టెంబర్) బదులిస్తూ, వాడుక & నిర్వహణ (ఓ & ఎమ్) ఏజెన్సీ, నిర్వహణ పనులకు హాజరు కానందున, గత ఆరు నెలలుగా యంత్రం వాడుకలో లేదని తెలియచేసింది.

93 ఆంధ్రప్రదేశ్ పురపాలక సేవల స్థిర పర్యవేక్షణ

94 సేకరించిన పరికరాల విలువకు సంబంధించిన వివరాలు ఆడిట్‌కు అందచేయలేదు

చిత్రం 2.25: రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో వాడుకలో లేని యాంత్రిక సేంద్రీయ పరికరం

తనిఖీ సమయంలో మిశ్రమ వ్యర్థాలను వేరు చేసి, సేకరణ గదులలో విడిగా సేకరించలేదని ప్రభుత్వం ప్రత్యుత్తరమిచ్చింది (2023 ఆగస్టు). తరువాత, మరమ్మతులు చేయించామని, ప్రస్తుతం యూనిట్ పనిచేసే స్థితిలో ఉందని తెలిపింది. ఐతే, యాంత్రిక సేంద్రీయ పరికరం పని చేస్తున్నదని నిర్ధారించే రికార్డులు సమర్పించలేదు.

2.4.12.1 నిష్క్రియగా పడి ఉన్న వ్యర్థాల నుండి ఇంధనం తయారు చేసే కేంద్రం

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థల నిర్వహణ అమలు కోసం వ్యర్థాల శుద్ధి సాంకేతికత మరియు శుద్ధి సదుపాయాలైన ఎమ్ఆర్ఎఫ్‌ల రకాలు, సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణలో వ్యర్థాల నుండి ఇంధన సృష్టి, భస్మీకరణం, ఆపరేటింగ్ గ్యాసిఫికేషన్ కర్మాగారాల సవాళ్లు, లీచేట్ నిర్వహణ మరియు వ్యర్థాల పరిమాణీకరణ సూచించబడింది.

స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12 కర్మాగారాల స్థాపన కోసం యోచించినప్పటికీ, గుంటూరు మరియు విశాఖపట్నంలో రెండు కర్మాగారాలు (డబ్ల్యూటీఈ) వరుసగా 2021 అక్టోబర్ మరియు 2022 ఫిబ్రవరి నుండి పీపీపీ విధానంలో వాడుకలోకి వచ్చాయి.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎమ్‌సీ) లో, ఐదు పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తి అయిన వ్యర్థాలను కేటాయించటం ద్వారా, సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ సదుపాయాలు నెలకొలపటానికి మరియు 6.6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కల డబ్ల్యూటీఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది (2005 అక్టోబర్). కంపోస్ట్ యార్డు నుండి వ్యర్థాలను సేకరించాలని నగర పాలక సంస్థ నిర్ణయించింది (2006 ఏప్రిల్). కర్మాగారం యొక్క సామర్థ్యాన్ని 13 మెగావాట్లకు పెంచుతూ మరియు 17 పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది (2009 మార్చి). నగరపాలక సంస్థ, మెస్సర్స్ యువరాజ్ పవర్ ప్రాజెక్ట్(పి) లిమిటెడ్‌తో, 25 సంవత్సరాల కాలానికి 2012 మార్చి 16 న ఒప్పందం/ఎమ్ఓయూ కుదుర్చుకుంది. ఏజెన్సీ విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం స్థాపన కోసం స్థలాన్ని గుర్తించింది (2009 డిసెంబర్) మరియు ఇంధన సంస్థ, హరిత మరియు పర్యావరణహిత ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్)తో ఒప్పందం[95] కుదుర్చుకుంది.

చిత్రం 2.26 లో చూపించినట్లు, రాజమహేంద్రవరంలోని వేమగిరి వద్ద ఏర్పాటు చేయబడిన విద్యుచ్ఛక్తి కేంద్రం నిరుపయోగంగా పడి ఉన్నట్లు సంయుక్త భౌతిక పరిశీలనలో గమనించాము (2022 ఆగస్టు).

[95] 2011 ఏప్రిల్ నాటి లేఖలో విద్యుత్ సంస్థ పేర్కొన్నట్లు

చిత్రం 2.26: రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో, వేమగిరి వద్ద పని మొదలుపెట్టని విద్యుచ్ఛక్తి కేంద్రం

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, సంస్థ శుద్ధి ప్రక్రియ ప్రారంభించనందున, ఒప్పందం అమలులో లేనందున నగర పాలక సంస్థ కర్మాగారానికి వ్యర్థాలను సరఫరా చేయలేదని మరియు ఏజెన్సీ యంత్రాలను ఎటువంటి వాడుక లేకుండా నిష్క్రియంగా అక్కడ (వేమగిరి) ఉంచిందని పేర్కొంది (2022 ఆగష్టు).

ఏజన్సీ నిర్వహణలో అంతర్గత సమస్యలను, కర్మాగారం మూసివేతకు కారణంగా ప్రభుత్వం అపాదించింది (2023 ఆగష్టు).

ఆ విధంగా, కర్మాగారం పని మొదలు పెట్టక పోవటం వలన, 17 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తి అయిన వ్యర్థాలు శుద్ధి చేయబడకుండా వ్యర్థాల కేంద్రాల్లో జమ చేయబడుతున్నాయి.

2.4.12.2 నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల శుద్ధి కర్మాగారం పని చేయకపోవడం

నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల నియమాలు, 2016 ప్రకారం, ఏదైనా కట్టడం యొక్క నిర్మాణం, పునర్నిర్మాణం, మరమ్మత్తు మరియు కూల్చివేత ఫలితంగా వచ్చిన నిర్మాణ వస్తువులు, శిధిలాలు మరియు రాళ్లతో కూడిన వ్యర్థాలు, నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల కోవకు వస్తాయి.

నిర్మాణం & కూల్చివేత వ్యర్థాలలో ఇటుకలు, పలకలు, రాయి, మట్టి, రాళ్లు, ప్లాస్టర్, ప్లాస్టర్ బోర్డ్ లేదా జిప్సం బోర్డు, కలప, ప్లంబింగ్ పరికరాలు, ప్రమాదకరం కాని ఇన్సులేటింగ్ పదార్థం, ప్లాస్టిక్‌లు, వాల్ పేపర్, గాజు, లోహాలు (ఉదా. స్టీల్, అల్యూమినియం), తారు మొదలైనవి ఉంటాయి.

ఘన వ్యర్థాల నిర్వహణ రాష్ట్ర విధానాన్ని రూపొందించే సమయంలో, విశాఖపట్నం, విజయవాడ మరియు తిరుపతిలో మూడు ప్రదేశాలలో నిర్మాణం & కూల్చివేత వ్యర్థాల శుద్ధి ప్రాజెక్టుల స్థాపన కోసం ఎస్‌ఏపీ 'ప్రతిపాదన కోసం అభ్యర్థన' ను (ఆర్ఎఫ్‌పీ) ఆహ్వానించింది మరియు అవి 2017 ఆగష్టు నాటికి ప్రారంభించబడతాయని అంచనా వేయబడింది. తదనంతరం, మూడు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి మరియు కార్యాచరణకు సిద్ధమయ్యాయి[96]. మూడు ప్రాజెక్ట్‌లు 2022 నవంబర్ నాటికి నడుస్తున్నాయని ఎస్‌ఏపీ పేర్కొంది.

ఐతే, విజయవాడ నగరపాలక సంస్థలో సంయుక్త భౌతిక పరిశీలన (2022 నవంబర్) సమయంలో, 2018 నవంబర్‌లో ప్రారంభించబడిన నిర్మాణం & కూల్చివేత ప్లాంట్ పని చేయడం లేదని మరియు **చిత్రం 2.27**లో చూపిన విధంగా శిథిలావస్థలో ఉందని గమనించడమైనది.

---

[96] మహా విశాఖపట్నం, 80 టీపీడీ సామర్థ్యంతో 22/4/2018 నుండి; విజయవాడ, 70 టీపీడీ సామర్థ్యంతో 2018 నవంబర్ 23 నుండి మరియు తిరుపతి, 50 టీపీడీ సామర్థ్యంతో 2021 జులై 31 నుండి

చిత్రం 2.27: విజయవాడలో పని చేయకుండా మరియు శిథిలావస్థలో ఉన్న సీ & డీ ప్లాంటు

ప్లాంట్ నిర్మాణం మరియు నిర్వహణ ఖర్చుకు సంబంధించిన దస్త్రాలు ఆడిట్‌కు సమర్పించబడలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), పట్టణ స్థానిక సంస్థ ప్లాంట్‌ను కార్యాచరణలోకి తీసుకువచ్చేలా చర్య తీసుకుంటామని పేర్కొంది.

2.4.13 పారంపరిక వ్యర్థాల నిర్వహణ

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, పురపాలక ఘన వ్యర్థాల యొక్క సమర్థవంతమైన నిర్వహణ కోసం మరియు పురపాలక ఘన వ్యర్థాల యొక్క పాత డంప్‌లను నిర్వహించడానికి, పట్టణ అధికారులు అన్ని పాత బహిరంగ వ్యర్థ నిల్వ కేంద్రాలు మరియు ఇప్పటికే వాడుకలో ఉన్న వ్యర్థ నిల్వ కేంద్రాలను బయో–మైనింగ్ మరియు పునరుద్ధరణ కోసం వాటి సామర్థ్యం కోసం పరిశోధించి విశ్లేషించాలి మరియు సాధ్యమైన చోట స్థలాలను బయో–మైన్ లేదా పునరుద్ధరణ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.
భారత ప్రభుత్వ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (2020 అక్టోబర్)[97] ప్రకారం, 2022లో 75వ స్వాతంత్ర్య సంవత్సరం జరుపుకోనున్నందున, 2022 ఆగష్టు 15 లోపు లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లోని వ్యర్థ నిల్వ కేంద్రాల్లో అన్ని పారంపరిక వ్యర్థాలను నిర్మూలించాలని ప్రతిపాదించబడింది.

దీనికి సంబంధించి, రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ (ఎస్ఎల్‌టీసీ)[98] లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణ స్థానిక సంస్థల[99] యొక్క ప్రస్తుత వ్యర్థ నిల్వ కేంద్రాల్లో ఉన్న మొత్తం పారంపరిక వ్యర్థాల పరిమాణాన్ని (64.52 లక్షల టన్నులు) ఆమోదిస్తూ (2021 డిసెంబర్), స్వచ్ఛ భారత మిషన్ సలహా ప్రకారం ఇప్పటికే ఉన్న వ్యర్థ నిల్వ కేంద్రాల పునరుద్ధరణ కోసం తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. 32 పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థ నిల్వ కేంద్రాల పునరుద్ధరణ ప్రక్రియను చేపట్టడానికి మొత్తం వ్యయం ₹ 354.91 కోట్లుగా[100] అంచనా వేయబడింది. స్వచ్ఛ భారత మిషన్ 1.0 సమయంలో నాలుగు పట్టణ స్థానిక సంస్థలు[101] వ్యర్థ నిల్వ కేంద్రాల పునరుద్ధరణను ప్రారంభించినందున, భారత ప్రభుత్వం 28 పట్టణ స్థానిక సంస్థలకు మాత్రమే నిధుల విడుదలను పరిగణించింది.

ఒక లక్ష జనాభా కంటే తక్కువ జనాభా [102] కల పట్టణ స్థానిక సంస్థలలో, 21.37 లక్షల టన్నులుగా అంచనా వేయబడిన పారంపరిక వ్యర్థాల పునరుద్ధరణకు రాష్ట్ర ఉన్నతాధికార కమిటీ (ఎస్‌హెచ్‌పీసీ) ఆమోదం (2022 ఫిబ్రవరి) తెలిపింది. ఈ పట్టణ స్థానిక సంస్థలలో డంప్ సైట్ పునరుద్ధరణ ప్రక్రియను చేపట్టడానికి మొత్తం వ్యయం ₹ 117.55 కోట్లుగా అంచనా వేయబడింది.

[97] 2020 అక్టోబర్ 27 నాటి డీఓ లెటర్ సం. 15/16/2020– స్వచ్ఛ భారత్ మిషన్–1 ప్రకారం

[98] 2021 డిసెంబర్ 17 నాటి జీఓ ఆర్‌టీ సం. 703 ప్రకారం ఏర్పాటు చేయబడింది

[99] 'అమృత్' పట్టణ స్థానిక సంస్థలుగా పిలువబడ్డాయి

[100] స్వచ్ఛ భారత మిషన్ 2.0 మార్గదర్శకాల ప్రకారం, ఒక టన్ను పారంపరిక వ్యర్థాలను తొలగించటానికి అయ్యే ఖర్చు ₹ 550

[101] కాకినాడ, తిరుపతి, విజయవాడ మరియు విశాఖపట్నం

[102] 'నాన్–అమృత్' పట్టణ స్థానిక సంస్థలుగా పిలువబడ్డాయి

ఆడిట్ క్రింది విషయాలను గమనించింది:

(i) 28 పట్టణ స్థానిక సంస్థలలో (ఒక లక్ష జనాభా పైన) పారంపరిక వ్యర్థాల నివారణ కోసం మొత్తం ప్రాజెక్ట్ వ్యయం కోసం ₹ 235.32 కోట్ల మొత్తాన్ని భారత ప్రభుత్వం మంజూరు చేసింది. ₹ 77.60 కోట్ల (33 శాతం) భారత ప్రభుత్వ వాటాకు గానూ, 2022 ఫిబ్రవరిలో, భారత ప్రభుత్వం తన మొదటి వాయిదా (40 శాతం) ₹ 31.07 కోట్లను విడుదల చేసింది. భారత ప్రభుత్వ షరతుల ప్రకారం, కేంద్ర వాటా విడుదలైన 40 రోజులలోపు రాష్ట్ర వాటాను విడుదల చేయాలి. ఐతే, 2022 నవంబర్ నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేయలేదు.

(ii) ఒక లక్ష కంటే తక్కువ జనాభా కలిగిన పట్టణ స్థానిక సంస్థలలో పారంపరిక వ్యర్థాల పునరుద్ధరణకు గాను మొత్తం పథక వ్యయం కోసం భారత ప్రభుత్వం ₹ 117.55 కోట్లను మంజూరు చేసింది. ₹ 58.77 కోట్ల (50 శాతం) భారత ప్రభుత్వ వాటాకు గానూ, భారత ప్రభుత్వం, 2022 మార్చిలో తన మొదటి వాయిదా (40 శాతం) ₹ 23.51 కోట్లను విడుదల చేసింది. భారత ప్రభుత్వ షరతుల ప్రకారం, కేంద్ర వాటా విడుదలైన 40 రోజులలోపు రాష్ట్ర వాటాను విడుదల చేయాలి. ఐతే, 2022 నవంబర్ నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేయలేదు. భారత ప్రభుత్వ వాటా 2022 ఫిబ్రవరి/మార్చిలో విడుదల చేయబడినప్పటికీ, పునరుద్ధరణ పనులను కేటాయించే ప్రక్రియ ప్రారంభించబడలేదు.

(iii) కర్నూలు నగరపాలక సంస్థ (కేఎమ్‌సీ) లో, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు, ఇప్పటికే ఉన్న వారసత్వ వ్యర్థాల కారణంగా పరిసర ప్రాంతాల భూగర్భ జలాలు కలుషితమవుతున్నందున ప్రస్తుతం ఉపయోగంలో లేని, పాడుబడిన జోహరాపురం సేంద్రీయ యార్డులో ఉన్న 1,50,000 టన్నుల పారంపరిక వ్యర్థాలను శుద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్థాయి కమిటీ చైర్‌పర్సన్ సూచించారు (2019 అక్టోబర్). జోహరాపురం వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో 2010లో జోహరాపురంలోకి వ్యర్థాలను వేయడం ఆపివేసి, డంపింగ్ స్థలాన్ని గార్గేయపురం గ్రామానికి మార్చారు. బయో మైనింగ్ ప్రాసెసింగ్ కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానించాలని కౌన్సిల్ తీర్మానించింది (2019 నవంబర్)[103]. ప్రతిపాదన కోసం అభ్యర్థనను ఆహ్వానించిన తరువాత, కర్నూలు నగరపాలక సంస్థ, 2020 ఫిబ్రవరిలో, వేలంలో పాల్గొన్న మెస్సర్స్ సాగర్ మోటార్స్, లాతూర్, మహారాష్ట్రని ఎంపిక చేసింది. బయో మైనింగ్ ద్వారా శాస్త్రీయ ప్రక్రియ కోసం కార్పొరేషన్, 2020 మేలో ఏజెన్సీకి ఒక మెట్రిక్ టన్నుకి ₹ 530 చొప్పున అంగీకార లేఖ (ఎల్ఓఐ) ని జారీ చేసింది. 2020 మార్చిలో[104] ఏజెన్సీకి బయో–మైనింగ్‌ను అప్పగించడాన్ని కూడా కౌన్సిల్ ఆమోదించింది. బయో మైనింగ్ ఖర్చును భరించేందుకు ₹ 7.95 కోట్లు విడుదల చేయాలని కర్నూలు నగర పాలక సంస్థ, 2020 మేలో పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులని అభ్యర్థించింది.

తదనంతరం, ప్రభుత్వం 2021 మార్చిలో[105] అన్ని పట్టణ స్థానిక సంస్థలలో బయో–మైనింగ్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే ఉన్న పురపాలక ఘన వ్యర్థాల నిల్వ కేంద్రాల పునరుద్ధరణ కోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా, బయో మైనింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి ముందుగా పూర్తయిన టెండరు ప్రక్రియను కొనసాగించడానికి నగర పాలక సంస్థను అనుమతించాలని కర్నూలు నగర పాలక సంస్థ (2021 మార్చి, 2021 నవంబర్) స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, విజయవాడను అభ్యర్థించింది. లేఖకు సమాధానంగా, ఎమ్ఏ & యూడీ శాఖ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు టెండరు ప్రక్రియను రద్దు చేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ (2021 నవంబర్) తెలియజేసింది. దీని

---

103 2019 నవంబర్ 15 నాటి సీఆర్ సంఖ్య 284 ప్రకారం

104 2020 మార్చి 4 నాటి సీఆర్ సంఖ్య 308 ప్రకారం

105 2021 మార్చి 12 నాటి జీఓఆర్‌టీ సంఖ్య 103 ప్రకారం

ప్రకారం, కర్నూలు నగర పాలక సంస్థ 2021 నవంబర్‌లో ఎంపిక చేసిన కంపెనీకి (మెస్సర్స్ సాగర్ మోటార్స్, మహారాష్ట్ర) రద్దు ఉత్తర్వులను జారీచేసింది.

కర్నూలు నగర పాలక సంస్థ టెండర్లను రద్దు చేయడం వల్ల మరియు తదుపరి చర్యలు మొదలు పెట్టక పోవడం వలన, పారంపరిక వ్యర్థాలు ఇంకా పాడుబడిన జోహరాపురం సేంద్రియ యార్డులో అస్తిత్వంలోనే ఉన్నట్లు గమనించడమైనది. కలుషితమైన భూగర్భ జలాల గురించి పరిసర ప్రాంతాల నివాసితుల ప్రధాన ఫిర్యాదు పరిష్కరించబడలేదు. ఎన్‌జీటీ మరియు పీసీబీ యొక్క నిర్దేశాలు మరియు వాటి అమలు కూడా జరుగలేదు.

ఆ విధంగా, కేంద్ర వాటాను విడుదల చేసినప్పటికీ రాష్ట్ర వాటాను విడుదల చేయకపోవడంతో, పారంపరిక వ్యర్థాలు (85.89 లక్షల టన్నులు) శుద్ధి చేసే ప్రాజెక్టులు చేపట్టబడం, పూర్తి చేయడం జరుగలేదు.

ప్రభుత్వం (2023 ఆగస్టు) పరిశీలనను అంగీకరిస్తూ, రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో పారంపరిక వ్యర్థాల శుద్ధి ప్రారంభించబడిందనీ, పురోగతిలో ఉందని పేర్కొంది. సకాలంలో రాష్ట్ర వాటా విడుదలకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

2.4.14 ప్రతి ఘన వ్యర్థాల శుద్ధి సదుపాయం నుండి పర్యావరణం మరియు మానవ ఆరోగ్యానికి అయ్యే హాని అంచనా

ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్‌లోని పేరా 5.1, పురుపాలక ఘన వ్యర్థాల నిర్వహణ శుద్ధి, చికిత్స మరియు తొలగించే సౌకర్యాల ఏర్పాటు కోసం పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) ని నిర్దేశిస్తుంది. పర్యావరణం, మానవ ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై చర్య లేదా పథకం యొక్క ప్రభావాన్ని గుర్తించడానికి మరియు అంచనా వేయడానికి ఈఐఏ రూపొందించబడింది. ఇది ఆర్థిక మరియు భూ వినియోగ అంచనాతో పాటు హాని అంచనాను ఒక భాగంగా ఇందులో చేర్చవచ్చు.

కానీ, రాష్ట్రంలో ఘన వ్యర్థాల వల్ల పర్యావరణం మరియు మానవ ఆరోగ్యానికి కలిగే ప్రమాదాన్ని అంచనా వేయడానికి ఎటువంటి ఈఐఏ నిర్వహించబడలేదని గమనించడమైనది. ఆ విధంగా, పురపాలక ఘన వ్యర్థాలు ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావం రాష్ట్రంలో అంచనా వేయబడలేదు.

రాష్ట్రంలో ఈఐఏ నివేదికలను తయారు చేయకపోవడం, పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను ప్రారంభించే ముందు, పట్టణ స్థానిక సంస్థలు తమ అధికార పరిధిలో పురపాలక ఘన వ్యర్థాల వలన మానవ ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే నష్టాలను అంచనా వేయడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదని సూచిస్తుంది.

వ్యర్థాల శుద్ధి కార్యక్రమం మరియు తొలగింపు సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రభుత్వేతర సంస్థలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా కాంట్రాక్టులు జారీ చేయబడ్డాయనీ మరియు ఈఐఏ నిర్వహించడానికి పథక అభివృద్ధిదార్లతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంప్రదింపులు జరుపుతుందని ప్రభుత్వం పేర్కొంది (2023 ఆగస్టు).

2.4.15 సేవా స్థాయి ప్రమాణాలు

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్ఓయూడీ), నీటి సరఫరా, మురుగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు వరద నీటి పారుదలని పరిగణిస్తూ సేవా స్థాయి ప్రమాణాలు (ఎస్ఎల్‌బీ) అనే ఒరవడిని ఆరంభించింది (2008). ఎమ్ఓయూడీ సూచించిన ఎస్ఎల్‌బీపై హ్యాండ్‌బుక్ కూడా ప్రమాణాల యొక్క విశ్వసనీయతను నిర్ధారించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది మరియు ప్రతి సూచికకు నాలుగు స్థాయిల విశ్వసనీయతను నిర్దేశించింది. 13వ మరియు 14వ ఆర్థిక సంఘాలు కూడా బెంచ్‌మార్కింగ్ సూత్రాన్ని ఆమోదించాయి మరియు పట్టణ స్థానిక సంస్థలకు పనితీరు ఆధారిత గ్రాంట్ల కేటాయింపులో ఒక షరతుగా సేవా స్థాయి ప్రమాణాలను చేర్చాయి. ఘన వ్యర్థాల నిర్వహణకి సంబంధించిన క్రింది ఎనిమిది పనితీరు సూచికలను పర్యవేక్షించడం మరియు నివేదించడం కోసం ఎమ్ఓయూడీ ఒక కనీస ఉమ్మడి కార్యాచరణను నిర్వచించింది.

ఎస్ఎల్బీల సాధనపై, **పట్టిక –2.8**లో సూచించిన విధంగా శాఖ ఎస్ఎల్బీలను సాధించిందని సీడీఎమ్ఏ పేర్కొంది.

పట్టిక–2.8: రాష్ట్రంలో ఎస్ఎల్బీల సాధన స్థితి

క్రమ సంఖ్య	సూచిక	ప్రమాణీతం (%)	2022 మార్చి నాటి పరిస్థితి (%)
1	ఘన వ్యర్థాల నిర్వహణ సేవల గృహ స్థాయి కవరేజీ	100	100
2	పురపాలక ఘన వ్యర్థాల సేకరణ సామర్థ్యం	100	100
3	పురపాలక ఘన వ్యర్థాల విభజన యొక్క విస్తృతి	100	98.17
4	పునరుపయోగించిన/పునర్వినియోగించిన పురపాలక ఘన వ్యర్థాల యొక్క విస్తృతి	80	70
5	పురపాలక ఘన వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు విస్తృతి	100	100
6	ఘన వ్యర్థాల నిర్వహణ సేవలలో ఖర్చు వసూలు యొక్క విస్తృతి	100	65
7	వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత	80	80
8	వినియోగదారుల చార్జీల వసూలులో సమర్థత	90	55

మూలం: పురపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు అందచేసిన సమాచారం

సూచికల సాధనను ధ్రువపరచే దస్త్రాలు సమర్పించనందున ఆడిట్ దానిని ధ్రువీకరించలేదు.

అంతేకాక, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో జరిపిన సంయుక్త భౌతిక పరిశీలనలలో గమనించిన, 2.4.1, 2.4.8, 2.4.9, 2.4.11 మరియు 2.4.12 పేరాలలో చర్చించిన అంశాలు, సూచికల పనితీరు సాధన, వాస్తవ పరిస్థితి నుండి చాలా సత్య దూరంగా ఉన్నదని ధ్రువపరుస్తున్నాయి.

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ అందించిన పద్ధతి ప్రకారం పట్టణ స్థానిక సంస్థలు సాధించిన శాతాన్ని లెక్కించినట్లు ప్రభుత్వం ప్రత్యుత్తరం ఇచ్చింది (2023 ఆగస్టు).

సీడీఎంఏ, పట్టణ స్థానిక సంస్థ వారీగా మూలం వద్ద వ్యర్థాలను విభజన చేసే గృహాల సంఖ్యను, పట్టణ స్థానిక సంస్థలోని మొత్తం ఇళ్ళతో భాగించినందున, ఇది విభజన ఏ మేరకు జరిగిందన్న దానిపై ఖచ్చితమైన స్థితిని తెలుపదు. కాబట్టి ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఇంకా, శాస్త్రీయ తొలగింపు విస్తృతిని, శాస్త్రీయంగా కుప్ప పోయటం ద్వారా తొలగించబడిన వ్యర్థాల పరిమాణాన్ని మొత్తం కుప్ప పోయబడిన వ్యర్థాల (నిల్వ ప్రదేశాలతో కలిపి) పరిమాణంతో భాగించటం ద్వారా లెక్క కట్టాలి. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమాచారం మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుప్ప పోసే ప్రదేశాలు నాలుగు మాత్రమే ఉన్నందువలన, నూరు శాతం శాస్త్రీయ తొలగింపు అని ప్రకటించుకోవడం ఆమోదయోగ్యం కాదు.

2.4.16 సిఫార్సులు

సిఫార్సు 3: చట్టబద్ధ అనుమతులు మరియు పర్యావరణ అనుమతులతో భూస్థాపన ప్రదేశాలు పనిచేసేటట్లు ప్రభుత్వం నిర్ధారించుకోవాలి. శుద్ధి చేయని వ్యర్థాలను శాస్త్రీయంగా మరియు సక్రమంగా తొలగించేందుకు కాలానుగుణ తనిఖీలు చేపట్టాలి.

సిఫార్సు 4: వ్యర్థాల శుద్ధి కోసం మిగిలి ఉన్న మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయాలి మరియు నిరుపయోగంగా ఉన్న సదుపాయాలను వాడుకలోనికి తీసుకురావాలి.

2.5 పర్యవేక్షణ మరియు మూల్యాంకనం

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ (ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) కార్యకలాపాల యొక్క అన్ని విభాగాలను పర్యవేక్షించడానికి మరియు నాణ్యత హామీ కోసం కాలానుగుణ మూల్యాంకనాన్ని పర్యవేక్షించడానికి మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు ఏ వ్యవస్థను అభివృద్ధి చేయలేదు. తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు తమ వెబ్ సైట్లలో తగినంత సమాచారాన్ని వెల్లడించటం లేదు. 123 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఏడు పట్టణ స్థానిక సంస్థలు మాత్రమే ఉత్తమ ప్రమాణాల్ని సాధించాయి. వ్యర్థాల రహిత నగరాల కోణంలో రాష్ట్రంలోని ఏ పట్టణ స్థానిక సంస్థ, 7 స్టార్ అర్హత సాధించలేదు. వాడి పారవేసే వస్తువుల తయారీదారులు లేదా బ్రాండు యాజమానుల వివరాలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిర్వహించలేదు. పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం, సేకరణ మరియు రవాణా ఖర్చులను భరించటానికి, స్థానిక యంత్రాంగమే వినియోగదారుల ఛార్జీలను విధించి వసూలు చేయాలి. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వినియోగదారుల ఛార్జీలు ఒకే విధంగా విధించబడి, వసూలు కాబడుట లేదు.

2.5.1 సమాచార బహిరంగ వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఘన వ్యర్థాల నిర్వహణ విధానం ప్రకారం, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016ను పొందుపరుస్తూ, అన్నీ పట్టణ స్థానిక సంస్థలు ఉప - చట్టాలను ప్రదర్శించాలి. వాస్తవంగా వసూలు చేయబడిన వినియోగదారుల ఛార్జీలు మరియు అపరాధ రుసుములు, ఫారం III- సదుపాయములను అందించిన వారిచే పట్టణ స్థానిక సంస్థకు సమర్పించబడిన వార్షిక నివేదిక, ఫారం IV- స్థానిక సంస్థలచే పురుపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులకు సమర్పించబడిన ఘన వ్యర్థాల నిర్వహణపై వార్షిక నివేదిక, ఫారం V- స్థానిక సంస్థలచే సీడీఎమ్ఏకు సమర్పించబడిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (పీడబ్ల్యూఎమ్)పై వార్షిక నివేదిక మరియు వెబ్ సైట్లలో వార్షిక అవార్డులు వంటి వాటిని తప్పకుండా ప్రదర్శించాలి.

ఐతే, విజయవాడ నగర పాలక సంస్థ తప్ప, మచ్చుకు తనిఖీ చేయబడిన ఏ పట్టణ స్థానిక సంస్థ కూడా వెబ్ సైట్లను నిర్వహించడం లేదు మరియు అవసరమైన సమాచారాన్ని వెల్లడించటం లేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), అన్ని వివరాలు పట్టణ స్థానిక సంస్థల వెబ్ సైట్లలో ఉంచేట్లు నిర్ధారించేలా పట్టణ స్థానిక సంస్థలకు దిశానిర్దేశం చేస్తామని పేర్కొంది.

2.5.2 పురపాలక ఘన వ్యర్థాల పర్యవేక్షణ

పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక లోని 6.1 నిబంధన ప్రకారం, నిరంతర మరియు సమర్థవంతమైన పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను నిర్ధారించడానికి తగిన నాణ్యత హామీ వ్యవస్థలను సంస్థాగతీకరించడం చాలా అవసరం. పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ యొక్క అన్ని అంగాల పనితీరు, సేకరణ నుండి శుద్ధి, తొలగింపు వరకు, రోజు వారీగా నిర్ధారించాలి. వాడుకలో ఉన్న అభిప్రాయ సేకరణ వ్యవస్థ ద్వారా పౌర కేంద్రీకృత సేవల అందచేతను కూడా పర్యవేక్షించాలి. పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను సరిగ్గా అమలు చేయడానికి మరియు ప్రణాళిక యొక్క లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతిని అంచనా వేయడానికి సమగ్ర పర్యవేక్షణ మరియు మూల్యాంకన వ్యవస్థను అనుసరించాలి. ఇంకా, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల లోని 16(ఏ) నియమం ప్రకారం, సంబంధిత పురపాలక పరిపాలన సంచాలకులు లేదా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి సమన్వయంతో ఈ నిబంధనల అమలును రాష్ట్ర పీసీబీ కనీసం సంవత్సరానికి రెండుసార్లు సమీక్షించవలసి ఉంటుంది.

ఈ క్రింది విషయాలను గమనించడమైనది–

- మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల యొక్క అన్ని విభాగాలను పర్యవేక్షించడానికి మరియు నాణ్యత హామీ కోసం కాలానుగుణ మూల్యాంకనానికి ఎటువంటి వ్యవస్థనూ అభివృద్ధి చేయలేదు.
- ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం, ప్రణాళికల సామర్థ్యం మరియు ప్రభావంపై వాటాదార్లు, ప్రోగ్రామ్ మేనేజర్లు మరియు మూల్యాంకనదార్లు నుండి కాలానుగుణంగా అభిప్రాయాన్ని స్వీకరించడానికి మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు ఎటువంటి వ్యవస్థనూ అనుసరించలేదు.
- మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో, వ్యర్థాల శుద్ధి మరియు తొలగింపు సదుపాయాల పనితీరును ఆరు నెలలకు ఒకసారి కాలుష్య నివారణ మండలి పర్యవేక్షించలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), ఏపీసీఎంఎంఎస్ యాప్‌ను ఇటీవల సీడీఎంఏ అభివృద్ధి చేసిందని, ఘన వ్యర్థాల నిర్వహణని పర్యవేక్షించడానికి సంబంధిత అధికారులందరికీ లాగిన్‌లు అందచేయబడ్డాయనీ మరియు ఘన వ్యర్థాల శుద్ధి సౌకర్యాలు మరియు, వ్యర్థాల నుండి ఇంధన కర్మాగారాలు, సిమెంట్ కర్మాగారాల నిర్వహణల ప్రభుత్వేతర సంస్థలు/అభివృద్ధిదారులతో, ఘనవ్యర్థాల ప్రక్రియను పర్యవేక్షించడానికి, తగిన సూచనలు మరియు అవసరమైన మార్గదర్శకాలను అందించడానికి ప్రభుత్వం ఇంకా సీడీఎంఏ సమీక్షా సమావేశాలను నిర్వహించాయని పేర్కొంది.

2.5.2.1 రాష్ట్ర స్థాయి సలహా మండలి

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని 23వ నిబంధన ప్రకారం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంత పరిపాలనలోని ప్రతి శాఖాధికారి, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అధిసూచన తేదీ (అంటే, 2016 ఏప్రిల్ 08) నుండి ఆరు నెలలలోపు రాష్ట్ర స్థాయి సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలి. ఈ నియమాల అమలు, ఘన వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర విధానానికి సంబంధించిన విషయాలను సమీక్ష చేయటానికి, ఈ నియమాలను వేగవంతంగా మరియు సమర్థంగా అమలు చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సలహాలు అందించడానికి, రాష్ట్ర స్థాయి సలహా మండలి కనీసం ఆరు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ రాష్ట్ర స్థాయి సలహా సంఘాన్ని 2017 సెప్టెంబర్‌లో ఏర్పాటు చేసినట్లు ఆడిట్ గమనించింది.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 లో సూచించినట్లు, ఈ నియమాల అమలుకు సంబంధించిన విషయాలను సమీక్ష చేయటానికి, ఏర్పాటు అయిన తరువాత నుండి 2022 మార్చి 31 లోపు, ఇప్పటి వరకూ తొమ్మిది సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా, రాష్ట్ర స్థాయి సలహా మండలి (ఎస్ఎల్ఏబీ) ఒక్కసారి మాత్రమే సమావేశమైనట్లు (2018 నవంబర్ 13) గమనించాము.

ఈ విధంగా, తగినన్ని సమావేశాలు నిర్వహించక పోవడం, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అంశాల ఉల్లంఘనతో పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ 2016 నియమాల అమలుకు సంబంధించిన విషయాలపై పర్యవేక్షణ మరియు సమీక్ష తగినంతగా లేనట్లు సూచిస్తుంది.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలును పర్యవేక్షించడానికి, పురపరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులచే క్రమం తప్పకుండా దృశ్య మాధ్యమాల ద్వారా సమావేశాలు నిర్వహించబడుతున్నాయనీ మరియు రాష్ట్రస్థాయి సలహా మండలిని ఇక నుండి సంవత్సరానికి రెండు సార్లు సమావేశపరుస్తామనీ ప్రభుత్వం తెలిపింది (2023 ఆగష్టు).

2.5.2.2 జిల్లా కలెక్టర్లచే ఘన వ్యర్థాల నిర్వహణ అమలు

నిబంధనల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలుపై కనీసం మూడు నెలలకు ఒకసారి స్థానిక సంస్థల పనితీరును సమీక్షించాలి మరియు సీడీఎంఏ తో సంప్రదించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమ పాలన మరియు గౌరవ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా ఆన్‌లైన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓడబ్ల్యూఎంఎస్), పట్టణ స్థానిక సంస్థలలో నోడల్ అధికారుల నియామకం మరియు పెద్ద పట్టణ స్థానిక సంస్థలలో బృందాలు, మూలం వద్ద వ్యర్థాలను వేరుచేయడం (తడి & పొడి) మరియు వేరుచేయబడిన వ్యర్థాలను ప్రతి ఇంటి నుండి సేకరించడం, తడి వ్యర్థాల నిర్వహణ అంటే, వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువు, వ్యర్థాల నుండి ఇంధనం, పెద్ద మొత్తంలో వ్యర్థాల ఉత్పత్తిదారులు–ఆన్‌సైట్ తడి వ్యర్థాల శుద్ధి, ఇంటిలోనే కంపోస్టింగ్ మరియు పారంపరిక వ్యర్థాల బయోమైనింగ్ వంటి ముఖ్యమైన కార్యకలాపాలను చేపట్టాలని సీడీఎంఏ 2020 అక్టోబర్‌లో జిల్లా కలెక్టర్‌లను ఆదేశించింది.

ఐతే, జిల్లా కలెక్టర్‌లు, పై ఆదేశాల పాలనను నిరంతరం[106] గమనించడంలేదని, జిల్లా కలెక్టర్‌ల నుండి నియమపాలన నివేదికలు అందడం లేదని రికార్డుల పరిశీలనలో గమనించడమైనది.

ఇది, విధాన అమలును సమీక్షించే క్రమంలో, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తుంది.

జిల్లా కలెక్టర్‌ల సమావేశ వివరాల కాపీలు అందుబాటులో లేవని ప్రభుత్వం తెలిపింది (2023 ఆగస్టు). ఏదేమైనప్పటికీ, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు సంబంధిత కార్యకలాపాలలో అనగా ప్రభుత్వ భూమిని పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించడం మొదలైనవాటిలో అవసరమైన పురోగతిని సాధించడంలో జిల్లా కలెక్టర్‌ల ప్రమేయాన్ని సీడీఎంఏ నిర్ధారిస్తుందని, ప్రభుత్వం హామీ ఇచ్చింది.

2.5.2.3 వ్యర్థాల రహిత నగరాల స్టార్ రేటింగ్

గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్‌యూఏ) 'వ్యర్థాల రహిత నగరాల స్టార్ రేటింగ్ కోసం ప్రోటోకాల్'ను అభివృద్ధి చేసింది. స్టార్–రేటింగ్ చొరవ ప్రకారం, నగరాల రేటింగ్ కోసం స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ అభివృద్ధి చేసిన 7–స్టార్–రేటింగ్ వ్యవస్థ, ఇంటింటి నుండి సేకరణ, మూలం వద్ద వేరుచేయడం, శాస్త్రీయ వ్యర్థాల శుద్ధి, శాస్త్రీయ భూస్థాపన (ల్యాండ్‌ఫిల్లింగ్) మరియు సీ&డీ వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల తగ్గింపు, నగరంలో కనిపించే సుందరీకరణ మొదలైన పలు శుభ్రత సూచికలను ఆధారంగా పరిగణిస్తుంది. స్టార్ రేటింగ్‌ను పరిస్థితులు, నగరాలు, వాటి మొత్తం శుభ్రతలో ప్రగతిశీలకంగా మెరుగుపరచుకుంటూ క్రమంగా ఒక మోడల్ (7–స్టార్) నగరంగా అభివృద్ధి చెందడానికి వీలుగా రూపొందించబడ్డాయి. ఈ దార్శనికతను సాధించడానికి, స్టార్–రేటింగ్ ప్రోటోకాల్ ప్రకారం ప్రతి పట్టణ స్థానిక సంస్థని కనీసం వ్యర్థాల రహిత 3–స్టార్ నగరంగా చేయడం స్వచ్ఛ భారత్ మిషన్ –2.0 కింద ఒక ముఖ్య లక్ష్యం. ఇంకా, స్వచ్ఛ భారత్ మిషన్–2.0 మరియు 15వ ఆర్థిక సంఘము (ఎఫ్‌సీ) ల నుండి నిధులను పొందాలంటే కనీసం 1 స్టార్ ప్రమాణాన్ని సాధించవలసి ఉంటుంది.

కానీ, వ్యర్థాల రహిత నగరాల కోవలో ఏ ఒక్క పట్టణ స్థానిక సంస్థ కూడా 7 స్టార్ ప్రమాణాన్ని సాధించలేదు (2022 జులై). కేవలం, ఒక్క[107] పట్టణ స్థానిక సంస్థ మాత్రమే 5 స్టార్ ప్రమాణాన్ని, మూడు[108] పట్టణ స్థానిక సంస్థలు 3 స్టార్ ప్రమాణాన్ని మరియు కేవలం మూడు[109] పట్టణ స్థానిక సంస్థలు మాత్రమే 1 స్టార్ ప్రమాణాన్ని సాధించాయి. 123 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఏడు పట్టణ స్థానిక సంస్థలు (ఆరు శాతం) మాత్రమే స్టార్ ప్రమాణాన్ని సాధించాయని విశదమవుతుంది.

---

106 2019 సెప్టెంబర్ మరియు 2020 అక్టోబర్ లలో జిల్లా కలెక్టర్లకు సీడీఎంఏ జాబులు పంపింది.

107 విజయవాడ నగరపాలక సంస్థ

108 కడప, తిరుపతి మరియు విశాఖపట్నం

109 పలమనేరు, పుంగనూరు మరియు తాడేపల్లి

123 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఏడు మాత్రమే స్టార్ ప్రమాణాన్ని సాధించాయి. వ్యర్థాల రహిత నగరాల కోవలో ఏ ఒక్క పట్టణ స్థానిక సంస్థ కూడా 7 స్టార్ ప్రమాణాన్ని సాధించలేదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), భవిష్యత్తులో ఆచరణకు హామీ ఇచ్చింది.

2.5.2.4 స్వచ్ఛ సర్వేక్షణ్

స్వచ్ఛ సర్వేక్షణ్(ఎస్ఎస్) 2016లో గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా పెద్ద ఎత్తున పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ పట్టణ పారిశుద్ధ్య స్థితిని మెరుగుపరచడానికి నగరాలను ప్రోత్సహించడానికి పోటీ క్రమాన్ని ప్రవేశపెట్టబడింది. 'పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ' అనేది స్వచ్ఛ సర్వేక్షణ్ కింద ఉన్న కార్యక్రమాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఎంఎస్‌డబ్ల్యూ కింద వ్యర్థాలను ఉత్పత్తిచేయడం, సేకరించడం, రవాణా చేయడం, శుద్ధి చేయడం మరియు నిర్మూలన కోసం వంటి సూచికల సమూహం నిర్వచించబడింది. స్వతంత్ర ధ్రువీకరణ మరియు థర్డ్ పార్టీ ఏజన్సీ ద్వారా పౌరుల నుండి ధ్రువీకరణ జరిపిన తర్వాత గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు ఇవ్వబడ్డాయి. 2020-21 కొరకు, స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలను భారత ప్రభుత్వం 2021 నవంబర్‌లో ప్రకటించింది.

పట్టిక 2.9 లో వివరించినట్లు వివిధ వర్గాలలో ఐదు పట్టణ స్థానిక సంస్థలు స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు పొందాయి.

పట్టిక –2.9: స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతిభా పురస్కారాలు స్వీకరించిన పట్టణ స్థానిక సంస్థల వివరాలు

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు	జనాభా వర్గం	స్వీకరించిన పురస్కారం
1	విజయవాడ	1 లక్ష కంటే పైగా	భారత దేశంలో 3 వ స్వచ్ఛ నగరం
2	మహా విశాఖపట్నం	10-40 లక్షలు	పౌర అభిప్రాయ సేకరణలో ఉత్తమ నగరం
3	తిరుపతి	1-3 లక్షలు	పౌర అభిప్రాయ సేకరణలో ఉత్తమ చిన్న నగరం
4	పుంగనూరు	50,000-1 లక్ష	పౌర అభిప్రాయ సేకరణలో ఉత్తమ నగరం
5	పిఠాపురం	50,000-1 లక్ష	నూతన ఆవిష్కరణలు మరియు ఉత్తమ విధానాలలో ఉత్తమ నగరం

మూలం: ఎస్ఏసీ అందచేసిన సమాచారం

ఆ విధంగా, 123 పట్టణ స్థానిక సంస్థలలో కేవలం ఐదు మాత్రమే స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు పొందగలిగాయని పై పట్టిక ద్వారా చూడవచ్చు.

పట్టణ స్థానిక సంస్థల పనితీరును మెరుగుపరచడానికి ఎస్ఏసీ యొక్క ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ప్రభుత్వం తెలియచేసింది (2023 ఆగష్టు).

2.5.3 పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాలను బలోపేతం చేయడం

నియమం 15(ఎల్) ప్రకారం, వ్యర్థాలను ఏరుకునే వారికి మరియు వ్యర్థాల సేకరణదారులకు శిక్షణను అందచేయవలసి ఉంది.

మచ్చుకు తనిఖీ చేసిన 17 పట్టణ స్థానిక సంస్థలలో, వ్యర్థాలు ఏరుకునే వారికి శిక్షణా కార్యక్రమాలు అందచేసినట్లు ఐదు పట్టణ స్థానిక సంస్థలు [110] పేర్కొన్నాయి ఐతే, శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని మాత్రం అందచేయలేదు. పన్నెండు పట్టణ స్థానిక సంస్థలు వ్యర్థాలు ఏరుకునే వారికి శిక్షణా కార్యక్రమాలు అందచేయలేదు.

[110] ఆదోని, కర్నూలు, రాజమహేంద్రవరం, విజయవాడ మరియు విజయనగరం

ఐతే, మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు అన్నీ, తమ పౌరులకు అవగాహనా కార్యక్రమాలను అందచేస్తున్నాయి.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), భవిష్యత్తులో ఆచరణకు హామీ ఇచ్చింది.

2.5.4 వాడి పడవేసే ఉత్పత్తుల వ్యర్థాల నిర్వహణ

ఏపీ ఘన వ్యర్థాల నిర్వహణ విధానం ప్రకారం టిన్, గ్లాస్, ప్లాస్టిక్ ప్యాకింగ్ మరియు శానిటరీ నాప్‌కిన్‌లు మరియు డైపర్‌లు వంటి దశలవారీగా పునర్వినియోగపరచలేని ఉత్పత్తుల తయారీదారులు లేదా బ్రాండ్ యజమానుల వివరాలను కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. గుర్తించబడిన తయారీదారులు మరియు బ్రాండ్ యజమానులు వ్యర్థాల నిర్వహణలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) క్రింద కార్యక్రమాలను చేపట్టేలా ప్రోత్సహించాలి మరియు పట్టణ స్థానిక సంస్థలకు మద్దతు ఇవ్వాలి. పురోగతి నివేదిక క్రమానుగతంగా ఎస్ఎల్ఏబీ ముందు ఉంచబడాలి.

2022 నవంబర్ నాటికి, పునర్వినియోగపరచలేని ఉత్పత్తుల తయారీదారులు లేదా బ్రాండ్ యజమానుల జాబితాను ఎస్ఏసీ నిర్వహించలేదని ఆడిట్ గమనించింది. అటువంటి జాబితా లేనట్లయితే, తమ సీఎస్ఆర్ బాధ్యతను నిర్వర్తించడానికి మరియు తద్వారా రాష్ట్రంలో వ్యర్థాలను తగ్గించడంలో మరియు దానిని శాస్త్రీయంగా పారవేసేలా, పునర్వినియోగపరచలేని ఉత్పత్తుల తయారీదారులు మరియు బ్రాండ్ యజమానులపై సమర్థవంతమైన నియంత్రణను కలిగి ఉండటం సాధ్యం కాదు.

ప్రభుత్వం పరిశీలనను అంగీకరిస్తూ (2023 ఆగష్టు), ఈ విషయంలో తగిన చర్య తీసుకోవాలని ఏపీపీసీబీని అభ్యర్థించనున్నట్లు పేర్కొంది. ఏపీపీసీబీతో సమన్వయంతో ఉత్పత్తిదారులు, దిగుమతిదారులు మొదలైనవారిని గుర్తించాలని పట్టణ స్థానిక సంస్థలకు సూచనలిస్తామని పేర్కొంది.

2.5.5 సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ కార్యకలాపాలు

సమర్ధవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు ప్రవర్తనా మార్పు చాలా ముఖ్యమైనది. సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ (ఐఈసీ) అనేది వ్యక్తులు మరియు సమాజంలో హాని చేకూర్చే ప్రవర్తనను తగ్గించేలా మార్పును ప్రోత్సహించడానికి మరియు కొనసాగించడానికి ఒక బహుళ స్థాయి సాధనం. గృహాలు, దుకాణాలు, వాణిజ్య మరియు సంస్థాగత ప్రదేశాలతో పాటు మిగిలిన వాటాదారులైన పురపాలక ఉద్యోగులు, ఎన్నికైన ప్రతినిధులు, పాఠశాలలు, ఎన్‌జీఓలు, అసంఘటిత రంగం, ప్రసార మాధ్యమాలు మొదలగువారు తమ తమ విధులను సరిగా నిర్వహిస్తూ, నగరాలను పరిశుభ్రంగా ఉంచేటట్లు వారి భాగస్వామ్యాన్ని సునిశ్చితం చేసే లక్ష్యంతో ఐఈసీ ప్రచారం సాగించాలి.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 లోని నిబంధన 15 (జెడ్‌జీ) మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక లోని సెక్షన్ 1.4.5.13, ఐఈసీ కార్యకలాపాల ప్రాముఖ్యతను తెలుపుతూ, పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ యొక్క సంపూర్ణ లక్ష్యాలను సాధించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు పట్టణ స్థానిక సంస్థలు ప్రజలలో అవగాహన పెంపొందిస్తూ, వ్యర్థాల ఉత్పత్తిదారులను జాగరూకులను చేయాలని తెలుపుతున్నాయి.

ఐఈసీ కార్యకలాపాలు వార్డు స్థాయిలో అమలు పరచడానికి వారపు కార్యాచరణ ప్రణాళికను అమలుపర్చాలని సీడీఎంఏ అన్ని పట్టణ స్థానిక సంస్థలకు సూచించింది (2022 డిసెంబర్)[111].

ఐఈసీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామనీ, శ్రవణమాధ్యమం, దృశ్యమాధ్యమం, కరపత్రాలు మొదలగు వివిధ పద్ధతుల ద్వారా ***అనుబంధం–2.5*** మరియు ***అనుబంధం–2.6*** లలో ఇవ్వబడినట్లు వ్యర్థాల ఉత్పత్తిదారులను ప్రోత్సాహిస్తున్నామని మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు సమాధానమిచ్చాయి.

---

[111] 2022 డిసెంబర్ 6 నాటి ఆర్‌ఓసీ సంఖ్య 12057/6/2022/ఎల్ సెక్షన్ ప్రకారం

ఐతే, ఐఈసీ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయనే దానిని నిర్ధారించేందుకు అవసరమైన సహాయక పత్రాలు ఆడిట్‌కు సమర్పించబడలేదు.

ఘన వ్యర్థాల నిర్వహణ, పీడబ్ల్యూఎం మొదలగు వాటిపై అవగాహనను పెంపొందించేందుకు తీవ్ర స్థాయిలో ఐఈసీ కార్యక్రమాలు మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ పూర్తి అయిన తర్వాత 2022 డిసెంబర్లో జరుపబడ్డాయని ప్రభుత్వం పేర్కొంది (2023 ఆగస్టు).

2.5.6 ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు నిధులు

రాష్ట్ర ఘన వ్యర్థాల నిర్వహణ విధానం, పురపాలన సంచాలకుల కార్యాలయ పాత్ర మరియు బాధ్యతను నిర్వచిస్తుంది. తమ పాత్ర మరియు బాధ్యత ప్రకారం, సీడీఎంఏ, పట్టణ స్థానిక సంస్థలకు (i) ఆరోగ్యము మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులను చేపట్టటానికి నిధులను, (ii) వ్యర్థాల సేకరణ వాహనాలు మరియు శుద్ధి వసతుల మౌలిక వసతుల నిర్వహణకు ఓ & ఎం నిధులను అందచేస్తుంది.

ఐతే, ఓ & ఎం కొరకు సీడీఎంఏ, పట్టణ స్థానిక సంస్థలకు నిధులు అందచేయడం లేదని ఆడిట్ గమనించింది. సేకరణ వాహనాల ఓ&ఎం ఖర్చులను సంబంధిత పట్టణ స్థానిక సంస్థల సాధారణ నిధుల నుండి చేస్తున్నారని గమనించడమైనది.

2016-17 నుండి 2022-23 మధ్య కాలంలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రదేశాల అభివృద్ధి కొరకు సీడీఎంఏ చేత రాష్ట్ర బడ్జెట్ నుండి పట్టణ స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయబడ్డాయని ప్రభుత్వం పేర్కొంది (2023 ఆగస్టు). సేకరణ వాహనాలు మరియు శుద్ధి మౌలిక సదుపాయాల ఉపయోగం మరియు నిర్వహణకు మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాలేదని ఆడిట్ గమనించింది, కనుక ప్రభుత్వ జవాబు ఆమోదయోగ్యం కాదు.

2.5.6.1 వినియోగదారుల ఛార్జీల విధింపు మరియు వసూలు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 (2016 ఏప్రిల్ 08 నుండి అమలులో ఉన్న) నిబంధన 15 (ఎఫ్) ప్రకారం, స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు సముచితంగా భావించబడిన వినియోగదారుల రుసుమును వ్యర్థాల ఉత్పత్తిదారుల నుండి స్వయంగా లేదా అధీకృత సంస్థ ద్వారా వసూలు చేయాలి. ముఖ్యంగా మొదట, మూడు సంవత్సరాలలో కనీసం నూరు శాతం సేకరణ మరియు రవాణా ఖర్చులను (ఓ & ఎం ఖర్చులు మాత్రమే) వినియోగదారుల రుసుమును విధించటం ద్వారా వసూలు చేయడం ఆరంభించి, తదనంతరం శుద్ధి ఖర్చు మరియు ఓ&ఎం ఖర్చులను తిరిగి రాబట్టటంలో అంతరాన్ని తగ్గించడానికి వినియోగదారుల రుసుములను క్రమంగా పెంచవచ్చని, ఘన వ్యర్థాల నిర్వహణ కరదీపిక, 2016 లోని పేరా 1.4.5.6.4 లో కూడా పేర్కొనడమైనది.

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు ఐదు సంవత్సరాలు ఆలస్యంగా 2021 మే-జులై లో వ్యర్థాల ఉత్పత్తిదారుల నుండి వినియోగదారుల ఛార్జీలు విధించి వసూలు చేయాలని నిర్ణయించాయి. పది పట్టణ స్థానిక సంస్థలలో వసూలు చేయబడిన వినియోగదారుల ఛార్జీల వివరాలు ***అనుబంధం-2.7*** లో ఇవ్వబడ్డాయి.

మచ్చుకు తనిఖీ చేసిన 11[112] పట్టణ స్థానిక సంస్థలు ఐదు నుండి ఆరు సంవత్సరాలు ఆలస్యంగా, మరియు నాలుగు[113] పట్టణ స్థానిక సంస్థలు కొన్ని పైలట్ (కొన్ని ఎంపిక చేసిన) వార్డుల నుండి వినియోగదారుల ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఆడిట్ గమనించింది. రెండు[114] పట్టణ స్థానిక సంస్థలు వినియోగదారుల ఛార్జీల వసూలు

[112] ఆదోని, భీమవరం, కర్నూలు, మదనపల్లి, నరసరావుపేట, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమహేంద్రవరం, తెనాలి, విజయవాడ మరియు విజయనగరం

[113] కనిగిరి, నెల్లిమర్ల, తిరువూరు మరియు యలమంచిలి

[114] జంగారెడ్డిగూడెం మరియు పుట్టపర్తి

మొదలుపెట్టనేలేదు. పట్టణ స్థానిక సంస్థలు వినియోగదారుల ఛార్జీల వసూలు చేపట్టక పోవడం వలన ఓ&ఎం ఖర్చులు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల సాధారణ నిధుల నుండి చేస్తున్నాయని గమనించడమైనది.

పట్టణ స్థానిక సంస్థలు ఇప్పటికే వనరుల లేమితో సతమతమవుతున్నాయి. కాబట్టి, వినియోగ దారుల ఛార్జీలు విధించక పోవడం అనేక ఇతర పథకాల అమలు మరియు నిర్వహణపై మరింత ప్రభావాన్ని చూపుతుంది.

వినియోగదారుల ఛార్జీలు ఒకే విధంగా విధించ లేదు మరియు వసూలు కాలేదు.

ఒక ఇంటికి, ఒక రోజుకు ₹ 1 నుండి ₹ 5 వరకు సేకరించేట్లు రాష్ట్రంలోని అన్నీ పట్టణ స్థానిక సంస్థలు ఉప – చట్టాలను జారీ చేశాయని ప్రభుత్వం పేర్కొంది (2023 ఆగష్టు). ఐతే, మొదటి విడతలో 40 పట్టణ స్థానిక సంస్థలలో మాత్రమే వినియోగదారుల ఛార్జీల సేకరణ అమలుపరచబడింది.

2.5.7 సిఫార్సులు

సిఫార్సు 5: పట్టణ స్థానిక సంస్థలు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం వినియోగదారుల ఛార్జీలను విధించి వసూలు చేయాలి.

అధ్యాయం III
నియమపాలన తనిఖీ పరిశీలనలు

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి

3.1 భవన నిర్మాణ అనుమతి రుసుము తక్కువగా విధించడం/వసూలు చేయడం

తొమ్మిది పట్టణ స్థానిక సంస్థల ద్వారా 67 భవన నిర్మాణ అనుమతి కేసుల్లో భవన నిర్మాణ అనుమతి రుసుమును లెక్కించేటప్పుడు రేట్లు తప్పుగా వర్తింపజేయడం మరియు కొన్ని అంశాలను వదిలివేయడం వలన ₹ 8.26 కోట్ల ఆదాయం తక్కువగా వసూలు చేయడమైంది.

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమాలు, 2017లోని నియమం 3(17) ప్రకారం, దరఖాస్తును సమర్పించే యజమాని సమయానుసారంగా సంబంధిత అధికారి నిర్దేశించిన భవన నిర్మాణ అనుమతి రుసుము మరియు ఇతర ఛార్జీలను చెల్లించనంత వరకు ఏ భవన నిర్మాణ దరఖాస్తు సమ్మతించదగినది కాదు. భవన నిర్మాణ అనుమతి రుసుము మరియు స్థల ఆమోద రుసుము వంటి ఇతర రుసుములు, బహిరంగ స్థలం ఛార్జీలు, మెరుగుదల రుసుము/బాహ్య మెరుగుదల రుసుము, భవన నిర్మాణ అనుమతి రుసుము, ఆవాస రుసుము (షెల్టర్ ఫీ) మొదలైన ఇతర రుసుములను ఎప్పటికప్పుడు గెజిట్ నోటిఫికేషన్‌ల ద్వారా పురపాలక సంస్థ నిర్ణయిస్తుంది.

మచ్చుకు తనిఖీ చేసిన తొమ్మిది పట్టణ స్థానిక సంస్థల (యూఎల్‌బీలు) రికార్డుల పరిశీలనలో (2022 జూలై నుండి 2023 మార్చి మధ్య కాలంలో), భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన 67 [115] కేసులలో, స్థల ఆమోద రుసుము, బహిరంగ స్థలం ఛార్జీలు, మెరుగుదల/బాహ్య మెరుగుదల రుసుము, మెరుగుదల ఛార్జీలు, భవన నిర్మాణ అనుమతి రుసుము, ఆవాస రుసుము మొదలైన , వివిధ అంశాల కింద భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేసే క్రమంలో విధించాల్సిన ఛార్జీలను తప్పుగా వర్తింపజేయడం/విధించకపోవడం జరిగిందని ఆడిట్ గమనించింది. ఫలితంగా, **పట్టిక – 3.1**లో వివరించిన విధంగా ₹ 8.26 కోట్ల మేర రుసుము తక్కువగా వసూలు చేయడమైంది.

పట్టిక –3.1: భవన నిర్మాణ అనుమతి రుసుము తక్కువగా విధించడం/వసూలు చేయడం

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు	దరఖాస్తుల సంఖ్య	తక్కువగా రుసుమును విధించిన/విధించని అంశాలు	తక్కువగా విధించిన మొత్తం (₹ కోట్లలో)
1	అనంతపురం హిందుపూర్ పట్టణ అభివృద్ధి అథారిటీ	9	భవనం అనుమతి రుసుము, ఆవాస రుసుము	0.31
సమూహ గృహ మరియు సమూహ గృహ అభివృద్ధి పథకంలోని నివాస వినియోగానికి మాత్రమే ఆవాస రుసుము వర్తిస్తుందని అనంతపురము హిందూపూర్ పట్టణ అభివృద్ధి అథారిటీ (అహుడా) ఉపాధ్యక్షులు సమాధానమిచ్చారు (2023 సెప్టెంబర్). అంతేకాక, మొదటి సారి భవన నిర్మాణ అనుమతి ఇచ్చే సందర్భంలోనే మెరుగుదల రుసుము విధించాలని పేర్కొన్నారు. నిర్మాణ మరియు కూల్చివేత కేసులలో మెరుగుదల రుసుము విధించబడదని తెలిపారు. సమూహ గృహ అభివృద్ధి పథకంలోని నివాస వినియోగానికి సంబంధించిన రెండు దరఖాస్తులలో ఆవాస రుసుము విధించలేదని గమనించబడినందున శాఖ సమాధానం				

115 అనంతపురం హిందుపూర్ పట్టణ అభివృద్ధి సంస్థ (9), ఆదోని పురపాలక సంస్థ (3), నరసరావుపేట పురపాలక సంస్థ (1), ఒంగోలు నగరపాలక సంస్థ (34), ప్రొద్దుటూరు పురపాలక సంస్థ (1), పుట్టపర్తి పట్టణ అభివృద్ధి సంస్థ (13), రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (1), విజయనగరం నగరపాలక సంస్థ (4) మరియు యలమంచిలి పురపాలక సంస్థ (1)

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>పట్టణ స్థానిక సంస్థ పేరు</th><th>దరఖాస్తుల సంఖ్య</th><th>తక్కువగా రుసుమును విధించిన/విధించని అంశాలు</th><th>తక్కువగా విధించిన మొత్తం (₹ కోట్లలో)</th></tr>
<tr><td colspan="5">ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, దరఖాస్తులో 'కూల్చివేత మరియు నిర్మాణం' గురించి ఎటువంటి ప్రస్తావన లేదు; శాఖ వెల్లడించిన అభ్యంతరానికి మద్దతుగా నిర్దిష్ట ఉత్తర్వులను కూడా సమాధానంతో పాటు అందించలేదు.</td></tr>
<tr><td>2</td><td>నరసరావుపేట పురపాలక సంస్థ</td><td>1</td><td>భూ వినియోగంలో మార్పు</td><td>0.03</td></tr>
<tr><td colspan="5">నరసరావుపేట పురపాలక సంస్థ బృహత్ ప్రణాళిక మండల నిబంధనల జీఓఎమ్ఎస్ సంఖ్య 489 (1993 ఆగష్టు) ప్రకారం పారిశ్రామిక జోన్‌లో విద్యా సంస్థలకు పురపాలక సంఘ కమీషనర్ ద్వారా సమర్థ అధికారికి అప్పీల్ చేసుకొని అనుమతి పొందవచ్చుని, కనుక, భూవినియోగ రుసుములలో మార్పు వర్తించదని నరసరావుపేట పురపాలక సంఘ కమిషనర్ సమాధానమిచ్చారు (2022 డిసెంబర్). ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. 2020 ఫిబ్రవరి 12నాటి జీఓఎమ్ఎస్ సంఖ్య 102 ప్రకారం, అన్ని పట్టణ స్థానిక సంస్థలు భూవినియోగంలో మార్పు కోసం రుసుములను ఎటువంటి నియంత్రణలు లేకుండా తప్పనిసరిగా విధించాలి.</td></tr>
<tr><td>3</td><td>ఒంగోలు నగరపాలక సంస్థ</td><td>34</td><td>భూ వినియోగంలో మార్పు, స్థల ఆమోద రుసుము మరియు బాహ్య మెరుగుదల రుసుములు</td><td>0.85</td></tr>
<tr><td colspan="5">ఒంగోలు నగరపాలక సంఘ కమిషనర్ పట్టణ ప్రణాళిక సిబ్బంది ద్వారా సూపర్ చెక్ సమయంలో రుసుము వసూలు చేయబడుతుందని సమాధానమిచ్చారు (2022 సెప్టెంబర్). ఐతే, వారి జవాబుకు మద్దతుగా నిర్దిష్ట ఉత్తర్వులను కార్పొరేషన్ అందించలేదు.</td></tr>
<tr><td>4</td><td>ప్రొద్దుటూరు పురపాలక సంస్థ</td><td>1</td><td>బహిరంగ స్థలం ఛార్జీలు, మెరుగుదల ఛార్జీలు, స్థల ఆమోద రుసుము మరియు వర్షపు నీటి సంరక్షణ ఛార్జీలు</td><td>2.63</td></tr>
<tr><td colspan="5">ప్రొద్దుటూరు పురపాలక సంఘ కమిషనర్ తక్కువ వసూలు చేసిన సందర్భాలలో ఛార్జీలను వసూలు చేసి వాటిని ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తామని సమాధానమిచ్చారు (2022 సెప్టెంబర్).</td></tr>
<tr><td>5</td><td>రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ</td><td>1</td><td>నగర స్థాయి మౌలిక సదుపాయాల కల్పన రుసుము మరియు భవన నిర్మాణ అనుమతి రుసుము</td><td>1.53</td></tr>
<tr><td colspan="5">దరఖాస్తుదారుడు 684 చ.మీ. స్థలాన్ని నమోదిత బహుమతి దస్తావేజు ద్వారా స్థానిక సంస్థకు రోడ్డు విస్తరణ కోసం బదిలీ చేశారు. అందువల్ల 28 మార్చి, 2017 నాటి జీఓఎమ్ఎస్ సంఖ్య119 (ఏపీ భవనాల నియమాలు) లోని నిబంధనల ప్రకారం నగర స్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు రుసుము సర్దుబాటు చేయబడుతుందని, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ సమాధానమిచ్చారు (2023 అక్టోబర్/నవంబర్); శాఖ ఇచ్చిన సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఆంధ్రప్రదేశ్ భవనాల నియమాలు సెక్షన్ 169(6) ప్రకారం, ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన గ్రూప్ డెవలప్‌మెంట్ స్కీమ్ యొక్క పెద్ద ప్రాజెక్టులకు భూమి బదిలీకి బదులుగా మినహాయింపు అనుమతించబడదు. ఈ కేసు విషయంలో, మొత్తం భూమి విస్తీర్ణం 8.59 ఎకరాలు. అంతేకాక, బిల్డింగ్ పర్మిషన్ ఆర్డర్‌కు అనుబంధంలోని 14వ పాయింట్ ప్రకారం, రోడ్డు వల్ల ప్రభావితమైన భూమిని అప్పగించడానికి పరిహారం క్లెయిమ్ చేయడం అనుమతించబడదు.</td></tr>
</table>

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు		దరఖాస్తుల సంఖ్య	తక్కువగా రుసుమును విధించిన/విధించని అంశాలు	తక్కువగా విధించిన మొత్తం (₹ కోట్లలో)
6	(i)	ఆదోని పురపాలక సంస్థ	3	మెరుగుదల ఛార్జీలు మరియు భూ వినియోగంలో మార్పు	0.19
	(ii)	విజయనగరం నగరపాలక సంస్థ	4	ఆశ్రయ రుసుము, వర్షపు నీటి సంరక్షణ ఛార్జీలు, మరియు బహిరంగ స్థలం ఛార్జీలు	0.11
	(iii)	యలమంచిలి పురపాలక సంస్థ	1	స్థల ఆమోద రుసుము	0.01
భవన నిర్మాణ దరఖాస్తు దస్త్రాలను సంబంధిత పట్టణాభివృద్ధి అధికారులు ఆమోదించారని కమిషనర్లు (2022 సెప్టెంబర్/అక్టోబర్) సమాధానమిచ్చారు. దరఖాస్తుదారు నుండి వసూలు చేయవలసిన రుసుములలో తగ్గుదల ఉన్న కారణంగా, సంబంధిత కమిషనర్లు పట్టణాభివృద్ధి అధికారులను సంప్రదించి, ఇందుకు సంబంధించి తగిన ఉత్తర్వులను పొందవలసి ఉంటుంది.					
7	పుట్టపర్తి పట్టణాభివృద్ధి సంస్థ (పీయూడీఏ)		13	మెరుగుదల ఛార్జీలు, స్థల ఆమోద రుసుము, వర్షపు నీటి సంరక్షణ ఛార్జీలు, భూ వినియోగంలో మార్పు, బహిరంగ స్థలం ఛార్జీలు, భవన నిర్మాణ అనుమతి రుసుము మరియు ఆవాస రుసుము	2.60
పీయూడీఏ ఉపాధ్యక్షులు సమాధానం ఇవ్వలేదు.					
మొత్తం			67		8.26

ఆ విధంగా, పై అంశాలపై రుసుమును తప్పుగా వర్తింపజేయడం/విధించకపోవడం వలన ₹ 8.26 కోట్లు తక్కువ రాబడికి దారితీసింది.

ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2023 ఆగష్టు). వారి సమాధానం అందలేదు (2024 మే).

3.2 'శూన్య' రేటు వర్తించే సేవలకు వస్తువులు మరియు సేవల పన్ను చెల్లింపుల వలన అయిన నివారించదగిన వ్యయం

14 పట్టణ స్థానిక సంస్థలు మరియు ఒక కార్పొరేషన్ (ఏపీ హరితహారం మరియు సుందరీకరణ సంస్థ) జీఎస్‌టీ సున్నా రేటుతో 'స్వచ్ఛమైన సేవలు' కిందకు వచ్చే సేవలను అందించిన సిబ్బందిని సమకూర్చే సంస్థకు వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్‌టీ) చెల్లింపు ఫలితంగా ₹ 37.21 కోట్ల నివారించదగిన ఖర్చు అయింది.

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ (రెవెన్యూ శాఖ) నోటిఫికేషన్ నెం. 12/2017– సెంట్రల్ ట్యాక్స్ (రేటు), తేదీ 28 జూన్ 2017 ద్వారా అంతర్రాష్ట్ర సేవల సరఫరాతో పాటు 'స్వచ్ఛమైన సేవలను' (పనుల ఒప్పంద సేవ లేదా వస్తువుల సరఫరాతో కూడిన ఇతర మిశ్రమ సరఫరాలను మినహాయించి) ప్రకటిస్తూ, ఏదైనా కార్యకలాపానికి సంబంధించి ఏదైనా కార్యాచరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంతం లేదా స్థానిక సంస్థ లేదా ప్రభుత్వ సంస్థకు రాజ్యాంగంలోని ఈ సేవలను పొందిన సందర్భాలలో సదరు సేవలపై ఆర్టికల్ 243బి

కింద పంచాయతీలకు, 243డబ్ల్యూ ప్రకారం మున్సిపాలిటీలకు అప్పగించిన విధులకు సంబంధించి, 2017 జూలై 01 నుండి విధించాల్సిన కేంద్ర పన్ను నుండి మినహాయింపును ఇవ్వడమైంది. ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఏపీ హరితహారం మరియు సుందరీకరణ సంస్థ (ఏపీజీబీసీ) ను, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డబ్ల్యూ (హెచ్) మరియు 243 డబ్ల్యూ (ఎల్) లోని పన్నెండవ షెడ్యూల్ ప్రకారం విధులను నిర్వర్తించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమైంది. కనుక, ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(16)(**ii**) ప్రకారం స్వచ్ఛమైన సేవలపై, జీఎస్టీ చెల్లింపుల నుండి మినహాయింపు పొందేందుకు అర్హతను పొందింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓఎమ్ఎస్ సంఖ్య 588, తేదీ 2017 డిసెంబర్ 12తో కలిపి చదువగా, వస్తువుల సరఫరాతో సంబంధం లేకుండా సేవలను మాత్రమే అందిస్తే వాటిని 'స్వచ్ఛమైన సేవలు'గా పరిగణించాల్సి ఉంది. దీని ప్రకారం, రహదారులను, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, ఆర్కిటెక్ట్ సేవలు, కన్సల్టింగ్ ఇంజినీరు సేవలు సలహాదారు సేవలు వంటి వాటికి సంబంధించి ఎలాంటి వస్తువుల సరఫరాతో ప్రమేయం లేకుండా వ్యాపార సంస్థలు అందించే సేవలు స్వచ్ఛమైన సేవలుగా పరిగణించబడి, కేంద్ర, రాష్ట్ర వస్తువుల మరియు సేవల పన్ను విధింపు నుండి మినహాయింపు పొందవచ్చు.

రికార్డుల పరిశీలనలో, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డబ్ల్యూ కింద అప్పగించిన విధుల కోసం, 14 (పట్టణ స్థానిక సంస్థలు) [116] మరియు ఏపీజీబీసీ పొరుగు సేవల అవసరాలకు, ప్రజారోగ్య ఉద్యోగులు, ప్రజారోగ్యం కాని (నీటి పనులు) ఉద్యోగులు మరియు ఇతర ఉద్యోగుల సేవలను ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్సింగ్ సేవల సంస్థ[117] (ఏపీసీఓఎస్) నుండి పొందుతున్నాయని తనిఖీలో గమనించడమైంది. పట్టణ స్థానిక సంస్థలు మరియు ఏపీజీబీసీలు 18 శాతం జీఎస్టీని కలుపుకొని క్లెయిమ్ చేసిన బిల్లుల ప్రకారం పొరుగు సేవల సిబ్బంది వేతనాలకు సంబంధించి ఏపీసీఓఎస్‌కి చెల్లింపులు చేశాయి. దీని ఫలితంగా ***అనుబంధం-3.1***లో చూపిన విధంగా పట్టణ స్థానిక సంస్థలు మరియు ఏపీజీబీసీ ద్వారా ఏపీసీఓఎస్‌కి ₹ 37.21 కోట్ల అదనపు చెల్లింపులు జరిగాయి. స్వచ్ఛమైన సేవలను జీఎస్టీ నుండి మినహాయించినందున ఇది నివారించదగినది.

ఆడిట్ ఈ అంశాన్ని వెల్లడించగా (2022 జూలై మరియు 2022 అక్టోబర్ మధ్య), తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలు[118] మరియు ఏపీజీబీసీ జీఎస్టీ మొత్తాన్ని తిరిగి ఇవ్వమని పొరుగు సేవల సంస్థకు లేఖలు రాశామని సమాధానమిచ్చాయి (2023 జూలై మరియు 2023 నవంబర్ మధ్య), ఒక పట్టణ స్థానిక సంస్థ (తెనాలి పురపాలక సంస్థ) పొరుగుసేవల సంస్థ డిమాండునునుసరించి చెల్లింపు చేసామని 2023 జూలై నుండి ఈ సంస్థకు జీఎస్టీని చెల్లించడం లేదని తెలిపింది (2023 సెప్టెంబర్). రెండు పట్టణ స్థానిక సంస్థలు[119] నోటిఫికేషన్ గురించి తమకు తెలియదని, ఈ అంశాన్ని ప్రముఖంగా పేర్కొంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపాయి (2022

116 ఆదోని పురపాలక సంస్థ, భీమవరం పురపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ, కర్నూలు నగరపాలక సంస్థ, నరసరావుపేట పురపాలక సంస్థ, నెల్లిమర్ల నగరపంచాయతీ, ఒంగోలు నగరపాలక సంస్థ, ప్రొద్దుటూరు పురపాలక సంస్థ, పుట్టపర్తి నగరపంచాయతీ, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, తెనాలి పురపాలక సంస్థ, తిరువూరు నగరపంచాయతీ, విజయనగరం పురపాలక సంస్థ మరియు యలమంచిలి పురపాలక సంస్థ.

117 ఏపీసీఓఎస్ అనేది ప్రభుత్వ శాఖల పొరుగు సేవల అవసరాలను తీర్చడానికి, సాధారణ పరిపాలనా విభాగ పరిపాలనా నియంత్రణలో, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 8 ప్రకారం (2019 నవంబర్) స్థాపించబడిన ఒక లాభాపేక్షలేని సంస్థ.

118 భీమవరం పురపాలక సంస్థ, కర్నూలు నగరపాలక సంస్థ, నెల్లిమర్ల నగర పంచాయతీ మరియు ప్రొద్దుటూరు పురపాలక సంస్థ

119 జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ, ఒంగోలు నగరపాలక సంస్థ, తెనాలి పురపాలక సంస్థ

నవంబర్ మరియు 2023 సెప్టెంబర్). జీఎస్టీ అధికారుల నుండి వివరణ అందిన మీదట తగిన చర్యలు తీసుకుంటామని ఆదోని పురపాలక సంస్థ కమీషనరు తెలిపారు (2023 మార్చి). పొరుగు సేవల సిబ్బంది వేతనాలపై జీఎస్టీ చెల్లింపుల నుండి మినహాయింపును ఇవ్వాలని, వేతనాలపై ఇదివరలో చెల్లించిన జీఎస్టీని భవిష్యత్ చెల్లింపుల నుండి సర్దుబాటు చేయమని కోరుతూ పొరుగు సేవల సంస్థకు లేఖను రాశామని యలమంచిలి పురపాలక సంస్థ కమీషనరు సమాధానమిచ్చారు (2023 నవంబర్).

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2023 జూలై మరియు ఆగష్టు); సమాధానం రాలేదు (2024 మే).

విజయవాడ
ది 08 నవంబరు 2024

(చంద్ర మౌళి సింగ్)
ప్రధాన మహాగణకులు (ఆడిట్)
ఆంధ్రప్రదేశ్

ధ్రువీకరించడమైనది

కొత్త ఢిల్లీ
ది 12 నవంబరు 2024

(గిరీశ్ చంద్ర ముర్ము)
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

అనుబంధాలు

అనుబంధం–2.1

(పేరా 2.2.2; పేజీ 28)

ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల జాబితా

క్రమ సంఖ్య	నగరపాలక సంస్థలు		
1	కర్నూలు		
2	ఒంగోలు		
3	రాజమహేంద్రవరం		
4	విజయవాడ		
5	విజయనగరం		
	పురపాలక సంస్థలు		
1	ఆదోని	5	నరసరావు పేట
2	భీమవరం	6	ప్రొద్దుటూరు
3	జంగారెడ్డి గూడెం	7	తెనాలి
4	మదనపల్లి	8	యలమంచిలి
	నగర పంచాయతీలు		
1	కనిగిరి		
2	నెల్లిమర్ల		
3	పుట్టపర్తి		
4	తిరువూరు		

అనుబంధం–2.2

(పేరా 2.3.1; పేజీ 30)

ఎస్‌డబ్ల్యూఎమ్‌లో వివిధ సంస్థల పాత్రలు మరియు బాధ్యతలు

స్థాయి/ బాధ్యత గల సంస్థ	ఎస్‌డబ్ల్యూఎంలో పాత్ర మరియు బాధ్యతలు
కేంద్ర ప్రభుత్వం (ఎమ్ఓఈఎఫ్‌సీసీ, ఎమ్ఓయూడీ మరియు సీపీసీబీ)	చట్టాలు మరియు నియమాలు; విధానాలు మరియు నిబంధనలు; మార్గదర్శకాలు, మాన్యువల్స్, సాంకేతిక సహాయం, ఆర్థిక మద్దతు మరియు చట్టాలు మరియు నియమాల అమలులో పర్యవేక్షణ
రాష్ట్ర ప్రభుత్వం (సీడీఎమ్ఏ, ఎస్ఏసీ, ఏపీపీసీబీ)	చట్టాలు మరియు నియమాల అమలులో పర్యవేక్షణ, రాష్ట్ర విధానం, మార్గదర్శకాలు, మాన్యువల్స్, ఆర్థిక మద్దతు, పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం, చికిత్స మరియు పారవేసే కార్యకలాపాలను ఏర్పాటు చేయడానికి సమ్మతి మంజూరు చేయడం
జిల్లా (జిల్లా కలెక్టర్)	వ్యర్థాల నిర్వహణ ప్రక్రియపై పట్టణ స్థానిక సంస్థల పనితీరును సమీక్షించుట; ఘన వ్యర్థాల ప్రక్రియను మరియు పారవేసే సౌకర్యాల కోసం తగిన భూమిని గుర్తించడం మరియు కేటాయించడం సులభతరం చేస్తుంది
పట్టణ స్థానిక సంస్థలు (కమీషనర్ నేతృత్వంలో)	ఎస్‌డబ్ల్యూఎమ్ సేవలను అందించడం, ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రణాళికను తయారు చేయడం, ఉప–చట్టాలను రూపొందించడం, పన్ను విధించడం మరియు వసూలు చేయడం, ఎస్‌డబ్ల్యూఎమ్ వ్యవస్థకు ఆర్థిక సహాయం చేయడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ఎస్‌డబ్ల్యూఎమ్‌లో అనధికారిక రంగ ప్రమేయం
అనధికారిక రంగం (ఎన్‌జీఓలు, సీబీఓలు మరియు ప్రభుత్వేతర భాగస్వాములు)	వివిధ దశలలో వనరుల పునరుద్ధరణ మరియు పునరూపయోగించుట, స్థానిక రీసైక్లింగ్ పరిశ్రమకు మద్దతు అందించడం, సంఘం ప్రమేయం; అవగాహన కల్పించడం; వ్యర్థాల సేకరణ మరియు రవాణా; సాంకేతిక ప్రదాతలు

మూలం: 2000 మరియు 2016లోని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్స్

అనుబంధం-2.3

(*పేరా 2.4.2.2, పేజీ 40*)

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో గృహాలకు పంపిణీ చేయబడిన డబ్బాల సరఫరా వివరాలు

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు	2022 మార్చి చివరి నాటికి మొత్తం నివాస గృహాలు	కొనుగోలు చేయడానికి డబ్బాలు అవసరం	డబ్బాలు సేకరించటం	సేకరణలో కొరత	గృహాలకు పంపిణీ చేయడం	గృహాలకు చిన్న పంపిణీ
1	ఆదోని పురపాలక సంస్థ	40,966	1,22,898	1,23,750	852 (అదనం)	1,14,843	8,054
2	భీమవరం పురపాలక సంస్థ	38,744	1,16,232	80,000	36,232	30,000	86,232
3	జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ	15,948	47,844	47,844	0	38,618	9,226
4	కనిగిరి నగర పంచాయతీ	14,222	42,666	45,900	3,234 (అదనం)	42,666	0
5	కర్నూలు నగరపాలక సంస్థ	1,13,247	3,39,741	3,10,000	29,741	3,10,000	29,741
6	మదనపల్లి పురపాలక సంస్థ	35,414	1,06,242	28,875	77,367	0	1,06,242
7	నరసరావుపేట పురపాలక సంస్థ	31,069	93,207	81,153	12,054	72,186	21,021
8	నెల్లిమర్ల నగర పంచాయతీ	6,287	18,861	24,750	5,889 (అదనం)	18,861	0
9	ఒంగోలు నగరపాలక సంస్థ	77,844	2,33,532	2,22,000	11,532	2,22,000	11,532
10	ప్రొద్దుటూరు పురపాలక సంస్థ	47,240	1,41,720	1,48,710	6,990 (అదనం)	1,40,800	920
11	పుట్టపర్తి నగర పంచాయతీ	12,058	36,174	19,950	16,224	19,950	16,224
12	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ	1,12,697	3,38,091	3,36,832	1,259	3,28,386	9,705
13	తెనాలి పురపాలక సంస్థ	49,480	1,48,440	1,55,000	6,560 (అదనం)	1,55,000	0
14	తిరువూరు నగర పంచాయతీ	11,841	35,523	35,523	0	31,416	4,107
15	విజయవాడ పురపాలక సంస్థ	3,16,662	9,49,986	9,89,106	39,120 (అదనం)	9,89,106	0
16	విజయనగరం పురపాలక సంస్థ	88,645	2,65,935	2,04,000	61,935	1,88,892	77,043
17	యలమంచిలి పురపాలక సంస్థ	15,042	45,126	47,000	1,874 (అదనం)	42,594	2,532
	మొత్తం:	10,27,406	30,82,218	29,00,393	2,46,344	27,45,318	3,82,579

మూలం: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల ద్వారా అందించబడిన సమాచారం

అనుబంధం-2.4

(పేరా 2.4.6, పేజీ 46)

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో 2021-22 మధ్య కాలంలో శ్రామికులకు అందించబడిన పీపీఈ వివరాలు

పట్టణ స్థానిక సంస్థ పేరు	వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న కార్మికులు/ సిబ్బంది సంఖ్య	అందించబడిన పీపీఈ					
		యూనిఫారమ్	ఫ్లోరోసెంట్ జాకెట్	చేతి తొడుగులు	రెయిన్ కోట్	పాదరక్షలు	మాస్క్
ఆదోని పురపాలక సంస్థ	274	109	165	500	0	120	1,000
భీమవరం పురపాలక సంస్థ	384	110	110	110	110	110	110
జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ	94	94	94	94	94	94	94
కనిగిరి నగర పంచాయతీ	85	85	85	85	0	52	85
కర్నూలు నగరపాలక సంస్థ	962	297	962	962	962	962	962
మదనపల్లి పురపాలక సంస్థ	240	240	240	240	0	240	1,200
నరసరావుపేట పురపాలక సంస్థ	327	327	327	327	327	327	327
నెల్లిమర్ల నగర పంచాయతీ	41	15	0	10	0	10	10
ఒంగోలు నగరపాలక సంస్థ	767	86	767	86	86	86	86
ప్రొద్దుటూరు పురపాలక సంస్థ	353	353	353	353	0	353	353
పుట్టపర్తి నగర పంచాయతీ	57	57	57	57	0	57	57
రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ	1,229	1,229	1,229	1,229	1,229	1,229	1,229
తెనాలి పురపాలక సంస్థ	294	294	294	294	294	294	294
తిరువూరు నగర పంచాయతీ	70	0	0	0	0	0	0
విజయవాడ నగరపాలక సంస్థ	3,890	4,000	4,000	4,000	4,000	4,000	4,000
విజయనగరం నగరపాలక సంస్థ	682	682	1364	0	0	1364	0
యలమంచిలి పురపాలక సంస్థ	99	99	99	99	0	99	99

మూలం: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల ద్వారా అందించబడిన సమాచారం

అనుబంధం-2.5

(పేరా 2.5.5, పేజీ 64)

మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలలో ఉపయోగించే వివిధ కమ్యూనికేషన్ పద్ధతుల స్థితి

		పట్టణ స్థానిక సంస్థల సంఖ్య									
		2017-18		2018-19		2019-20		2020-21		2021-22	
క్రమ సంఖ్య	కమ్యూనికేషన్ మోడ్	ఎమ్ఎస్ డబ్ల్యు	సీ&డీ	ఎమ్ఎస్ డబ్ల్యు	సీ&డీ	ఎమ్ఎస్ డబ్ల్యు	సీ&డీ	ఎమ్ఎస్ డబ్ల్యు	సీ&డీ	ఎమ్ఎస్ డబ్ల్యు	సీ&డీ
1	శ్రవణ మాధ్యమం	10	4	10	4	10	4	17	5	16	5
2	దృశ్య మాధ్యమం	7	0	7	0	9	0	10	1	11	2
3	మాస్ కమ్యూనికేషన్	7	0	7	0	8	1	10	1	9	1
4	గోడ చిత్రాలు	13	2	14	2	15	3	14	3	15	3
5	హోర్డింగ్ లు	13	3	13	3	14	4	13	3	13	3
6	కరపత్రాలు	16	6	16	6	16	7	16	7	16	7
7	పాఠశాలలు	16	4	16	4	15	5	16	5	17	5
8	ఇతర పద్ధతులు	13	3	13	3	13	4	14	4	14	4

మూలం: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల ద్వారా అందించబడిన సమాచారం

అనుబంధం-2.6

(పేరా 2.5.5; పేజీ 64)

పట్టణ స్థానిక సంస్థలలో మచ్చుకు తనిఖీ చేసిన ఐఈసీ కార్యకలాపాలలో కవర్ చేయబడిన భాగాలు

క్రమ సంఖ్య	ఎస్డబ్ల్యుఎమ్ యొక్క భాగాలు	పట్టణ స్థానిక సంస్థల సంఖ్య				
		2017-18	2018-19	2019-20	2020-21	2021-22
1	వ్యర్థాలు వేయకూడదు	15	15	15	15	15
2	3 ఆర్ కాన్సెప్ట్ ద్వారా వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించుట	8	10	13	15	17
3	సాధ్యమైనంత వరకు వ్యర్థాలను తిరిగి వాడటం	5	6	10	13	13
4	వ్యర్థాలను బ్యాక్టీరియాతో నశింపజేసే (పునర్వినియోగపరచదగిన మరియు మండే), పారిశుద్ధ్య వ్యర్థాలు మరియు మూలం వద్ద గృహ ప్రమాదకర వ్యర్థాలు	11	12	13	16	16
5	ఇ-వ్యర్థాల విభజన	4	4	8	13	13
6	ఇంటి కంపోస్టింగ్, వర్మీ-కంపోస్టింగ్, బయో-గ్యాస్ ఉత్పత్తి లేదా సమాజ స్థాయి కంపోస్టింగ్ ప్రాక్టీస్ చేయడం	12	13	14	17	17
7	బ్రాండ్ యాజమానులు అందించిన సంచులలో ఉత్పత్తి చేయబడినప్పుడు సురక్షితంగా ఉపయోగించిన పారిశుద్ధ్య వ్యర్థాలను చుట్టడం లేదా స్థానిక సంస్థ సూచించిన విధంగా తగిన ర్యాపింగ్ చేయడం మరియు వాటిని పునర్వినియోగపరచి వ్యర్థాల కోసం ఉద్దేశించిన డబ్బాలో ఉంచడం	9	11	12	13	13
8	వేర్వేరు డబ్బాలలో మూలం వద్ద వేరు చేయబడిన వ్యర్థాలను నిల్వ చేయడం	10	10	12	15	17
9	వ్యర్థాల పోగుచేసేవారు, వ్యర్థాలు సేకరించేవారు, పునర్వినియోగించేవారు లేదా వ్యర్థాల సేకరణ సంస్థలకు వేరు చేయబడిన వ్యర్థాలను అప్పగించడం	15	16	17	17	17
10	వ్యర్థాలను సేకరించేవారికి లేదా స్థానిక సంస్థలకు లేదా ఎస్ డబ్ల్యుఎమ్ యొక్క స్థిరత్వం కోసం స్థానిక సంస్థచే అధికారం పొందిన ఇతర వ్యక్తులకు నెలవారీ వినియోగదారు లేదా రుసుము లేదా ఛార్జీలను చెల్లించండి	4	6	7	11	15

క్రమ సంఖ్య	ఎస్‌డబ్ల్యుఎమ్ యొక్క భాగాలు	పట్టణ స్థానిక సంస్థల సంఖ్య				
		2017–18	2018–19	2019–20	2020–21	2021–22
11	దేశీయ ప్రమాదకర వ్యర్థాల జాబితా పౌరుల మధ్య వివిధ కమ్యూనికేషన్ పద్ధతుల ద్వారా ప్రచురించబడింది మరియు పంపిణీ చేయబడుతుంది	5	6	9	12	16
12	వ్యర్థాలను వేయడం, వివిధ వ్యర్థాలను వేరు చేయకపోవడం, మొదలైన వాటిపై జరిమానా విధించే నిబంధనలపై ఏదైనా అవగాహన కల్పించబడింది.	9	12	12	16	17
13	రక్షణ పరికరాల వినియోగంపై కార్మికులకు తగిన అవగాహన కల్పించడం జరిగింది	12	14	14	17	17
14	(ఎమ్ఎస్‌డబ్ల్యు) ఘనవ్యర్థాలను పాతిపెట్టకూడదని, కాల్చకూడదని ప్రజల్లో అవగాహన కల్పించారు	11	14	14	17	17

మూలం: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థల ద్వారా అందించబడిన సమాచారం

అనుబంధం–2.7

(పేరా 2.5.6.1, పేజీ 65)

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వసూలైన వినియోగదారు రుసుము వివరాలు

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు	సమితి తీర్మానించిన నెల	వసూలు చేయడం ఆరంభమైన నెల	డిమాండు చేసిన మొత్తం (₹ లక్షల్లో)	వసూలైన మొత్తం (₹ లక్షల్లో)
1	ఆదోని పురపాలక సంస్థ	2021 జూన్	2021 జూన్	210.47	59.47
2	భీమవరం పురపాలక సంస్థ	2021 జూలై	2021 నవంబర్	204.99	106.31
3	కర్నూలు నగరపాలక సంస్థ	2021 మే	2022 మార్చి	1,621.26	295.18
4	మదనపల్లి[120] పురపాలక సంస్థ	2021 మే	2022 జూన్	83.90	31.97
5	నరసరావుపేట పురపాలక సంస్థ	2021 మే	2022 మార్చి	78.37	23.49
6	ఒంగోలు నగరపాలక సంస్థ	2021 జూన్	2022 మార్చి	417.00	110.00
7	ప్రొద్దుటూరు పురపాలక సంస్థ	2 021 మే	2021 మే	287.38	151.43
8	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ	2021 మే	2022 జనవరి	557.00	298.62
9	తెనాలి పురపాలక సంస్థ	2021 జూలై	2021 మార్చి	195.14	93.78
10	విజయవాడ[121] నగరపాలక సంస్థ	2021 జూలై	2021 డిసెంబరు	–	1,036.97
11	విజయనగరం నగరపాలక సంస్థ	2021 జూన్	2021 జూన్	552.80	220.52
			మొత్తం	**4,208.31**	**2,427.74**

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అందజేసిన సమాచారం

120 ఈ పురపాలక సంఘాలలో వినియోగదారుల రుసుమును కొన్ని ప్రాంతాలలో మాత్రమే వసూలు చేస్తున్నారు

121 విజయవాడ నగరపాలక సంస్థ డిమాండు వివరాలు అందించలేదు

అనుబంధం – 3.1

(పేరా 3.2, పేజీ 70)

'శూన్య రేటు' కల సేవలకు పొరుగు సేవల సంస్థకు చెల్లించిన జీఎస్టీ మొత్తం

క్రమ సంఖ్య	పట్టణ స్థానిక సంస్థ పేరు/ సంఘం	చెల్లింపులు జరిపిన కాలం	చెల్లించిన మొత్తం (₹ కోట్లలో)
1	ఆదోని పురపాలక సంస్థ	2020 జూలై – 2022 ఆగష్టు	1.86
2	ఏపిజీబీసీ	2020 జూలై –2021 నవంబర్	0.21
3	భీమవరం పురపాలక సంస్థ	2020 ఆగష్టు–2022 జూలై	2.12
4	జంగారెడ్డిగూడెం పురపాలక సంస్థ	2020 ఆగష్టు –2022 జూలై	0.86
5	కర్నూలు నగరపాలక సంస్థ	2020 ఆగష్టు – 2022 ఆగష్టు	7.30
6	నరసరావుపేట పురపాలక సంస్థ	2020 అక్టోబరు– 2022 మే	1.72
7	నెల్లిమర్ల నగర పంచాయతీ	2020 ఆగష్టు – 2022 ఆగష్టు	0.47
8	ఒంగోలు నగరపాలక సంస్థ	2020 డిసెంబరు – 2022 ఆగష్టు	5.29
9	ప్రొద్దుటూరు పురపాలక సంస్థ	2020 జూలై –2022 ఆగష్టు	2.35
10	పుట్టపర్తి నగర పంచాయతీ	2020 సెప్టెంబరు –2022 అక్టోబరు	0.79
11	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ	2020 నవంబరు – 2022 ఆగష్టు	5.83
12	తెనాలి పురపాలక సంస్థ	2020 సెప్టెంబరు – 2022 సెప్టెంబరు	2.99
13	తిరువూరు నగర పంచాయతీ	2020 అక్టోబరు –2022 జూలై	0.60
14	విజయనగరం నగరపాలక సంస్థ	2020 జూలై – 2022 సెప్టెంబరు	4.01
15	యలమంచిలి పురపాలక సంస్థ	2020 అక్టోబరు – 2022 అక్టోబరు	0.81
	మొత్తం		**37.21**

మూలం: మచ్చుకు తనిఖీ చేయబడిన పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం

పదకోశం

ఏసీ	సంక్షిప్తము
ఏహెచ్‌యూడీఏ	అనంతపురము హిందుపూర్ పట్టణాభివృద్ధి సంస్థ
ఏపీ	ఆంధ్రప్రదేశ్
ఏపీసీఓఎస్	పొరుగు సేవల కోసం ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్
ఏపీఎఫ్‌సీ	ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి
ఏపీజీబీసీ	ఆంధ్రప్రదేశ్ పచ్చదనం మరియు సుందరీకరణ సంస్థ
ఏపీఎమ్ యాక్ట్	ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం
ఏపీఎమ్‌సీ యాక్ట్	ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం
ఏపీపీసీబీ	ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ఏపీపీఆర్ యాక్ట్	ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం
ఏపీఎస్‌డబ్ల్యూఎమ్	ఆంధ్రప్రదేశ్ ఘనవ్యర్థాల నిర్వహణ
బీడీపీ	మండల అభివృద్ధి ప్రణాళిక
సీ&ఏజీ	భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్
సీ&డీ	కూల్చివేత &నిర్మాణం
సీఏఏ	పౌర విమానయానాధికార సంస్థ
సీఏఏ	రాజ్యాంగ సవరణ చట్టం
సీఏఆర్ఆర్	సమీకృత తనిఖీ సమీక్ష నివేదిక
సీబీఓస్	సంఘం–ఆధారిత సంస్థలు
సీడీఎమ్ఏ	నగరపాలక పరిపాలనా కమీషనర్ మరియు సంచాలకులు
సీఈఓ	ముఖ్య కార్యనిర్వహణాధికారి
సీఎన్‌జీ	సంపీడన సహజవాయువు
సీపీసీబీ	కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి
సీపీహెచ్‌ఈఈఓ	కేంద్ర ప్రజారోగ్య ఇంజనీరింగ్ మరియు పర్యావరణ సంస్థ
సీపీఆర్ & ఆర్‌డీ	పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమిషనర్
సీఎస్ఆర్	కార్పొరేట్ సామాజిక బాధ్యత
సీఎస్ఎస్	కేంద్ర ప్రాయోజిత పథకాలు
డీసీ	వివరణాత్మక కంటింజెంట్
డీడీఓలు	డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ అధికారి
డీడీపీ	జిల్లా అభివృద్ధి ప్రణాళిక
డీఈఏబీఏఎస్	డబుల్ ఎంట్రీ అక్రూవల్ బేస్డ్ అకౌంటింగ్ సిస్టమ్
డీపీసీ	జిల్లా ప్రణాళికా సంఘం
డీపీఆర్‌లు	వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు
డీఎస్ఏ	సంచాలకులు రాష్ట్ర ఆడిట్
ఈఐఏ	పర్యావరణ ప్రభావ అంచనా
ఈఓఐ	ఆసక్తి వ్యక్తీకరణ
జీహెచ్‌ఎమ్‌సీ	గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ
జీఓఏపీ	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జీఓఐ	భారత ప్రభుత్వం
జీపీ	గ్రామ పంచాయతీ
జీపీడీపీ	గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక
జీపీఎస్	గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్/వ్యవస్థ
జీఎస్‌టీ	వస్తు, సేవల పన్ను

జీటీఎస్	వ్యర్థాల బదిలీ ప్రాంతం
హెచ్ఎమ్సీ	హైదరాబాద్ నగరపాలక సంస్థ
ఐఈసీ	సమాచారం, విద్య & కమ్యూనికేషన్
ఐఆర్	తనిఖీ నివేదిక
ఐఎస్డబ్ల్యూఎమ్	సమీకృత ఘనవ్యర్థాల నిర్వహణ
జెపీవీ	సంయుక్త భౌతిక ధ్రువీకరణ
జెఎస్ఎస్	జగనన్న స్వచ్ఛ సంకల్పం
ఎమ్ఏఎస్	మోడల్ అకౌంటింగ్ సిస్టమ్
ఎమ్ఏ&యూడీ	పురపాలక పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి
ఎమ్ & ఈ	పర్యవేక్షణ మరియు మూల్యాంకనం
ఎమ్ఓహెచ్యూఏ	గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
ఎమ్ఓయూడీ	పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
ఎమ్పీసీ	పది లక్షలు మించి జనాభా ఉన్న నగరాలు
ఎమ్పీడీఓ	మండల పరిషత్తు అభివృద్ధి అధికారి
ఎమ్పీపీ	మండల ప్రజా పరిషత్తు
ఎమ్ఆర్ఎఫ్ఎస్	మెటీరియల్ రికవరీ సౌకర్యం
ఎమ్ఎస్డబ్ల్యు	నగరపాలక ఘనవ్యర్థాలు
ఎమ్ఎస్డబ్ల్యూఎమ్	నగరపాలక ఘనవ్యర్థాల నిర్వహణ
ఎమ్టీఎస్	మెట్రిక్ టన్నులు
ఎన్ఈడీసీఏపీ	ఆంధ్రప్రదేశ్ యొక్క సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి సంస్థ
ఎన్జీఓఎస్	ప్రభుత్వేతర సంస్థలు
ఎన్జీటీ	జాతీయ హరిత ట్రిబ్యునల్
ఎన్ఎమ్పీసీ	పది లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలు
ఎన్ఓసీ	నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్
ఓ & ఎమ్	ఆపరేషన్ & నిర్వహణ
ఓడబ్ల్యూఎమ్ఎస్	ఆన్ లైన్ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ
పీడబ్ల్యూఎమ్	ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ
పీసీబీ	కాలుష్య నియంత్రణ మండలి
పీపీఈ	వ్యక్తిగత రక్షణ సామాగ్రి
పీపీపీ	ప్రజల మరియు వ్యక్తిగత భాగస్వామ్యం
పీఆర్ఐ	పంచాయతీరాజ్ సంస్థ
పీఆర్ఐఏ సాఫ్ట్	పంచాయతీరాజ్ సంస్థల అకౌంటింగ్ సాఫ్ట్ వేర్
పీఆర్&ఆర్డీ	పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి
పీటీబీ	ఆస్తి పన్ను మండలి
ఆర్&బీ	రోడ్లు మరియు భవనాలు
ఆర్ఎమ్సీ	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ
ఆర్ఎఫ్పీ	ప్రతిపాదన కోసం అభ్యర్థన
ఆర్ఆర్	రెవెన్యూ వసూళ్ళు
ఆర్డబ్ల్యూఏలు	స్థానికుల సంక్షేమ సంఘాలు
ఎస్ఏసీ	స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్
ఎస్బీఎమ్	స్వచ్ఛ భారత మిషన్
ఎస్బీఎమ్–యూ	స్వచ్ఛ భారత మిషన్–పట్టణ

ఎస్ఎఫ్‌సీ	రాష్ట్ర ఆర్థిక సంఘం
ఎస్ హెచ్ జీలు	స్వయం–సహాయక బృందాలు
ఎస్ హెచ్ పీసీ	రాష్ట్ర స్థాయి హై పవర్ కమిటీ
ఎస్ఎల్ఏబీ	రాష్ట్ర స్థాయి సలహా మండలి
ఎస్ఎల్ బీ	సేవాస్థాయి బెంచ్ మార్కింగ్
ఎస్ఎల్ టీసీ	రాష్ట్ర స్థాయి సాంకేతిక సమితి
ఎస్‌పీసీబీ	రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
ఎస్ఎస్	స్వచ్ఛ సర్వేక్షణ్
ఎస్ఎస్ఏఏటీ	సామాజిక తనిఖీ జవాబుదారీతనం మరియు పారదర్శకత సమితి
ఎస్‌డబ్ల్యూఎమ్	ఘన వ్యర్థాల నిర్వహణ
టీజీఎస్	సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మద్దతు
టీపీడీ	ఒక రోజుకు టన్నులు
యూసీ	వినియోగ ధ్రువీకరణ పత్రం
యూఎల్ బీలు	పట్టణ స్థానిక సంస్థలు
డబ్ల్యూటీయూ	వ్యర్థాల నుండి శక్తి ఉత్పాదన
జడ్‌పీపీ	జిల్లా ప్రజా పరిషత్తు

© భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

www.cag.gov.in

© భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

www.cag.gov.in

https://cag.gov.in/ag/andhra-pradesh/en